31-5Pg1exHMNWJQE.qxd:31-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
31-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 121 పేజీలు: 12 వెల: 6.50

ధర్మవరంలో కాంగ్రెస్ జాతీయ యువజన నేత హత్య 3లో

మోడీవి విద్వేష ప్రసంగాలు: మన్మోహన్ 5లో

# 4న సాయంత్రానికే తుది ఫలితాలు

- 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్లు, 61 నియోజకవర్గాల్లో 24 రౌండ్ల వరకు, మూడు నియోజకవర్గాల్లో 25 రౌండ్లు కన్నా ఎక్కువగా లెక్కింపు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత
- సమస్యాత్మక జిల్లాల్లో 144 సెక్షన్ అమలు
- పల్నాడుపై ప్రత్యేక దృష్టి: సిఇఒ ఎంకె మీనా




**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక అసెంబ్లీ నియోజకవర్గాల్లో 20 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని ఎపి ఎన్నికల ప్రధాన అధికారి(సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఆయన బుధవారం మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రం రాష్ట్రంలో ఓటింగ్ సరళి, లెక్కింపు ప్రక్రియను అనుసరించి తుది ఫలితాలు కౌంటింగ్ రోజున రాత్రి 8-9గంటల నడుమ విడుదల కావొచ్చునని వివరించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు కమీషనర్లు, జిల్లా ఎస్పీలను అప్రమత్తం చేసామన్నారు. లెక్కింపు రోజున ఎటువంటి హింసాత్మక ఘటనలకు ఆస్కారం లేకుండా ఇప్పటికే ఆయా సున్నిత, అతి సున్నిత ప్రాంతాల్లో పోలీసులు బలగాలు దించామన్నారు. అల్లర్లు జరిగే అవకాశాలున్న చోట సాయుధ బలగాలుంటాయన్నారు. ఈ అంశంలో ఎటు వంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్లు, 61 నియోజకవర్గాల్లో 21 నుంచి 24 రౌండ్లు, మిగిలిన మూడు నియోజక వర్గాల్లో 25కుపైగా రౌండ్లులో ఓట్ల లెక్కింను ఉంటుందని మీనా తెలిపారు. 111 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు, 61 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు మిగతా మూడు నియోజక వర్గాల్లో సాయంత్రం 6గంటల్లోపు లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ప్రతి అరగంటకు ఒక రౌండ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 10గంటల కల్లా ఫలితాలపై ఒక స్పష్టత వస్తుందన్నారు. ఆ వెంటనే ఆ రౌండు ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

తొలుత సైనిక దళాల్లో పనిచేసే సర్వీసు ఓటర్లుకు సంబంధించిన ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్‌లో వచ్చిన ఓట్లును లెక్కించి ఆ తరువాత పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లోని ఓట్లును లెక్కిస్తా రన్నారు. ఆ లెక్కింపునకు అర్ధగంట కంటే ఎక్కువ సమయం పడితే ఓవైపు వాటిని లెక్కిస్తునే 8.30 గంట లకు ఇవిఎంలు లెక్కింపు ప్రారంభిస్తారు. ఓట్లు లెక్కింపు విధానంపై కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులకు ముందుగానే అవగాహన కలిగిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులకు మాత్రమే అనుమతి ఉంటుం దన్నారు. సమస్యాత్మక జిల్లాల్లో లెక్కింపు రోజున ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. అక్కడ ప్రత్యేక పర్యవేక్షణకు సీనియర్ పోలీసు అధికారులను నియమిస్తామన్నారు. పోలింగ్ అనంతరం హింసాత్మక ఘటనలు జరిగిన జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. పల్నాడు జిల్లాలో రాష్ట్ర డిజిపితో కలిసి పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించామన్నారు. ఎక్కడికక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.

## అంతరిక్షంలోకి 'అగ్నిబాణ్'

### తొలి ప్రైవేటు లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం

### చిన్నతరహా ఉపగ్రహ ప్రయోగాలకు ఎంతోవీలు

### యావద్దేశం గర్వించదగిన ప్రయోగం: ప్రధాని మోడీ


ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి దూసుకెళ్తున్న అగ్నిబాణ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత్-ప్రైవేటు భాగస్వామ్యంతో సరికొత్త చరిత్రకు శ్రీకారంచుట్టింది. ఒక ప్రైవేటు స్టార్టప్ సంస్థ మన అంతరిక్ష ప్రయోగ కేంద్రంలోనే సొంతంగా లాంచ్ ప్యాడ్‌ను నిర్మించుకొని విజయవంతంగా రాకెట్ ప్రయోగం చేపట్టింది. 2022 నవంబర్‌లో మొదలైన ఈ ప్రయత్నం బుధవారం ఉదయం సిద్ధించింది. చెన్నైకి చెందిన ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో పనిచేసే అగ్నికుల్ కాస్మోస్ వారు అగ్నిబాణ్ పేరుతో ఒక సరికొత్త రాకెట్‌ను తయారు చేశారు. శ్రీహరికోటలో అగ్నికుల్ లాంచ్ ప్యాడ్ (ఎఎల్‌పి-1) పేరుతో ప్రైవేటు ప్రయోగ వేదిక నిర్మించుకున్నారు. వారే సొంతంగా మిషన్ కంట్రోల్ సెంటర్‌ను కూడా రూపొందించుకున్నారు. అయితే మిగతావన్నీ భారత అంతరిక్ష >>2



## ధ్యానముద్రలో ప్రధాని మోడీ

### 45 గంటలపాటు పూర్తి ఆధ్యాత్మిక చింతన

**కన్యాకుమారి, మే 30:** సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత క్రమం తప్పకుండా రెండుసార్లు ధ్యానం చేసిన ప్రధానిమోడీ ఈసారి కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక మండపంలో 45 గంటలపాటు ధ్యానం నిర్వహించనున్నారు. విపరీతమైన ఎన్నికల ప్రచార కార్యాచరణలో గడిపిన ప్రధానిమోడీ ప్రశాంతతకోసం ఈసారి స్వామి వివేకానంద రాక్‌మెమోరియల్‌ను ఎంచుకున్నారు. సార్వత్రిక ఎన్నికలల్లో చివరి విడత ఎన్నికల ప్రచారం గడువు గురువారంతోనే ముగిసింది. ఈక్రమంలోనే ప్రధానిమోడీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌వద్ద ధ్యానం చేసేందుకు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి కేరళలోని తిరువనంతపురం చేరుకుని అక్కడినుంచి హెలికా >>2

# ఎపి ఇసెట్‌లో 90.41% ఉత్తీర్ణత

### 93.56%తో కృష్ణాజిల్లా మొదటిస్థానం

### 84.59%తో విజయనగరం చివరి స్థానం

### హైదరాబాద్ విద్యార్థులు : 90.75%


గురువారం ఈసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

**అనంతపురం, మే 30 ప్రభాతవార్త బ్యూరో :** ఇంజినీరింగ్ రెండవ ఏడాది తరగతులు ప్రారంభం లోపే ఎపి ఇసెట్ 2024 కౌన్సిలింగ్‌ను పూర్తి చేస్తామని ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఎపి ఇసెట్ 2024 ఫలితాలను జెఎన్‌టియుఎ ఆడిటోరియంలో గురు వారం విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి చేతులమీదుగా ఎపి ఇసెట్-2024 ఫలితాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎపి ఇసెట్ కన్వీనర్ భాను ప్రకాష్, ఉన్నత విద్యా మండలి స్పెషల్ ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, జెఎన్‌టియుఎ విసి శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ. జెఎన్‌టియుఎ ఆధ్వర్యంలో ఎపి ఇసెట్ 8వ సారి విజయవం తంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మే 8న పరీక్షలను నిర్వహించగా 36,369 మంది పరీక్షలకు హాజరుకాగా, 32,881 మంది క్వాలిఫైడ్ అయ్యారన్నారు. 90.41శాతం ఉత్తీర్ణతకాగా, హైదరాబాద్ 90.75 శాతం ఉత్తీర్ణత సాధించగా, రాష్ట్రంలో కృష్ణజిల్లా 93.56 శాతంతో మొదటి స్థానంలో నిలవగావిజయనగరం 84.59 శాతంతో చివరి స్థానంలో నిలిచిందన్నారు. 14 విభాగాలకు సంబంధించి నిర్వహించిన పరీక్షల్లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో శ్రీరామ్, ఫార్మసీ విభాగంలో త్రివేణి, కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో అశోక్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విభాగంలో హర్షిత, సెరామిక్ టెక్నాలజీ విభాగంలో యాచంద్ర, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో హేమనాథ్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ అండ్ ఇన్‌స్ట్రుమేనేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తారక వెంకట సాయి, మెటలాజికల్ ఇంజినీరింగ్ విభాగంలో రమేష్, కంప్యూటర్ అండ్ సైన్స్ విభాగంలో మామిడి తాపి, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఆవుల గణేష్, మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో బొంగు శ్రీహాష్, సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సుధాకర్‌రెడ్డి, డిఎస్సీ మేథమేటిక్స్ విభాగంలో గాయత్రి, బయోటెక్నాలజీ విభాగంలో మైలపల్లి శిల్పాలు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు హేమచంద్రారెడ్డి వెల్లడించారు. నిర్ధిష్ట గడువులోగా పరీక్షలను నిర్వహించడంతోపాటు కీ విడుదలచేసి పరీక్ష ఫలితాలను కూడా త్వరితగతిన విడుదలయ్యేందు కృషిచేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.



# రాష్ట్ర వ్యాప్తంగా రూ. 342 కోట్లు స్వాధీనం

### చంద్రగిరి డిఎస్పిపై చర్యలు, డిజిపి కార్యాలయానికి సరెండర్

### రాష్ట్రంలో 150 చోట్ల పటిష్ట నిఘా: డిజిపి హరీష్ గుప్తా

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నిర్వహించిన దాడుల్లో రూ.342 కోట్లు విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎపి డిజిపి హరీష్‌కుమార్ గుప్తా వెల్లడించారు. ఎన్నికల విధుల్లో అలసత్వంతో వ్యవహరించిన పోలీసు అధికారులపై వచ్చిన ఫిర్యాదును క్షుణంగా పరిశీలించామన్నారు. అభియోగాలు రుజువైన వారిపై చర్యలు తీసుకున్నామన్నారు. చంద్రగిరి డిఎస్పీ యశ్వంత్ రాజ్‌కుమార్‌ను తమ కార్యాలయానికి సరెండరు చేసామన్నారు.

నేడు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఇందులో రూ,107.96 కోట్లు నగదును జప్తు చేసామన్నారు. వీటిని అక్రమంగా వాహనాల్లోను, ఇతర రూపాల్లోను తరలిస్తున్న 7,305 మందిని అరెస్ట్ చేసినట్లు డిజిపి హరీష్‌కుమార్ వివరించారు. రూ.58.78 కోట్లు విలువైన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందుకు సంబంధించి 3,466 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలో 31, సరిహద్దుల్లో 150 తనిఖీ కేంద్రాల్లో పోలీసు, సెబ్, వాణిజ్యపన్నుల శాఖ, రవాణా, రెవెన్యూ విభాగాల సిబ్బందితో పటిష్ట నిఘా పెట్టినట్లు డిజిపి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రూ.92కోట్లు సొత్తు పట్టుబడితే ఈ ఎన్నికల్లో దాదాపు నాలుగు రెట్లు సొత్తు బయట పడిందన్నారు. చంద్రగిరి డిఎస్పీని ఎన్నికల విధులకు దూరంగా ఉంచామన్నారు. చంద్రగిరిలో ఎన్నికల వేళ జరిగే ఘటనలను ముందస్తుగా పసిగట్టి నియంత్రించడంలో డిఎస్పీ విఫలమైనందుకే ఆయనపై ఈ చర్య తీసుకున్నామన్నారు. శాఖాపరంగా విచారించిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిఘా పెట్టామని, అనుమానితులను బైండోవరు చేసినట్లు తెలిపారు. ప్రతి స్టేషను పరిధిలోను గత సార్వత్రిక ఎన్నికల సందర్భంలో నేరాలకు పాల్పడిన వారిని విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ఈ విషయంలో తమ పోలీసు గట్టిగా స్పందించి చర్యలు తీసుకుంద >>2



## విదేశ పర్యటన నుంచి నేడు రాష్ట్రానికి సిఎం జగన్

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఈ నెల 17న కుటుంబ సభ్యులతో కలిసి లండన్ వెళ్ళిన సిఎం జగన్ నేడు విజయవాడ చేరుకోనున్నారు. గురువారం రాత్రి ఆయన లండన్ నుంచి బయలుదేరి, శుక్రవారం ఉదయం విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు. ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్ రాష్ట్రమంతటా బీజీ. బీజీగా పర్యటించారు. పోలింగ్ తరువాత ఓటింగ్ సరళి ఇతర అంశాలపై సమీక్షలు నిర్వహించారు. ఈ నెల 16న ఆయన తిరిగి తాము 161 వరకు సీట్లు సాధించి అధికారంలోకి వస్తున్నామని ప్రకటించారు. మరుసటి రోజు విజయవాడ విమానాశ్రయం నుంచి ఆయన లండన్ వెళ్లారు. అక్కడ నుంచి భార్య, పిల్లలతో కలిసి స్విట్జర్లాండ్, ఫ్రాన్స్‌లో పర్యటించారు. ఆయన విదేశీ పర్యటన నుంచి రాగానే ముఖ్య నాయకులతో కీలక సమావేశంలో పాల్గొంటారని సమాచారం. ఇప్పటికే ఆయన ఇంచుమించు పలు అంశాలపై పార్టీ కీలకనేతలకు వర్చువల్‌గా మాట్లాడుతున్నట్లు సమాచారం ఇక ఎన్నికల పోలింగ్ తరువాత విదేశాలకు వెళ్లిన విపక్షనేత చంద్రబాబు ఇప్పటికి రాష్ట్రానికి చేరుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.



## లోయలో పడిన బస్సు

### జమ్ములో ఘోర ప్రమాదం

### 21 మంది మృతి, 40 మందికి గాయాలు

**శ్రీనగర్,మే 30:** ఘాట్‌రోడ్డులో నడుస్తున్న బస్సు హటాత్తుగా 150 అడుగుల లోతైన లోయలోకి పడిపోవడంతో 21 మందిప్రయాణికులు చనిపోగా మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. జమ్ముజిల్లాలోని అఖ్నూరు ప్రాంతంలో గురువారం జరిగిన ఈప్రమాదంలో మృతుల కుటుంబాల రోదనలతో ఆప్రాంతం నిండిపోయింది. జమ్ము జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ చోకి చోరా ప్రాంతంలోనే 150 అడుగుల లోయలో బస్సు పడిపోయిందని అందువల్లనే మృతుల సంఖ్య భారీగా ఉందన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హాత్రాస్‌నుంచి యాత్రీకులను ఈ బస్సు తీసుకువస్తోంది. జమ్ముకాశ్మీర్ లోని రైసీ >>2

## నాన్ కేడర్ ఐఎఎస్‌ల ఎంపిక వాయిదా

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నాన్‌కేడర్ ఐఎఎస్‌ల ఎంపికను యుపిఎస్‌సీ వాయిదా వేసింది. ఈ ఎంపికలపై పలువురు నాన్‌కేడర్ ఐఎఎస్ ఎంపికను ఆశిస్తున్న ఉన్నతాధికారులు అభ్యంతరం వ్యక్తం చేసారు. జూన్ 6న జరిగే ఈ అధికారుల ఎంపిక జాబితాలో సీఎంవో పరిధిలో పలువురిని చేర్చడం, ఇందుకు అనుభవం, వారి ఉద్యోగకాలం పరిగణనలోకి తీసుకొక పోవడం వంటి అంశాలు చోటు చేసుకున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేసారు .దీంతో జూన్ 8న జరగాల్సి న ఈ ఐఎస్ కేడర్ ఎంపిక ఇంటర్వ్యూలను యుపిఎస్‌సీ ఇంటర్వ్యూలను వాయిదా వేసింది. ఈ ఇంటర్వ్యూలను వాయిదా వేయాలని, అభ్యర్థుల జాబితాను పునఃపరిశీలించాలని ఎపి విపక్షనేత చంద్రబాబు నాయుడు యుపిఎస్‌సీకి లేఖరాసారు. కొన్ని ఉద్యోగ సంఘాలు ఈ విషయాన్ని యుపిఎస్‌సీ దృష్టికి తీసుకుని వెళ్ళాయి. ఈ విషయంలో సర్వీసు నిబంధనలను >>2

## రాజధాని నిర్మాణ సామగ్రి తరలింపును అడ్డుకున్న సిఆర్‌డిఎ

**అమరావతి, మే30, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నుంచి నిర్మాణ సామగ్రిని తరలించటంపై సిఆర్‌డిఎ స్పందించింది. ఈమేరకు గురువారం ఇక్కడి నుంచి తరలిస్తున్న సామగ్రిని సిఆర్‌డిఎ అధికారులు అడ్డుకున్నారు. ఇక్కడి తాళ్లయిపాలెం గ్రామంలో ఎల్‌అండ్‌టికి చెందిన యార్డు నుంచి భూగర్భ విద్యుత్ కేబుళ్లను అమర్చేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ స్పేసర్లను తరలిస్తుండగా అధికారులు అడ్డుకోవటం జరిగింది. సదరు సంస్థ స్టాక్ యార్డులో సిఆర్‌డిఎ ఇంజనీరింగ్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. ప్లాస్టిక్, స్పేసర్లకు ఎలాంటి బిల్లులు చెల్లించలేదని >>2

## 3న మంత్రుల పేషీలు స్వాధీనం: జిఎడి

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రుల పేషీలు, చాంబర్లు జూన్3న స్వాధీనం చేసుకుంటామని కార్యాలయ సిబ్బందికి సాధారణ పరిపాలన శాఖ (జిఎడి) ఆదేశాలు జారీ చేసింది. సచివాలయం నుంచి తమ అనుమతి లేకుండా ఎలాంటి పత్రాలు, వస్తువులు బయటకు తీసుకుని వెళ్ళ వద్దని ఆదేశాల్లో స్పష్టం చేసింది.

ప్రత్యేకించి మంత్రు పేషీలు, ప్రభుత్వశాఖల్లోని దస్త్రాలు, కాగితాలను తరలిం చేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. వాహన తనీఖలు నిర్వహించాల్సిందిగా సచివాలయ భద్రతను చూసే ఎస్పీఎఫ్ సిబ్బందిని ఆదేశించింది. జూన్3న మంత్రుల పేషీలకు తాళాలు వేస్తా మని, ఆలోగా వాటిని ఖాళీ చేయాల్సిందిగా జీఏడీ ఆదేశించింది. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో సాధారణ పరిపాలన శాఖ ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.

ఇప్పటికే దాదాపు మంత్రి వర్గంలో 60శాతం మంది తమ పెషీలు ఖాళీ చేసినట్లు సమాచారం. ఇక ఖాళీ చేసే సమయంలో మంత్రులు, కార్యాలయ సిబ్బంది తప్పని సరిగా వారు వాటి ప్రవేశించే నాటికి ఉన్న ఫర్నీచర్ తదితర అంశాలపైన లెక్క చెప్పవలసి ఉంటుంది.

## సినియర్ ఐపిఎస్ అధికారి ఆలూరికి హైకోర్టులో ఊరట

### ఎబివికి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశం



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి ఆలూరి వెంకటేశ్వరరావు (ఎబివి) కు గురువారం ఏపీ హైకోర్టులో పూర్తి ఊరట లబించింది. ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ కేంద్రపరిపాలన ట్రైబ్యునల్(క్యాట్) ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు అంగీకరించలేదు, క్యాట్ ఉత్తర్వులను రద్దు చేయలేమని స్పష్టం చేసింది. ఉత్తర్వులను సమర్థించింది. ఆయుధాల అక్రమ రవాణా తదితరంశాలు కీలకంగా ఏపీ ప్రభుత్వం ఆలూరిని సస్పెండ్ చేసింది. ఆయనకు మధ్యలో హైకోర్టు అనుకూలరీతిలో తీర్పు ఇచ్చింది. ఏ అధికారిని >>2

## కావలిలో భారీగా రూ. 2 కోట్ల 61 లక్షల బంగారం పట్టివేత 3లో

31-5pg2exHMNWJQE.qxd:31-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1





గురువారం వారణాసిలోని విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అమిత్‌షా దంపతులు

# కేరళను తాకిన రుతుపవనాలు

## మూడు, నాలుగు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశం

**తిరువనంతపురం, మే 30:**దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అని చెపుతున్న నైరుతిరుతుపవనాలు దేశ భూభాగంలోకి ప్రవేశించాయి. గురువారం ఉదయం కేరళ, లక్షద్వీప్ ప్రాంతాలకు రుతుపవనాలు వచ్చినట్లు భారత వాతావరణశాఖప్రకటించింద.ఇ వచ్చే మూడునాలుగు రోజుల్లోనే రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ రుతుపవనాల కబురు ప్రజలకు ఊరటనిచ్చింది. మనదేశంలో 52శాతం నికరసాగుభూమికి ఇప్పటికీ వర్షపాతమేప్రధాన ఆధారం. దేశం మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈసాగుభూమినుంచి ఏకంగా 40శాతం దిగుబడి వస్తుంది. అందువల్లనే ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతుపవనాలు కీలకం అవుతాయి. ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖవద్ద పసిఫిక్‌మ హాసముద్రం చల్లబడటం ఆగస్టు సెప్టెంబరు నాటికి ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున ఈ రుతుపవనాల సీజన్‌లో సాధారణస్థాయికంటే ఎక్కువ వర్షం కురుస్తుందని గతనెలలోనే ఐఎండి అంచనావేసింది. కేరళను నైరుతి పవనాలు తాకితే అటు ఈశాన్యభారత్‌లో కూడా పలు ప్రాంతాలకు ఈ రుతుపవనాలు విస్తరించాయని వాతావరణశాఖ అంచనావేసింది. రెండుచోట్లాకూడా వేరువేరురోజుల్లో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ఈ ఏడాది ఒకే సారి ఒకే సమయంలో ఈ రుతుపవనాలు ప్రవేశించాయి. ఇందుకు కారణం రేమాల్ తుపాన్ అని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. సహజంగా జూన్ 1వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళలోకి వస్తాయి. ఆ తర్వాత జూన్ ఐదు నాటికి అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, మిజోరం, మణిపూర్, అస్సోం రాష్ట్రాలకు చేరతాయి. ఈ సారిరుతుపవనాల ఆగమనం సమయంలోనే బంగాళా ఖాతంలో రేమాల్ తుపాను ఏర్పడింది.ఇది రుతుపవనాల గమనాన్ని బలంగా లాగిందని అందుకే నిర్ణీత సమయానికిముందుగానే అవికూడా ఈశాన్య రాష్ట్రాలకు చేరినట్లు వాతావరణశాఖ అంచనా వేసింది.

2017లో కూడా ఇలాంటి అరుదైన సంఘటనే జరిగింది. అప్పుడు కూడా బంగాళా ఖాతంలో నైరుతి ఆగమనానికి ముందు మోరా తుపానున ఏర్పడింది. దీనితో ఒకేసారి కేరళ, ఈశాన్యరాష్ట్రాలను నైరుతితాకింది. రుతుపవనాల ప్రభావంతో కేరళలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలుకురుస్తున్నాయి. అటు తమిళనాడులోని పలుప్రాంతాల్లో చిరుజల్లులుపడుతున్నాయి. రానున్న కొద్దిరోజుల్లో ఇవి తెలుగు రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

# అంతరిక్షంలోకి 'అగ్నిబాణ్'

>> పరిశోధన సంస్థ సమకూర్చిన వ్యవస్థలే. గురువారం ఉదయం సరిగ్గా 7.15 గంటలకు శ్రీహరికోటలోని బంగాళాఖాతం తీరం వద్ద నిర్మించిన ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి అగ్నిబాణ్ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగానికి ఈ సారి ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేవు. అందుకు కారణం.. గతంలో నాలుగుసార్లు ఈ అగ్నిబాణ్ ప్రయోగం ఆఖరి క్షణాల్లో నిలిచిపోవడమే. రెండురోజుల క్రితం కూడా అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత ప్రయోగాన్ని ఆపేశారు. ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను విడిచిపెట్టారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, ఇన్‌స్పేస్ అధికారులు, అగ్నికుల్ కాస్మోస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌కుమార్ గోయంక తదితరులు ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. ప్రయోగ విజయం తర్వాత కేంద్రమంత్రి రాజచంద్రశేఖర్ ఇస్రోను, ప్రైవేటు సంస్థను కొనియాడారు.

**దేశం గర్వించదగ్గ ఫీట్ ఇది - మోడీ**


భారతదేశం గర్వించదగ్గ అద్భుతమైన ఫీట్‌గా అగ్నిబాణ్ ప్రయోగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. భారతదేశ యువ శక్తికి ఇది ఒక ఉదాహరణగా ఆయన చెప్పారు. భవిష్యత్‌లో అంతరిక్ష పరిశోధనలకు ఈ ప్రయోగం మరింత ఊతమిస్తుందన్నారు. మన దేశానికి సంబంధించి ఇది తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ కాగా, దీనికి మన తెలుగు నేల తిరుపతి జిల్లా శ్రీహరికోట వేదిక కావడం విశేషం. షార్‌లో ఎక్కువ ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఇప్పటికే రెండు లాంచ్ ప్యాడ్లు ఉన్నాయి. మూడవ లాంచ్ ప్యాడ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే వీటికి తోడు అగ్నికుల్ వారి దూకుడు కారణంగా అటువంటి ప్రైవేటు ఉపగ్రహ ప్రయోగ వేదికలు మరికొన్ని పుట్టుకు రావచ్చని అంచనా వేస్తున్నారు.

**కారు చౌకగా కక్ష్యలోకి...**

అగ్నిబాణ్ ప్రయోగ విజయంతో ఇక ముందు కారుచౌకగా రాకెట్లు రూపొందించి ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ కక్ష్యలో ప్రవేశపెట్టడానికి దారులు ఏర్పడ్డాయి. అతి తక్కువ సమయంలోనే ఇటువంటి రాకెట్లు నిర్మించుకునే అవకాశం ఉంది. వీటి ద్వారా 300 కిలోల బరువు ఉన్న తేలికపాటి ఉపగ్రహాలను ప్రయోగించుకోవడానికి అవకాశం ఉంది. గురువారం జరిగిన ప్రయోగం దాదాపు రెండు నిమిషాల పాటు సింగిల్ స్టేజిలోనే పూర్తయింది. రాకెట్‌లో ఒక్క దశ మాత్రమే ఉన్న కారణంగా అది నిర్దేశించిన మేరకు వేగంగా అంతరిక్షంలోకి పయనించింది. ఇందులో ఎటువంటి పేలోడ్లు అమర్చకుండా ఈ సారి ప్రయోగించారు. అగ్నికుల్ కాస్మోస్ వారు మొట్టమొదటి సబ్ ఆర్బిటల్ టెక్నాలజి డెమానుస్ట్రేటర్ పరీక్షను ఈ ప్రయోగం ద్వారా విజయవంతం చేయడం శ్రీహరికోటలోను శాస్త్రవేత్తలు సంబరాలలో ఉన్నారు. అగ్నిబాణ్ ప్రయోగం 60 సెకన్లలో అంతరిక్షంలో ప్రవేశించి, అనంతరం నిర్దేశించిన విధంగానే బంగాళా ఖాతంలో కూలిపోయింది. 5.7 కిలోమీటర్ల దూరంపాటు ఈ రాకెట్ పయనం కొనసాగింది. 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో నిర్మించిన ఈ రాకెట్...ప్రయోగ సమయాన 14 వేల కిలోల బరువు ఉంది. షార్‌లోని కొంత మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రైవేటు సంస్థ వారు, షార్ డైరెక్టర్ రాజరాజన్, డిప్యూటీ డైరెక్టర్లు కూడా ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించారు.

# హైకోర్టులో ఊరట

>>రెండేళ్లకు మించి సస్పెన్షన్‌లో ఉంచకూడదనే కారణంతో హైకోర్టు ఆలూరిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆదేశించింది.ఆయనను డ్యూటీలో చేర్చుకున్న ఎపి ప్రభుత్వం తరువాత మళ్లీ సస్పెండ్ చేసింది.దాంతో తనను ఒకే కారణంపై సస్పెండ్ చేయడం చట్టవిరుద్ధమని హైదరాబాద్‌లోని కేంద్రపరిపాలన ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు.అక్కడ సుదీర్ఘ విచారణ అనంతరం ఆయనకు క్యాట్ అనుకూల ఆదేశాలను ఇచ్చింది. అయితే దీనిపై ఏపీ ప్రభుత్వం హైకోర్టును ఆదేశించింది. హైకోర్టు ఆయనను విధుల్లో చేర్చుకోవాలని ఆదేశించింది.ఆలూరికి సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు ఇవ్వాలన్న క్యాట్ నిర్ణయాన్ని హైకోర్టు సమర్ధించింది.ఈ నెల 31న ఏబీవీ పదవి విరమణ చేయనున్నారు.ఆయనను ప్రభుత్వం విధుల్లో చేర్చుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సీనియర్ ఐఎఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు తనకు పోస్టింగ్ ఇవ్వాలని కోరుతు ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని కలిసి లేఖను అందజేసారు.ఈ లేఖను స్వీకరించిన సిఎస్ దీనిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఎబివి వెనక్కి వచ్చారు. వాస్తవానికి శనివారం పదవి విరమణ చేయాల్సి ఉంది.హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఆయనకు పోస్టింగ్ ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం తీవ్ర ఉత్కంఠకు దారితీస్తుంది.ఈ నేపథ్యంలో హైకోర్టు ఎబివికి పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశించిన దశలో తనను విధుల్లో చేర్చుకోవాలని కోరుతూ ప్రధాన కార్యదర్శికి లేఖను ఇచ్చారు.మరో లేఖను ఎబివి ఎపి ఎన్నికల ముఖ్యాధికారి ముఖేష్‌కుమార్ మీనాకు అందజేసారు. ఎబివి ఈ నెల31న అంటే శనివారం పదవి విరమణ చేయనున్నారు.



ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ దంపతులు గురువారం ఉత్తరాఖండ్‌లోని శ్రీ నీమ్ కరోలి బాబా ఆశ్రమాన్ని దర్శించిన దృశ్యం

# రూ. 342 కోట్లు స్వాధీనం

>> న్నారు, అంతేకాకుండా ఎక్కడైనా ప్రజలను రెచ్చగొట్టేరీతిలో వ్యవహరిస్తున్నారనే అభియోగాలు వస్తే,వారిపై కేసులు నమోదు చేసారన్నారు. తమ మాటలు, రాతలు, ప్రసంగాల ద్వారా సామాజికంగా సున్నిత పరిస్థితులకు కారణమవుతారనుకుంటే వారిని గృహనిర్బంధం చేయాలని ఆదేశించామన్నారు.కౌంటింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.దీంతో పాటుగా ఇతర ప్రాంతాల్లోను ఎక్కడా గుంపులు,గుంపులు జనం కూడి వున్న అక్కడి నుంచి వారిని పంపించి వేయాలని ఆదేశించారు.నగరాలు,పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాలు,శివారు ప్రాంతాల్లో కొత్త వ్యక్తులను చూసినా,,అనుమానస్పద ప్రవర్తన కలిగిన వారు కన్పిస్తే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలున్నాయన్నారు.

# సిఎం జగన్

>> నిర్వహించారు.ఈ నెల 16న ఆయన తిరిగి తాము 161 వరకు సీట్లు సాధించి అధికారంలోకి వస్తున్నామని ప్రకటించారు.మరుసటి రోజు విజయవాడ విమానాశ్రయంనుంచి ఆయన లండన్ వెళ్లారు.అక్కడ నుంచి భార్య,పిల్లలతో కలిసి స్విట్జర్లాండ్, ఫ్రాన్స్‌లో పర్యటించారు. ఆయన విదేశీ పర్యటననుంచి రాగానే ముఖ్యనాయ కులతో కీలక సమావేశంలో పాల్గొంటారని సమాచారం. ఇప్పటికే ఆయన ఇంచుమించు పలు అంశాలపై కీలకనేతలకు వర్చువల్‌గా మాట్లాడుతున్నట్లు సమాచారం ఇక ఎన్నికల పోలింగ్ తరువాత విదేశాలకు వెళ్లిన విపక్షనేత చంద్రబాబు ఇప్పటికి రాష్ట్రానికి చేరుకుని పార్టీకార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# సిఆర్‌డిఎ

>> తెలిపారు.. ఏవిధమైన సమాచారం లేకుండా సామగ్రిని తరలించటం పట్ల సంబంధిత కాంట్రాక్టు సంస్థకు నోటీసులు జారీ చేసినట్టు సిఆర్‌డిఎ అధికారులు వెల్లడించారు.. కాగా అమరావతి ప్రాంతంలో నిర్మాణాలకు సంబంధించి సామగ్రి తరలింపునకు పాల్పడితే తగిన చర్యలు ఉంటాయని, సంబంధిత గుత్తేదారు సంస్థలకు సిఆర్‌డిఎ స్పష్టం చేసింది. అయితే రాజధాని అమరావతిలో కొన్నిరోజులుగా విద్యుత్ తీగెల బండిల్స్‌ను తరలించారు.ఇదిలా ఉండగా, తాజాగా ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు సంస్థ ఈమేరకు 8 బండిల్స్‌ను నాలుగు కంటెయినర్లలో విశాఖజిల్లా అచ్యుతాపురానికి తరలించినట్టు తెలిసింది. కాగా, మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు జరుగుతున్న తరుణంలో నూతన ప్రభుత్వం ఏర్పడటానికి ముందుగానే రాజధానికి సంబంధించిన సామగ్రిని తరలించటంపై రాజధాని రైతులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వాయిదా

>>అతిక్రమించారనే అభియోగం కీలకంగా వచ్చింది.అందువలన జాబితాపై సమగ్ర సమీక్ష జరుగ వలసి ఉందని వారు యుపిఎస్‌సికి చేసిన విషయంలో ప్రస్తావిం చారు. దీంతో యుపిఎస్‌సీ ఈ ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేసింది.సీఎస్ జవహర్‌రెడ్డి సమాచారాన్ని పంపించింది. చంద్రబాబు లేఖ వల్లనే ఇది జరిగిందని మహా కూటమి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## ప్రజలందరి దీవెనతో మళ్లీ
# మన ప్రభుత్వం ఏర్పాటు
## సిఎం జగన్ ఎక్స్‌వేదికగా ట్వీట్

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మళ్లీ తిరిగి అధికారం చేపడతామనే దీమాతో ఉన్నారు.ఈ విషయాన్ని ఆయన ఎక్స్(ట్వీటరు) వేదికగా స్పష్టం చేసారు."దేవుడి దయ ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా అయిదేళ్ళ కితం ఇదే రోజున మన పార్టీ (వైకాంగ్రెస్‌పార్టీ) పార్టీ అధికారంలోకి వచ్చింది.కులం,మతం,ప్రాంతం,రాజకీయాలు చూడకుండా ప్రతికుటుంబానికి మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటు కానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకు వేస్తుంది" అని తాను ఎక్స్‌లో చేసిన ట్వీట్‌లో సీఎం జగన్ పేర్కొన్నారు.ఐదేళ్ళ కితం ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి 2019 మే 30 వేలాది మంది అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రమాణ స్వీకారం చేసారు. మే30న సరిగ్గా మధ్యాహ్నం 12.23గంటలకు జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు.విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో అట్టహాసంగా నిర్వహించిన జగన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి దాదాపు 40వేల మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. వైఎస్ జగన్ సీఎంగా ప్రమాణం చేసి ఐదేళ్ళు పూర్తయిన సందర్భంగా ఆయన చేసిన ట్వీట్ అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది.

# ధ్యానముద్రలో ప్రధాని మోడీ

>> ప్టర్‌లో కన్యాకుమారి అతిథిగృహానికి సమీపంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారు. అతిథిగృహంనుంచి కారులో కన్యాకుమారి సముద్రతీరంలోని పూంపుహార్ బోట్‌హౌస్‌ప్రాంతానికి చేరుకుని ప్రత్యేక పడవలో మోడీ వివేకానంద స్మారక మండపానికి వెళతారు. గురువారంసాయంత్రం ఆరు గంటలకు ఆ మండపంలోకి ప్రవేశించినమోడీ జూన్ ఒకటవ తేదీ మధ్యాహ్నంవరకూ అక్కడే బసచేస్తున్నారు. రెండురాత్రులు ఆయన అక్కడే నిద్రించనున్నారు. జూన్ ఒకటవ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రధానిమోడీ వివేకానంద స్మారక మంటపంనుంచి బయటకు వస్తారు. ముందుగా కన్యాకుమారి చేరుకుని ముందు భగవతి అమ్మన్ దేవాలయంలో పూజలునిర్వహించారు.

ఆపై వివేకానంద రాక్ పక్కనే ఉన్న 133 అడుగుల ఎత్తయిన తిరువల్లవురు విగ్రహాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ప్రత్యేక పడవలో కన్యాకుమారి తీరంలోని వివేకానంద స్మారక మండపంలో 45 గంటలపాటు ధ్యానం చేయనున్నారు. గురువారం మధ్యాహ్నంనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ అదే ధ్యానంలో గడుపుతారు. 2019 ఎన్నికల్లో ప్రచారం ముగిసిన తర్వాత కూడా ప్రధానిమోడీ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో ధ్యానంచేసారు. 2014 ఎన్నికల ఫలితాలకు ముందుకూడా ఉత్తరప్రదేశ్‌లోని ప్రతిభాంకర్‌అనే పుణ్యక్షేత్రంలో ధ్యానంచేసారు. 2019 ఎన్నికల్లో ప్రధాని ధ్యానంచేసిన కేదార్‌నాథ్‌గుహను ఇపుడు మోడీ ధ్యానగుహగా వాడుకలోకి వచ్చింది.

కన్యాకుమారిలో ప్రధానిమోడీ ధ్యానంలో పాల్గొనే కార్యక్రమాన్ని అన్ని సోషల్‌మీడియా వేదికలపై ప్రత్యక్షప్రసారం ఇవ్వనున్నట్లు బిజెపి తన సోషల్‌మీడియా ఖాతాలో తెలిపింది. గురువారం సాయంత్రంనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఆయన ధ్యానముద్రలో ఉంటారు. వివేకానంద రాక్‌లో గతంలో స్వామి వివేకానంద ధ్యానంచేసి జ్ఞానముద్రలో కొనసాగి విజ్ఞాన సముపార్జన చేసారని చరిత్ర చెపుతోంది. ఇక్కడే తమిళకవి తిరువల్లవురుకు చెందిన 133 అడుగుల ఎత్తైన విగ్రహం కూడా సందర్శకులకుప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

# లోయలో పడిన బస్సు

>> జిల్లాలో ఉన్న శివ్‌ఖోరి మందిరం సందర్శనకు భక్తులతో వెళుతుండగా ఈప్రమాదం జరిగింది. గాయాల పాలయినవారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

తీవ్ర గాయాలపాల యినవారిని జమ్ములోని ప్రభుత్వ వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించారు. అధికారుల అంచనాల ప్రకారం మృతుల సంఖ్య మరింత పెరుగుతుందని, తీవ్రగాయాలపాలయిన వారిపరిస్థితి కొంతమేర విషమంగా ఉన్నటు చెపుతున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ ఉన్నతాధికారులు స్పాట్‌కు చేరుకుని పరిస్థితిన అంచనావేసారు. అంతేకాకుండా సహాయక చర్యల్లో స్థానికులను కూడా భాగస్వాములనుచేసి ముమ్మరం చేసారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఈ ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.

బస్సు ప్రమాదం హృదయ విదారకమని, మృతులకు శాంతిచేకూరాలని ఆభగవంతుడిని ప్రార్థిస్తున్నానని, గాయాలపాల యిన క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అధికారయంత్రాంగంశాయశక్తులా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, మృతుల కుటుంబాలను ఆదుకుంటుందని, క్షతగాత్రులకు వైద్యసహాయం అందిస్తామని ప్రకటించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/05/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 368846
2nd Prize Rs.7000/- 04293
3rd Prize Rs.3500/-
03559 25010 27534 30726 40457
66525 69347 70847 82314 89215
4th Prize Rs.200/-
1886 2787 3155 3468 3867 6244 7034
7076 7245 8391
5th Prize Rs.100/-
0202 0771 2305 2734 2765 4112 5193
6263 7878 9282
6th Prize Rs.50/-
0070 2300 3581 4791 6042 7530 8990
0136 2365 3637 4817 6593 7611 9060
0184 2482 3842 4877 6613 7660 9237
0232 2533 3970 4972 6734 7906 9298
0344 2554 3981 5371 6739 8036 9321
0648 2607 4036 5381 6787 8268 9726
0700 2654 4261 5398 6804 8273 9781
0814 2697 4299 5594 6878 8344 9896
0921 2774 4387 5631 6888 8398 9941
1232 2788 4442 5770 6971 8425 9944
1454 2909 4633 5787 6996 8593
1527 3217 4647 5828 7181 8663
1633 3256 4691 5845 7398 8757
1764 3299 4725 5947 7409 8820
2296 3444 4744 6017 7442 8824

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 573939
2nd Prize Rs.7000/- 60333
3rd Prize Rs.3500/-
03111 22885 37360 45948 51533
58776 59029 67892 78555 84539
4th Prize Rs.200/-
1574 1670 3138 3782 4556 5781 6323
7683 8212 9939
5th Prize Rs.100/-
1104 1364 2602 2945 3540 4496 7648
8633 8706 9408
6th Prize Rs.50/-
0029 0892 2190 3855 5388 6960 8484
0064 1128 2274 4021 5521 7009 8583
0084 1233 2553 4137 5558 7277 8606
0086 1256 2575 4144 5599 7404 8608
0153 1332 2783 4287 5708 7423 8689
0244 1354 2850 4302 5724 7717 8777
0254 1389 2972 4335 5764 7759 8854
0261 1401 3164 4385 5788 7787 8866
0435 1685 3266 4453 6303 7919 9268
0459 1776 3344 4518 6516 8020 9532
0510 1827 3359 4582 6575 8031
0598 1844 3411 4700 6698 8136
0810 2036 3413 4892 6726 8164
0859 2137 3568 5010 6791 8211
0884 2160 3593 5097 6880 8348

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/05/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 682257
2nd Prize Rs.7000/- 42162
3rd Prize Rs.3500/-
00157 13051 22301 23971 37117
54224 73677 75559 82770 83912
4th Prize Rs.200/-
0695 1074 3489 3496 4451 5756 5863
6285 7190 9595
5th Prize Rs.100/-
0275 0544 2045 3329 3384 4878 4994
5234 5515 6830
6th Prize Rs.50/-
0178 1473 2690 4158 5475 7521 9233
0225 1497 2820 4212 5563 7522 9260
0459 1502 2914 4496 5568 7527 9339
0488 1601 3026 4527 5791 7739 9404
0497 1819 3081 4531 5965 7820 9422
0700 1885 3150 4671 5986 7936 9606
0872 2007 3236 4733 6109 7982 9664
0903 2025 3333 4765 6592 8120 9786
0932 2040 3517 4787 6764 8609 9927
0976 2123 3604 4805 6848 8776 9965
1039 2228 3628 4900 6860 8800
1184 2473 3744 4901 7133 8892
1237 2479 3827 5006 7159 9053
1244 2486 3855 5108 7232 9204
1339 2594 4066 5464 7264 9205

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 149698
2nd Prize Rs.7000/- 42266
3rd Prize Rs.3500/-
08607 10346 13976 14861 19223
20365 72159 86806 89337 91493
4th Prize Rs.200/-
0817 1465 1927 2714 4342 5364 6124
6428 7618 9405
5th Prize Rs.100/-
4077 4315 4969 6116 6498 6577 7021
7667 8324 9720
6th Prize Rs.50/-
0008 1100 2706 4699 5757 7214 8612
0075 1272 2969 4765 6128 7277 8710
0124 1461 2989 4954 6137 7293 8932
0150 1554 3008 4964 6287 7300 9128
0255 1654 3266 5086 6330 7338 9261
0273 1729 3474 5154 6335 7408 9295
0404 1747 3766 5255 6341 7653 9497
0605 1848 3791 5318 6390 7793 9513
0744 1866 3915 5480 6504 7811 9688
0798 1936 3958 5553 6695 7962 9854
0885 2262 3966 5568 6701 7966
0909 2293 4143 5616 6777 8125
0940 2565 4186 5686 6797 8268
1012 2577 4416 5689 6956 8370
1027 2687 4602 5740 6957 8379

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/05/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 218189
2nd Prize Rs.7000/- 48457
3rd Prize Rs.3500/-
02508 37167 37544 38462 43276
44556 46026 89091 95391 96242
4th Prize Rs.200/-
0292 1082 1409 2563 3561 4635 5111
7443 7688 7775
5th Prize Rs.100/-
1495 1785 2301 2754 3754 4273 6257
8629 8755 9251
6th Prize Rs.50/-
0206 1602 2886 4292 5441 7293 8752
0324 1698 2925 4333 5713 7356 8975
0447 1766 3034 4418 5780 7403 9065
0478 2018 3456 4509 5793 7527 9135
0526 2066 3819 4558 5825 7826 9440
0540 2104 3845 4589 5903 7963 9675
0816 2168 3868 4696 6238 8004 9734
0911 2191 3896 4768 6362 8031 9773
0971 2369 3915 4855 6373 8235 9953
1006 2383 3971 4940 6401 8266 9966
1193 2599 4009 5017 6715 8282
1242 2716 4023 5067 6980 8354
1359 2749 4072 5105 6987 8435
1493 2790 4256 5247 7075 8497
1500 2882 4257 5417 7252 8511

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 952554
2nd Prize Rs.7000/- 32101
3rd Prize Rs.3500/-
10324 14095 18629 22169 30933
33734 51535 62176 73054 74235
4th Prize Rs.200/-
1911 2473 5635 5947 7028 7723 8030
8582 8776 9729
5th Prize Rs.100/-
0279 0938 1121 2540 4611 4768 6123
7200 7249 7939
6th Prize Rs.50/-
0005 1347 2668 3862 6206 7327 8688
0162 1649 2961 4063 6232 7375 8928
0220 1668 3092 4309 6294 7406 9071
0295 1806 3131 4342 6365 7547 9117
0612 1892 3218 4351 6406 7666 9464
0694 1903 3325 4489 6410 7712 9492
0834 1972 3350 4754 6431 7728 9602
0904 2020 3354 4942 6466 8095 9786
0978 2225 3445 5146 6495 8162 9926
1070 2233 3478 5274 6587 8231 9929
1079 2304 3579 5350 6839 8275
1142 2350 3667 5754 6872 8374
1165 2436 3690 5829 7061 8456
1309 2445 3751 5830 7221 8588
1329 2525 3823 5849 7321 8612

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/05/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 198269
2nd Prize Rs.7000/- 90857
3rd Prize Rs.3500/-
03202 21034 27791 57438 68975
70565 74483 76626 99802 99955
4th Prize Rs.200/-
0550 0760 1581 3514 5895 6570 6815
6832 7415 7957
5th Prize Rs.100/-
0629 1293 1629 2570 2822 2962 4031
6856 7205 8994
6th Prize Rs.50/-
0073 1865 3342 5176 6377 7243 8833
0110 1946 3402 5278 6449 7252 8939
0164 2023 3482 5311 6455 7386 8948
0294 2129 3523 5443 6457 7612 9033
0575 2268 3596 5540 6503 7658 9041
0682 2281 3664 5650 6553 7744 9143
0860 2389 3817 5663 6753 7939 9291
1076 2589 3893 5727 6910 8069 9771
1174 2630 3920 5958 6970 8145 9788
1213 2777 4047 6079 7016 8317 9923
1384 2889 4173 6081 7030 8344
1425 2975 4427 6095 7059 8436
1706 3145 4679 6168 7151 8576
1822 3156 4906 6180 7168 8613
1864 3307 4985 6219 7188 8658

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 685342
2nd Prize Rs.7000/- 57860
3rd Prize Rs.3500/-
10966 16559 20038 20917 35556
46267 49980 63537 79996 80575
4th Prize Rs.200/-
0375 2474 3446 3556 3852 4264 5547
5889 8062 8920
5th Prize Rs.100/-
0714 0804 2701 3060 3640 4361 5973
7329 7623 7993
6th Prize Rs.50/-
0026 1686 2929 4507 5604 7771 8835
0331 1727 3030 4601 5868 7943 8861
0367 1800 3093 4635 6205 8053 8868
0665 1856 3225 4803 6228 8108 9112
0764 1912 3269 4869 6491 8111 9130
0798 1913 3378 5050 6511 8126 9275
1029 2038 3388 5085 6602 8250 9426
1111 2043 3391 5155 6884 8254 9671
1195 2075 3406 5175 7150 8344 9770
1212 2110 3422 5201 7172 8555 9909
1320 2267 3832 5233 7249 8624
1444 2654 3840 5394 7383 8639
1459 2762 3903 5408 7427 8650
1520 2829 4185 5464 7468 8672
1549 2856 4453 5469 7482 8729

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/05/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 839825
2nd Prize Rs.7000/- 26197
3rd Prize Rs.3500/-
00364 12576 26411 28220 50936
69220 69370 85876 93891 97008
4th Prize Rs.200/-
0572 0573 1218 1679 3247 6053 8015
8304 8953 9062
5th Prize Rs.100/-
1330 1864 3167 3441 6759 6764 6841
7795 8997 9984
6th Prize Rs.50/-
0009 1820 3290 4971 6781 7732 9258
0137 1895 3332 4990 6798 8136 9287
0175 2013 3337 5166 6903 8155 9440
0245 2057 3340 5288 6979 8312 9565
0357 2098 3409 5825 7139 8313 9589
0361 2278 3523 5900 7195 8427 9674
0633 2305 3564 6173 7354 8480 9712
0919 2330 3657 6198 7369 8510 9788
1123 2394 4163 6253 7372 8833 9802
1184 2532 4449 6300 7577 8869 9866
1261 2551 4521 6410 7617 8976
1395 2747 4566 6452 7641 9054
1488 2783 4639 6537 7656 9203
1680 2872 4798 6590 7659 9237
1797 2976 4861 6662 7723 9253

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 467607
2nd Prize Rs.7000/- 45841
3rd Prize Rs.3500/-
03673 14990 25180 33964 39199
42698 56790 58704 76772 94307
4th Prize Rs.200/-
1578 3955 5105 6649 7350 7538 8715
8805 9151 9609
5th Prize Rs.100/-
0202 3401 3818 3840 3866 4885 5296
6155 6692 9495
6th Prize Rs.50/-
0187 1516 2876 4102 5245 7084 8176
0353 1560 3152 4166 5406 7093 8462
0361 1632 3160 4222 5580 7162 8632
0495 1792 3206 4269 5844 7223 8904
0540 1797 3207 4310 5892 7311 9079
0687 1810 3464 4593 5914 7358 9529
0706 2009 3543 4610 6218 7363 9818
0870 2013 3553 4834 6258 7387 9870
0912 2019 3579 4846 6372 7510 9878
1016 2084 3834 4850 6480 7682 9908
1022 2393 3890 4989 6704 7806
1186 2442 4033 5001 6706 7812
1194 2736 4034 5046 6884 8059
1456 2755 4080 5166 6943 8091
1466 2760 4090 5207 6960 8155

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/05/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 742938
2nd Prize Rs.7000/- 86999
3rd Prize Rs.3500/-
18513 18867 31115 31622 42516
53964 64830 75760 86366 97685
4th Prize Rs.200/-
0267 1485 1617 2427 3178 6470 7000
7893 8608 9392
5th Prize Rs.100/-
1016 3970 4515 5431 6218 7241 7393
8520 8844 9547
6th Prize Rs.50/-
0031 1883 3313 4590 6378 7064 8908
0133 1942 3401 4651 6426 7114 8968
0186 1989 3454 4762 6573 7349 9021
0236 2014 3455 5122 6593 7428 9050
0412 2124 3592 5136 6617 7810 9347
0418 2220 3609 5279 6735 7977 9363
0520 2234 3615 5516 6832 8027 9373
0605 2486 3622 5730 6870 8099 9552
0791 2531 3738 5831 6890 8201 9571
0950 2768 3759 5865 6965 8321 9786
1518 2951 3887 5872 7031 8373
1570 3034 3996 6048 7047 8401
1736 3203 4031 6085 7048 8500
1777 3259 4185 6261 7051 8527
1816 3284 4186 6303 7054 8772

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 139903
2nd Prize Rs.7000/- 74333
3rd Prize Rs.3500/-
17302 17663 28278 28917 39284
41100 52560 63423 85333 96524
4th Prize Rs.200/-
1970 2133 3381 3922 3973 4340 6287
6501 7111 8852
5th Prize Rs.100/-
0189 0813 1996 4019 4854 6254 6635
7173 7870 9772
6th Prize Rs.50/-
0031 1385 2587 4382 6117 7735 9001
0078 1438 2673 4543 6227 7740 9053
0140 1475 2715 4612 6345 7790 9076
0251 1883 2723 4765 6491 7857 9090
0302 1966 2953 4772 6620 7984 9279
0416 1994 3154 4837 6713 8010 9287
0441 2003 3640 5287 6846 8086 9425
0579 2048 3793 5362 6925 8108 9486
0764 2150 3804 5430 7143 8133 9760
0851 2161 3929 5531 7207 8343 9978
1043 2213 3998 5550 7210 8583
1083 2386 4121 5562 7531 8702
1143 2413 4185 5668 7618 8774
1172 2464 4244 5711 7636 8926
1362 2473 4381 5731 7714 8974

## వారం - వర్జ్యం

తేదీ : 31-05-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.9.39
శతభిష ఉ.6.13, పూర్వాభాద్ర తె.4.48
వర్జ్యం మ.12.14-1.44
దు.ఉ.8.18-9.10
2) మ.12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. పాత మిత్రులు నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**మిథునం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వస్తు సేకరణ.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలుగు రాష్ట్రాల మీదుగా అసోంకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రా మీదుగా బెంగళూరు నుంచి అస్సాం రాజధాని గౌహతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గౌహతి వెళ్లే నెంబర్ 06521 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 03 నుంచి 25 వరకు ప్రతి మంగళవారాల్లో రాత్రి 11:40 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, శుక్రవారం తెల్లవారు జామున 4:50 గంటలకు గౌహతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గౌహతి నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06522 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూన్ 01 నుంచి 29 వరకు ప్రతి శనివారాల్లో ఉదయం 6:15 గంటలకు గౌహతి న ఉంచి బయల్దేరి సోమవారం ఉదయం 10:55 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో కృష్ణరాజపురం, బంగారుపేట, జోలార్‌పేట, కాట్పాడి, రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బళాషోర్, ఖరగ్‌పూర్, డంకునీ, భోల్పుర్, ఎస్.రాంపూర్, న్యూ ఫరక్కా మాల్డాటౌన్, బర్సోయో, కిషన్ ఘంజ్, న్యూ జాల్పాయిగిరి, జాల్పాయిగురి, ధూప్ గురి, న్యూకూచ్, బీహార్, న్యూ అలీపూర్, ద్వార్, కొక్రాఫుర్, న్యూ భోంగాయ్‌గావ్, భార్పేట్‌రోడ్, రంగియా, కామాఖ్య స్టేషన్లలో నిలుస్తాయి.

## 'నాగలి' రామకృష్ణారెడ్డి మృతి బాధాకరం: చంద్రబాబు


**అమరావతి, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రొద్దుటూరు టిడిపి నేత కె.రామకృష్ణారెడ్డి మృతి బాధాకరమని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. రామకృష్ణారెడ్డి మృతికి సంతాపం తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రతి 'మహానాడు'లో టిడిపి జెండాలో భాగమైన నాగలిని ఆయన బహూకరిస్తూ 'నాగలి' రామకృష్ణారెడ్డిగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి క్రియాశీలకంగా పార్టీకి చేసిన సేవలను ఈసందర్భంగా చంద్రబాబుగుర్తుచేశారు. రామ కృష్ణారెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించి, ఆయన కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విచారణాధికారులను మార్చాలి: హైకోర్టును ఆశ్రయించిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి మరో పిటిషన్ దాఖలు చేసారు. ఎన్నికల సందర్భంగా తనపై నమోదైన కేసుల్లో విచారణ అధికారులను మార్చాలంటూ హైకోర్టు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో ఐజీ సహా కొందరు పోలీసు అధికారులు తనను టార్గెట్ చేసి ఏకపక్షంగా వ్యవ హరించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మాచర్లలో అల్లర్ల తరువాత వైకాంగ్రెస్ పార్టీ క్యాడర్‌పైనే కేసులు పెట్టారు తప్పించి తమ ఫిర్యాదులపై స్పందించడం లేదని పిన్నెల్లి తన పిటిషన్‌లో ఆరోపించారు.ఈ నెల 13,14 తేదిల్లో అల్లర్లు జరిగితే తనకు 23వ తేదిన బెయిల్ వచ్చాక దొంగ రికార్డులతో కోర్టులో పోలీసులు దొరికారని పిన్నెల్లి పిటిషన్‌లో వివరించారు.ఈ క్రమంలో పిన్నెల్లి పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఆ దిశలో చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించడంతో పాటు,కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. పిన్నెల్లికి ఇప్పటికే హైకోర్టు మూడు కేసుల్లో ముందస్తు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఈ సందర్భంలో పిన్నెల్లిపై కేసు నమోదు చేయకుండా ఎలా అరెస్ట్ చేస్తారని అసహనం వ్యక్తం చేసింది.

## కావలిలో భారీగా నగదు, బంగారం పట్టివేత





**రూ.2 కోట్ల 61 లక్షల రూపాయలు, బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**కావలి, (నెల్లూరు) మే 30 ప్రభాతవార్త:** కావలిలో అక్రమంగా తరలివెళ్తున్న నగదు, బంగారం బిస్కెట్లపై కావలి పోలీసులు పంజా విసిరారు. వాహనాల తనిఖీలలో భాగంగా కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్ పోలీస్ సిబ్బందితో జరిపిన తనిఖీలలో 2 కోట్ల 61 లక్షల 49 వేల 500 రూపాయల విలువ కల్గిన నగదు, బంగారు బిస్కెట్లు పట్టుకున్నారు. ఈ వార్త దావాలనంలా వ్యాపించడంతో తీవ్ర సంచలనం సృష్టించింది. భారీగా నగదు, బంగారు బిస్కెట్లు పట్టుబడటంతో చర్చనీయాం శమైంది. గురువారం తెల్లవారుజామున కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద రూరల్ సిఐ కె. శ్రీనివాసరావు గౌడ్, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీ స్థాయిలో నగదు, బంగారు బిస్కెట్లు పట్టుబడ్డాయి. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలావున్నాయి. కావలి సమీపంలోని ముసునూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా తెలంగాణా రాష్ట్రం నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన తిప్పన సుమతి, ఎర్రడ్ల తేజశ్రీ, షేక్ పర్విన్, దూరి యాదమ్మ, బంటు శివమ్మలు కోటి 61 లక్షల 49 వేల 500 రూపాయలు తీసుకుని బంగారం కొనేందుకు తెలంగాణా రాష్ట్రం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నుండి చెన్నైకు బస్సులో వెళ్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద వున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఏమైనా ఆధారాలున్నాయా అని అడుగగా డబ్బులు తీసుకుపోయేందుకు ఆధారాలు లేవని చెప్పడంతో వారిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని తీసుకోవడమైనదని సిఐ శ్రీనివాసరావు గౌడ్ తెలిపారు. అలాగే ఒంగోలుకు చెందిన బిత్రా మోహన్‌కుమార్, విజయవాడకు చెందిన పగిళ్ల ప్రభాకర్ అనే ఇద్దరు వ్యక్తులు కోటి రూపాయలు విలువ చేసే 1497.410 గ్రాముల బంగారు బిస్కెట్లను చెన్నై నుండి మిర్యాలగూడకు కారులో తీసుకొని పోతుండగా కావలి సమీపంలోని ముసునూరు టోల్‌ప్లాజా వద్ద పట్టుకొని అరెస్ట్ చేసి బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ రెండు కేసులకు సంబంధించి మొత్తం 2 కోట్ల 61 లక్షల 49 వేల 500 రూపాయల నగదు, బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కె.శ్రీనివాసరావుగౌడ్ తెలిపారు.

## కాణిపాకం హుండీ లెక్కింపులో బ్యాంకు ఉద్యోగి చేతివాటం

### - రూ. 9 లక్షలు విలువగల బంగారు బిస్కెట్ చోరీ



హుండీ లెక్కింపు సందర్భంగా సీసీ కెమెరా ద్వారా నిందితున్ని గుర్తిస్తున్న సిబ్బంది

**కాణిపాకం, మే 30 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాల దేవుడికే శఠగోపం పెట్టాడు ఓ బ్యాంకు ఉద్యోగి. ఆలయ హుండీల లెక్కింపులో తన చేతివాటాన్ని ప్రదర్శించి భక్తులు స్వామివారికి భక్తితో కానుకగా సమర్పించిన సుమారు 9 లక్షల రూపాయల విలువగల బంగారు బిస్కెట్‌ను చోరీ చేశారు. ఈవిషయం సీసీ కెమెరాల నిఘాలో బట్టబయలు కావడంతో సదరు ఉద్యోగి కటకటాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే... దేవస్థానంలో ప్రతి నెలా ఆలయ హుండీలను స్థానిక యూనియన్ బ్యాంకు వారి సహకారంతో లెక్కిస్తుంటారు. ఆమేరకు గురువారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ హుండీల లెక్కింపు కార్యక్రమంను ఆలయ ఈఓ వెంకటేశు ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో ఆలయ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొని కానుకల లెక్కింపు చేపట్టారు. కానుకలు లెక్కింపు సందర్భంగా స్థానిక యూనియన్‌క బ్యాంకు తరపున హాజరైన అప్రైజర్ (బంగారు తనిఖీ అధికారి) ప్రకాష్ కూడా హుండీల లెక్కింపులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రకాష్ తన చేతివాటాన్ని ప్రదర్శించి హుండీలో భక్తులు స్వామివారికి భక్తితో కానుకగా సమర్పించిన 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను చోరీ చేసి హుండీల నగదును బ్యాంకు తరలించేందుకు తమతో పాటు తీసుకువచ్చిన గోనె సంచిలో దాచిపెట్టాడు. ఈవిషయాన్ని సీసీ కెమెరాల నిఘాలో వెలుగు చూడటంలో వెంటనే అతన్ని ఆలయ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. అనంతరం ఆలయ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితున్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈవిషయం స్థానికంగా సంచలనం రేపింది. గతంలో కూడా ఆలయ హుండీల లెక్కింపులో పలు మార్లు బంగారు, నగదు చోరీ ఘటనలు చోటు చేసుకున్నప్పటికి చోరీల నివారణకు సరైన చర్యలు చేపట్టకపోవడం వల్లనే తిరిగి పునరావృతమైనట్లు తెలుస్తోంది. ఈ చోరీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

## క్షేత్రపాలకుడు దక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,మే 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసినగురుదక్షిణా మూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గురువు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తుల సందడి సంబరాలు చోటు చేసుకున్నాయి. స్వామికి రకరకాల ద్రవ్యాలను సమర్పించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకల్ సారధ్యంలోపూజలు నిర్వహించగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యం లో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

### చదువుల రేడుకు చందనాలంకారం



క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## జూన్ 2నుండి రిషికేశ్ చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** రిషికేశ్ ఆంధ్ర ఆశ్రమంలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో జూన్ 2వతేదీ నుండి 6వతేదీ వరకు ఐదురోజులు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. జూన్ 1వతేదీ శనివారం సాయంత్రం అంకురార్పణ, మూషికవాహనం నిర్వహిస్తారు. 2నుండి 6వతేదీ వరకు వాహనసేవలు ఉంటాయి.

## ఓట్ల లెక్కింపులో సిబ్బంది విభేదాలు అనుమానాలకు తావివ్వకండి

### కౌంటింగ్ సిబ్బందికి సూచనలిస్తున్న అధికారులు



**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలు-2024నకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జరుగనుండగా అధికారులు కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎన్నికల కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఇవిఎంలలోని ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది అనుసరించాల్సిన విధి విధానాలుపై సమగ్రంగా వివరించారు. సిబ్బంది అంతా క్రమశిక్షణతో మెలిగి ఎటువంటి విభేధాలకు, అనుమానాలకు తావివ్వకుండా సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారికి సహాయకులుగా నియమితులైన జిల్లా కోపరేటివ్ అధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు ఏఆర్‌ఓలు, తహసీల్దార్లు, పెనుగంచిప్రోలు, నందిగామ (పార్టు) ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ యువజన నేత దారుణ హత్య



సంపత్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

**ధర్మవరం, మే 30 ప్రభాతవార్త** ధర్మవరం చెరువు కట్ట రెండవ మరువ ప్రాంతంలో హిందూపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి యువ న్యాయవాది సంపత్‌కుమార్ దారుణ హత్య జరిగినట్లు స్థానికులు గమనించి ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం తెలిపారు. సంఘటనా స్థలికి చేరుకున్న ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు హిందూపురంలో సంపత్ కుమార్ తన మిత్రుడు శ్రీకాంత్ 50 కోట్ల విలువ చేసే భూమిని కృష్ణారెడ్డి కబ్జా చేయడం జరిగిందని మిత్రుడికి మద్దతుగా నిలిచి ఆ భూవివాదం పరిష్కరించేందుకు తాను అండగా నిలబడడం జరిగిందని అందుకోసమే గతంలో సంపత్ కుమార్‌పై హిందూపురంలో కృష్ణారెడ్డి అనే వ్యక్తి తనపై సంపత్‌కుమార్ హత్యయత్నం చేశాడు. హత్యయత్నం కంప్లైంట్ ఇవ్వడమే కాకుండా కేసు నమోదు చేయడం జరిగిందని దీంతో సంపత్‌కుమార్‌పై హత్యయత్నం కేసు నమదు అవ్వడమే కాకుండా బెయిల్‌పై బయట తిరుగుతున్నట్లు సంపత్ మిత్రులు తెలిపారు. సంపత్‌కుమార్ వెనక్కి తగ్గకుండా మిత్రుడు శ్రీకాంత్‌కి అండగా నిలబడడమే కాకుండా ఆ భూమి వివాదంలో అవతలివారికి తలనొప్పిగా మారడంతో సంపత్‌కుమార్ హత్యకు దారి తీసిందని మృతుడి స్నేహితులు, బంధువులు ఆరోపిస్తున్నారు. దాదాపు నెల రోజుల క్రితమే సంపత్‌కుమార్ హత్యకు ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారన్న సమాచారంతో ముందస్తుగా హిందూపురం పోలీసులను సంపత్‌కుమార్ కలిసి తన పరిస్థితి వివరించడం జరిగిందని అయితే పోలీసులు ఈ విషయాన్ని పెడచెవిన పట్టడంతోనే సంపత్‌కుమార్‌సుపారి హత్యకావింపబడ్డాడని, మృతుడి బంధువులు, మిత్రులు ఆరోపిస్తున్నారు. అయితే ఘటన జరిగిన ప్రాంతాల్లో పరిశీలిస్తే సంపత్‌కుమార్‌ను హిందూపురం ప్రాంతంలోనే హత్య చేసి ఈ ప్రాంతంలో తెచ్చి పడవేసినటు లు స్థానికులు ధర్మవరం పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ధర్మవరం ఒకటో పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంఘటనా స్థలిని పరిశీలించి వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. సంపత్‌కుమార్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసేందుకు సంఘటనా స్థలికి కాంగ్రెస్ మాజీ మంత్రి శైలజానాథ్, ధర్మవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రంగన అశ్వర్థ నారాయణ, జిల్లా విద్యార్థి సంఘనాయకులుసంతాపం వ్యక్తం చేశారు.

## తిరుమల సమాచారం

### 19నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజుల పాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవ మూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్రవారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారు కవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు సాదర స్వాగతం - నేటి ఉదయం శ్రీవారి దర్శనం

**తిరుమల, మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా గురువారం రాత్రి 8గంటలకు తిరుమలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ఆయనకు వకుళమాత అతిథిగృహం ప్రాంతంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పనవిభాగం అధికారులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం శుక్రవారం ఉదయం స్వామివారి దర్శనం ఏర్పాట్లు, వివరాలను ఇఒ హోమ్‌మంత్రికి వివరించారు. 18మందివరకు కుటుంబసభ్యులతో ఆయన తిరుమలకు చేరుకున్నారు. పూర్తిభద్రత వలయంలో షా పర్యటన సాగుతోంది. పద్మావతి ప్రాంతం మొత్తం పోలీసుల స్వాదీనంలో ఉంది.



శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు.

## బ్లాక్‌లో విఐపి బ్రేక్ టిక్కెట్లు, దళారీ రాజశేఖర్‌పై కేసు

**తిరుమల, మే 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా దర్శించుకునే అవకాశం ఉన్న విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్లను బ్లాక్‌లో విక్రయించి భక్తులను మోసంచేసిన దళారీపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి పాలకమండలి సభ్యుడు సౌరభ్‌కు చెందిన సిఫార్సు లేఖపై తిరుమలకు చెందిన రాజశేఖర్ ఏడుగురికి విఐపి బ్రేక్ దర్శనాలకు దరఖాస్తుచేశాడు. ఈ టిక్కెట్లను తమిళనాడు చెన్నైకి చెందిన భక్తులకు 27వేల రూపాయలుకు విక్రయించాడు. వైకుంఠమ్ క్యూలైన్‌లో తనిఖీల్లో విజిలెన్స్‌కు భక్తులు ఫిర్యాదు చేయడంతో దళారీ బాగోతం వెలుగుచూసింది. తిరుమల 1టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## వెంకన్న సేవలో పీఠాధిపతులు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం పలువురు పీఠాధిపతులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో శక్తిపీఠం మాతాజీ రమ్యానంద స్వామి, కుర్తాళం శంకరాచార్య మఠం పీఠాధిపతి సిద్దేశ్వరానందభారతి స్వామిలు శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయ మహద్వారం వద్ద డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రంలో అసైన్డ్ ల్యాండ్ చట్టాన్ని రద్దుచేయాలి : రిటైర్డ్ ఐఎఎస్ రమేష్

**విజయవాడ, మే 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్తగా అమలు చేస్తున్న ల్యాండ్ టైటలింగ్, అసైన్డ్ ల్యాండ్ చట్టాలను రద్దుచేయాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి పివి.రమేష్ ప్రభుత్వాని ్ని డిమాండ్ చేసారు.1953వ సంవత్సరం రాష్ట్రంలోని పేదప్రజల జీవనోపాధి కోసం లక్షలాది ఎకరాల భుములను అసైన్ చేసారని ఈభూములు కేవలం లబ్ధిదారులకు జీవనోపాధికోసమేనని విక్రయించుకోవటానికి కాదని గురువారం ఒప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అసైన్డ్‌ల్యాండ్ చట్టానికి సవరణలు చేసిందని ఈసవరణల వల్ల పేద ఎస్సీ, ఎస్టీ, బిసిలకు చెందిన అసైన్డ్‌భూములను ధనవంతులు, అధికార బలం ఉన్నవారు లాక్కునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రప్రభుత్వం చేసిన సవరణలు భూకబ్జాదారులకు ఒవరంగా మారుతుందన్నారు. వేలాది ఎకరాల భూములు చేతులు మారిపోయే ప్రమాదం ఉందని తక్షణం

ఈచట్టాన్ని రద్దు చేసి విచారణ జరిపి ఈచట్టసవరణల ద్వారా జరిగిన స్కాముల్ని బయట పెట్టాలని డిమాండ్ చేసారు.

## చంద్రబాబును కలిసిన మాణిక్యాలరావు

### - పార్టీ అండగా ఉంటుందని బాబు భరోసా

**అమరావతి, మే30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు నోముల మాణిక్యాలరావు కలిశారు. గురువారం హైదరా బాద్‌లో చంద్రబాబును కలిసిన ఆయన ..'పిన్నెల్లి' సోదరుల అరాచకాన్ని బయటపెట్టాక తనకు ప్రాణహాని ఉంది'.. అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. 'పిన్నెల్లి' సోదరుల అరాచకాలపై తాను మీడియాతో మాట్లాడటం, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి మరింత కక్షగట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఆయన సోదరుడు తనను, తన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణ భయంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకుంటున్నానని, సాక్షాత్తూ, డిజిపికి కూడా మొరపెట్టుకున్నానంటూ మాణిక్యరావు ఈ



సందర్భంగా చంద్రబాబుకు వివరించారు. మాణిక్యాలరావు పోరాటపటిమను చంద్రబాబు అభినందిస్తూ, ధైర్యంగా ఉండాలని, పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా నిచ్చారు.

వార్త

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది.
మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.
-సెసిల్

# పొగాకు బారినుండి విముక్తి కలిగేదెలా?

**పొగాకు పండించే రైతులు,పొగాకు ఆధారిత పరిశ్రమలు ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు నాలుగు కోట్లమందికి ఉపాధిని ఇస్తున్నాయి. ఒక్కసారిగా పొగాకు పంటలను పండించ వద్దంటే వీరందరూ రోడ్డున పడతారు. పొగాకు పండించే రైతులను ప్రత్యామ్నాయ పంటలు పండించేవైపు మరలించాలి. దీనికిగాను రైతులను అవగాహన కల్పించి ఇతర పంటలు పండించడానికి కావాల్సి న మౌలిక సదుపాయాలు కల్పించాలి. విత్తనాల పంపిణీ నుండి దిగుబడి వచ్చేంతవరకు సలహాలు ఇవ్వాలి. ప్రభుత్వం కొనుగోలు చేసే యంత్రాంగం ఉండాలి. పండించడానికి కావల్సి న ఆర్థిక సహకా రం బ్యాంకులు అందచేయాలి. అంతకు మించి ప్రభుత్వాల నుండి భరోసా అందచేయాలి. అంతేకాకుండా పొగాకు ఆధారిత పరిశ్రమలలో పనిచేసే వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కలిగించాలి.**

**దుంగ జయరామ్**

ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగం అతిపెద్ద ప్రజారోగ్య ముప్పులలో ఒకటి. ప్రాణనష్టమే కాక సామాజిక ఆర్థిక వ్యయాలను కూడా కలిగిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగాన్ని తగ్గించి దాని వలన కలిగే మరణాల సంఖ్యను తగ్గించాలనే సదుద్దేశ్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988లో ఆమోదించిన తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం మే 31వ తేదీ నాడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతారు. ఈ సంవత్సరం థీమ్ 'పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం' ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా అంచనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 125 కోట్ల మంది పొగాకును వినియోగిస్తున్నారు. ఐదు మందిలో ఒకరు పొగాకును వాడుతున్నారు. 2022 డేటా ప్రకారం 3.7 కోట్ల మంది 13 నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం 15 సంవత్సరాల పైబడిన వారు 26.7 కోట్ల పొగాకును వినియోగిస్తున్నారు. ప్రపంచంలో యేడాదికి సుమారు 80 లక్షల మంది పొగాకు వాడకం వలన చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం మరణాలు మధ్యఆదాయ, అల్ప ఆదాయ దేశాలలోనే జరుగుతున్నాయి. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యక్తి ఆయుఃప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ధూమపానం చేసేవారి పొగకు గురైన వారిని సెకెండ్ హ్యాండ్ పొగ పీల్చేవారిగా పేర్కొంటారు. వీరికి కూడా ధూమపానీయులకి వచ్చే జబ్బులు వస్తాయి. సెకండ్ హ్యాండ్ పొగవల్ల యేటా ప్రపంచవ్యాప్తంగా 13 లక్షల మంది మరణిస్తున్నారు. పిల్లల్లో సెకెండ్ హ్యాండ్ పొగకు గురై సాలీనా అరవై ఐదువేల మంది పిల్లలు మరణిస్తున్నారు. పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవది. దేశంలో సిగరెట్, బీడీ,చుట్టా, హుక్కాలను పీల్చడం ద్వారా, ఖైనీ, గుట్కాలను నమిలే రూపంలో పొగాకును వాడుతున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ సర్వే ప్రకారం 10 నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మంది పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజు దాదాపు 5,500 మంది కొత్తగా జోడించబడ్డారు. ప్రతి యేడాది సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి (గ్లోబల్ అడల్ట్ టొబాకో) సర్వే ప్రకారం ధూమపానం వలన పది లక్షల మంది నమలడం, పీల్చడం వంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టొబాకో సర్వే నాలుగు ప్రకారం జనాభాలో సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయసు 11.5 సంవత్సరాలు ఉండగా, బిడికి 10.5 సంవత్సరాలు పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరంగా దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6 మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. వీళ్లలో 24.9 శాతం ప్రతీరోజు, 3.7 శాతం అప్పుడప్పుడు వినియోగిస్తున్నారు. 11.2 శాతం మంది ఖైనీ ద్వారా, 7.7 శాతం బీడీ రూపంలో తీసుకుంటున్నారు. పొగాకు వినియోగం పల్లెల్లో కంటే ఎక్కువ పట్టణాల్లో ఎక్కువగా ఉంది. ఇళ్ల ల్లో 48.8 శాతం, పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4 శాతం బస్సు,రైళ్లలో 13.3 శాతం, బార్లలో 2.1 శాతం,సినిమా థియేటర్లలో 2.2శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు.కేన్సర్ యాంటీ బయోటిక్స్‌కు లొంగని క్షయ, ఆస్తమా, సిఒపిడి వంటి శ్వాసకోశ





వ్యాధులతోపాటు గుండె సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తోసహా మధుమేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. పొగాకులో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు, నోరు నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల కేన్సర్స్,ల్యుకోప్లాకియా మొదలైన సమస్యలు వస్తాయి. ఎలక్ట్రానిక్ సిగరెట్స్‌కి సంక్షిప్త రూపమే ఇ-సిగరెట్. ఇందులో నికోటిన్ ద్రవరూపంలో ఉంటుంది. ఇవి కూడా ప్రమాదకరమని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా యువతను ఆకర్షించేందుకు వివిధ రకాల ఫ్లేవర్స్‌లో తయారు చేస్తారు. పొగాకు ఉత్పత్తుల హానికర ప్రభావం నుంచి పాఠశాల విద్యార్థులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన 2003, 2011 కోప్టా చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు ఉన్నవారికి పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిషేధించడంతోపాటు, విద్యాసంస్థలకు 100 గజాల దూరంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిషేధించారు. అలాగే విద్యాసంస్థలకు మార్గదర్శకాలు ఇవ్వబడ్డాయి. సిబిఎస్ఇ 8,9,11 తరగతుల సిలబస్‌లో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఏర్పడే దుష్ప్రభావాల గురించి పాఠ్యాంశాల్లో చేర్చింది. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం పూర్తిగా నిషేధించబడింది. చాలా వరకు మాస్ మీడియా ద్వారా ప్రకటనలు చేయడం నిషేధించబడింది. సిగరెట్లు పొగాకు ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై నిబంధనలు విధించింది. సిగరెట్ ప్యాకెట్ రెడ్ బ్యాక్‌గ్రౌండ్‌లో వైట్ ఫాంట్‌లో పొగాకు బాధాకరమైన మరణాన్ని కలిగిస్తుంది. అనే క్యాప్షన్‌తో బ్లాక్‌బ్యాక్‌గ్రౌండ్ వైట్ ఫాంట్‌లో క్విట్ టుడే కాల్ అనే పదాలతో కొత్త చిత్రాన్ని జోడించాలని నోటిఫై చేసింది. ధూమపానం మానడం వలన ఇరవై నిమిషాల్లో హృదయస్పందన రేటు రక్తపోటు తగ్గుతుంది. పన్నెండు గంటలలో రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి సాధారణ స్థాయికి వస్తుంది. పన్నెండు వారాలలో ఊపిరితిత్తుల పనితీరు పెరుగుతుంది. ఒక సంవత్సరంలో కొరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. స్ట్రోక్‌రిస్క్, అన్నిరకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. పురుషులలో నపుంసకత్వం, స్త్రీలలో గర్భస్రావం, లోపాలతో పిల్లలు పుట్టే అవకాశం తగ్గుతాయి.పొగాకు సాగు, తయారీ, పంపిణీ, ఉత్పత్తి, వినియోగం, వ్యర్థాలు పర్యావరణానికి ముప్పు తెస్తాయి. పొగాకు ఉపఉత్పత్తులకు అవసరాలకు అటవీ నిర్మూలన జరుగుతుంది. ఈ పంటల వలన నేల క్షీణత జరుగుతుంది. పొగాకు పంటపై వాడే పురుగు మందుల వలన జీవవైవిధ్య నష్టం సంభవిస్తుంది. ఇతర పంటలతో పోలిస్తే పొగాకు పండించే భూములు ఎడారీకరణకు గురయ్యే అవకాశం ఎక్కువ. మన దేశంలో పొగాకును 0.45 మిలియన్ హెక్టార్లలో పండిస్తున్నారు. పొగాకు పండించే రైతులు, పొగాకు ఆధారిత పరిశ్రమలు ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు నాలుగు కోట్ల మందికి ఉపాధిని ఇస్తున్నాయి. ఒక్కసారిగా పొగాకు పంటలను పండించవద్దంటే వీరందరూ రోడ్డునపడతారు. పొగాకు పండించే రైతులను ప్రత్యామ్నాయ పంటలు పండించేవైపు మరలించాలి. దీనికిగాను రైతులను అవగాహన చేసి ఇతర పంటలు పండించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విత్తనాల పంపిణీ నుండి దిగుబడి వచ్చేంత వరకు సలహాలు ఇవ్వాలి. ప్రభుత్వం కొనుగోలు చేసే యంత్రాంగం ఉండాలి. పండించడానికి కావల్సిన ఆర్థిక సహకారం బ్యాంకులు అందచేయాలి. అంతకు మించి ప్రభుత్వాల నుండి భరోసా అందచేయాలి. అంతేకాకుండా పొగాకు ఆధారిత పరిశ్రమలలో పనిచేసే వారికి ప్రత్యామ్నాయంగాఉపాధి కలిగించాలి. పొగాకు వినియోగ వ్యతిరేక పోరాటంలో పిల్లల పాత్ర అపారమైనది. పొగాకు పరిశ్రమ విక్రయాలలో క్షీణతను ఎదుర్కొంటుంది. వీరు ఈ లోటు పూడ్చడానికి యువతను టార్గెట్ చేస్తారు. సువాసన కలిగిన ఫ్లేవరులతో ఆకర్షణీయమైన ప్యాకింగ్లలో సిగరెట్స్, ఇతర పొగాకు ఆధారిత పదార్థాలు విక్రయిస్తున్నారు.పిల్లలకు అవగాహన పరిచి పొగాకు నుండి వారిని దూరం చేసే బాధ్యత మనదే. ●

# జనారణ్యంలోకి వన్యప్రాణులు!

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, వీటన్నింటికంటే మించి రాజకీయ జోక్యంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అరణ్యాలను, వన్యప్రాణులను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి అధికారులు జనారణ్యాలకు పరిమితం అవుతున్నారు. యేడాది యేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతున్నది. వన్యప్రాణులకేకాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలిగిస్తున్నది. ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా పెద్దపులులు, చిరుతలు, ఏనుగులు, దుప్పులు, జింకలు, అడవి పందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి.వన్యప్రాణుల రక్షణకోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా పెట్టినట్లు చెప్పున్నా అడవుల నరికివేత ఏమాత్రం తగ్గడంలేదు. ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్ల విస్తరణ, లాంటి ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అడవులు బలైపోతున్నాయి. ఇంకొకపక్క అడవుల్లోని టేకు, నల్లమద్దితోపాటు అత్యంత విలువైన ప్రపంచంలో మరెక్కడా దొరకని అరుదైన ఎర్రచందనం లాంటి వృక్షసంపదను తరలించుకుపోతున్నారు. ఒక వ్యూహం ప్రకారం ఎర్రచందనం చెట్లను గత రెండు, మూడు దశాబ్దాలుగా పెకిలించుకుపోతున్నా నిలువరించలేకపోతున్నారు. మొత్తం మీద అడవుల్లోని వృక్షసంపద తరిగిపోతుండడంతో ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క, వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. అటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల గుంపులు ఆహారం కోసం వచ్చి గ్రామాలపై దాడులుచేస్తున్నాయి. భారీగా పంటలకు నష్టం జరుగుతున్నది. ఈ దాడులను నివారించేందుకు రైతులు అక్కడక్కడ విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయడంతో కరెంట్ షాక్ తగిలి ఎన్నో గజరాజులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి. 2009 నుంచి 2023 వరకు భారత్‌లో దాదాపు పదమూడువందల ఏనుగులు మరణించినట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇందులో 130కిపైగా కేవలం విద్యుద్ఘాతం వల్లనే మరణించాయి. అన్నింటికంటే కూడా ఏనుగుల మరణాలు ఒడిశా రాష్ట్రంలో చోటుచేసుకుంటుంటే ఆ తర్వాత స్థానంలో కర్ణాటక,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,అసోం, కేరళ, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఏనుగులకు ముప్పైమూడు అభయారణ్యాలున్నా వాటిలో నుంచి పదివేల ఎనిమిది వందల కిలోమీటర్ల రహదారులు, పదమూడువందల నలభై కిలోమీటర్ల రైల్వే లైన్లు ఉండడంతో ప్రమాదాల్లో ఏనుగులతోపాటు అనేక వన్యప్రాణులు మరణిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2022 వరకు దేశవ్యాప్తంగా 135 ఏనుగులకుపైగా రైలు పట్టాలపై ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయాయి.ఇక పంటలను ఏనుగుల గుంపులు ధ్వంసం చేస్తుండడంతో రైతులు,ఏనుగుల మధ్య ఘర్షణలు మొదలవుతున్నాయి. అధికార లెక్కల ప్రకారమే 2019-2022 మధ్య భారత్‌లో పదిహేను వందల మందికిపైగా ఏనుగుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇక అపారంగా ఆస్తినష్టాలు జరిగాయి. ఇంకొకపక్క ఏనుగుల దంతాలతోసహా కొన్ని ముఖ్యమైన శరీర భాగాల కోసం మట్టుపెట్టే కార్యక్రమం జరుగుతూనే ఉన్నది. వాస్తవంగా ఏనుగుల దంతాల స్మగ్లర్ వీరప్పన్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన తర్వాత దాదాపు ఈ స్మగ్లింగ్ తగ్గిపోయిందనే భావిస్తూ వచ్చారు. ఆ మధ్య చిత్తూరు జిల్లాలో నాలుగు ఏనుగుల దంతాలతో ముగ్గురు పట్టుబడడంతో అప్పట్లో అటవీశాఖ అధికారులే విస్తుపోయారు. క్రిమిసంహార మందులు, పేలుడు పదార్థాలతో ఏనుగుల ప్రాణాలు తీయడం ఆందోళన కలిగిస్తున్నది. అంతెందుకు ఆ మధ్య కేరళలో పాల్‌కాట్ జిల్లాలోని అట్టపురి గ్రామంలోకి సమీప సైలెంట్‌వ్యాలీ అటవీ ప్రాంతం నుండి పదిహేనేళ్ల చునిఏనుగు ఆహారం కోసం వచ్చింది. తిండికోసం ఆకలితో ఏదైనా దొరుకుతుందని ఎదురుచూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడు పదార్థాలతో కుక్కిన పైనాపిల్ పండును ఏనుగుకు చూపించారు.ఆకలితో ఉన్న ఆ మూగజీవి దాన్నినోటితో అందుకొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, నాలుక, దవడ పూర్తిగా ఛిద్రమైపోయాయి. గాయాల నుండి వెలువడే నొప్పి, మంట తాళ్లలేక ఏనుగు పసిపాపలా విలవిల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటి నీరు కోసం గ్రామంలోని వీధుల గుండా పరుగెత్తి సమీపంలో ఉన్న వెలియార్ నదిలోపడి ప్రాణాలు విడిచింది. అత్యంత విదారకమైన ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందనలు వచ్చాయి. ఆ తర్వాత కూడా ఎన్నో ఏనుగులు అలా వేటగాళ్ల వేటుకు బలైపోతూనే ఉన్నాయి. ఒకపక్క అడవులు తగ్గిపోతుండడంతో తప్పని పరిస్థితుల్లో ఆకలి తీర్చుకునేందుకు అరణ్యాలను వదిలి వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల కోతులు, కొండముచ్చులు కూడా రైతుల పంటలకు అపార నష్టం కలిగిస్తున్నాయి. కొన్నిప్రాంతాల్లో రైతులకు దిక్కుతోచడం లేదు.పాలకపెద్దలు ఈ విషయంలో దృష్టి పెట్టాలి. అడవులను రక్షించుకుంటే అటు వన్యప్రాణులకే కాదు ఇటు పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది.

మనుషులందరూ వృద్ధులుగా మారతారు. కానీ మంచివారుగా మారటం అరుదు.



స్వీడెన్ బర్గ్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డావిన్సి

# అమెరికా జోక్యంతోనే కాల్పుల విరమణ సాధ్యం

**కనుమ ఎల్లారెడ్డి**

దాదాపు ఏడు నెలల నుంచి సాగుతున్న ఇజ్రాయెల్ మారణహోమం ఆగేటట్లు కనపడటం లేదు. హమాస్‌ను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ అక్కడ సామాన్య పౌరులపై దాడి చేయడం, తరువాత పొరపాటు చర్య అనడం దేనికి సంకేతమో అర్థం కాదు. ఇప్పటికే 'గాజా' స్మశాన వాటికను తలపిస్తోంది. నెతన్యాహు చర్యకు సామాన్య పౌరులు గురికావడం బాధాకరం. శరణార్థులపై దాడి చేయడం సహించరాని విషయం. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసింది. కాల్పుల విరమణకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఇజ్రాయెల్‌లో స్పందన లేదు. పైగా హమాస్‌ను అంతం చేస్తామని పలుకుతోంది. ఇటీవల శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడిలో నలభై ఐదు మందికిపైగా మరణించడం ఎవరినైనా బాధకు గురిచేస్తుంది. గుండెలు పిండేసే సంఘటన ఇది. అది చూసే టర్కీ అధ్యక్షుడు ఎర్ట్‌గన్ 'ఐక్యరాజ్యసమితికి అసలు కాల్పులు ఆపాలనే సద్దుదేశ్యం లేనట్లు ఉంది, దాని ఆత్మచచ్చిపోయింది' అని వ్యాఖ్యనించడం చూస్తే ఇజ్రాయెల్‌పై ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతుంది. నెతన్యాహుకు హృదయం లేదు అని టర్కీ పార్లమెంట్‌లో తన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బట్టి చూస్తే ఇజ్రాయెల్‌పై ఎర్డోగన్ పూర్తి వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఒకపక్క పాలస్తీనీయులు మృతిపై అమెరికా విచారం వ్యక్తం చేస్తూనే, హమాస్‌ను గట్టిగా మందలించే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, అయితే సామాన్య పౌరులకు ముప్పు కలిగించరాదు అని నర్మగర్భంగా వ్యాఖ్యానించింది. అసలు అమెరికా గట్టిగా హెచ్చరిస్తే ఇజ్రాయెల్ ఆత్మరక్షణలో పడుతుంది. అప్పుడు కాల్పులు చాలా వరకు తగ్గవచ్చు. ఇజ్రాయెల్ చర్యలకు ఐరోపా దేశాలు కూడా భాగస్వాములే అని ఎర్ట్‌గన్ చెప్పడం చూస్తే ఇజ్రాయెల్‌కు బలం వచ్చినట్లు



కనపడుతోంది. 'గాజా'లో అమానవీయ చర్యలు చోటు చేసుకోవడం, విశ్వవ్యాప్తంగా గాజాకు మద్దతు పలకడం, ఇజ్రాయెలపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ న్యాయస్థానం కూడా ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. అయితే అంతర్జాతీయ ఆదేశాలు బుట్టదాఖలు అయ్యాయి. ఒకవైపు ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు కూడా విఫలం అయ్యాయి. ఐక్యరాజ్యసమితి అంతా ఐదుదేశాలే శాసించడం, ముఖ్యంగా అమెరికా కనుసన్నలలో అది మెలగడం దాని మెతకవైఖరి స్పష్టంగా కనపడుతోంది. గాజాలో మామూలు పరిస్థితులు నెలకొనాలి అంటే అమెరికా చర్యలు, ప్రయత్నాలు ముఖ్యం. అమెరికానే ఇజ్రాయెల్‌ను కట్టడి చేయగలదు. అక్కడి మారణహోమం చూసి విశ్వవ్యాప్తంగా గాజాకు మద్దతు లభిస్తోంది. 'ఆల్ ఐస్ ఆన్ రాఫా'వైపే దృష్టి సారిస్తున్నాయి. ప్రపంచ మద్దతు చూసైనా ఇజ్రాయెల్‌లో మార్పువస్తే మంచిది. లేకపోతే నెతన్యాహును కట్టడి చేయడం కష్టమే. అతని రక్తదాహంతో గాజా తడిసిపోయింది.ఇప్పుడు పరిస్థితి పూర్తిగా విషమించింది. ఇజ్రాయెల్ ఎవరిని లెక్కపెట్టడం లేదు. హమాస్‌ను పూర్తిగా తుడిచివేయడమే పనిగా పెట్టుకుంది. ఇజ్రాయెల్, హమాస్‌ను తుదముట్టించే వరకు బాగానేఉంది. అయితే పౌరజీవనం, శరణార్థులు, పసిపిల్లలు, వృద్ధులు, గర్భవతుల విషయంలో దాని పంథ వేరే విధంగా ఉంది. గాజాలో చాలా వరకు సామాన్య పౌరులే హతమైనారు. వారి తాలుకూ మనుషుల రోదనలు ఇజ్రాయెల్ కళ్లు తెరిపించలేకపోయాయి. అందరి కళ్లు కాల్పుల విరమణ జరిగితే అదే మేలు అని చూస్తున్నాయి. కాల్పుల విరమణ జరగాలి అంటే, ఇజ్రాయెల్ దారికి రావాలి అంటే అమెరికానే చర్య తీసుకోవాలి. అమెరికా మాట ఇజ్రాయెల్ వింటుంది. అందుకే అగ్రరాజ్యం పౌరుల సంక్షేమం కోసం కృషి చేయాలి. ఇద్దరి మధ్య రాజీ చేయాలి. ఆ దిశలో అమెరికా చర్యలు తీసుకుంటే విశ్వమంతా హర్షిస్తుంది. ●

# ప్రజావాక్కు



### వట్టిపోతున్న జీవనదులు

ఆంధ్రప్రదేశ్‌లో గల జీవనదులన్నీ నీళ్లలేక ఒట్టిపోతున్నాయి. వరదల్లో వచ్చేనీటిని నిల్వచేయడంలో విఫలం కావడం,నదుల అంతర్భాగంలో సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఏడాదియేడాదికి కొండల మీద నుండి కొట్టుకు వచ్చే మట్టి రాళ్లతో నిండి లంకభూములుగా ఏర్పడి నదులు ఉనికి కోల్పోతున్నాయి.పలుచోట్ల ఎడారిని తలపిస్తున్నాయి. అక్కడక్కడా లంకల్లో పసుపు ,పొగాకు, మొక్కజొన్న,అరటి,అపరాలు వంటి పంటలు పండిస్తున్నా అధికారులు చోద్యం చూడడంతో నానాటికి లంకభూములు ఎగాదిగా విస్తరిస్తున్నాయి.ఫలితంగా పరీవాహక ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి తాగునీరు, సాగునీరులేక పశువులు, ప్రజలు అల్లాడుతున్నారు. పాలకులు దృష్టిసారించి నదులఅంతర్భాగంలో సంరక్షణ చర్యలు చేపట్టాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలి

తెలంగాణ కీర్తి ప్రతీకగా భావించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాకతీయ కళాతోరణం,చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నంలో చేర్చింది.నేడుకాంగ్రెస్‌ప్రభుత్వం వాటినితొలగించాలని చూస్తుంది. తెలంగాణ ఉద్యమంలో మన చారిత్రక కట్టడాలు కాపాడుకోవాలనేఉద్దేశ్యంతో ఆంధ్ర,తెలంగాణ ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయి తెలుగుప్రజలుగా కలిసిమెలిసి పదేళ్లకాలంపాటు ఉన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా మార్పులు చేర్పులు చేసే విధంగా నిర్ణయించుకుని ముందుకుపోతుంది. ఇది సరైన పద్ధతి కాదు. ఇటువంటి నిర్ణయాల వల్ల రెండురాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. కావునా తెలంగాణ గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని మరోసారి పునరాలోచన చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్

### స్వేచ్ఛ కావాలి

విశ్వాసానికి మారుపేరు, నమ్మిన బంటుగా మరోపేరు, అహర్నిశలు కాపలకాస్తూ నీడలా తోడుండే శునకాలను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నవారు కోకొల్లలు. పెంపుడు కుక్కలను మండే ఎండలకు ఉపశమనం కలిగించాలి. ముఖ్యంగాగాలి,వెలుతురు సమపాళ్లలోఉండేలా చూడాలి. వ్యాధి సోకకుండా వ్యాక్సిన్‌లు చేయించాలి. వీటి పిల్లలకు మంచి గిరాకీ ఉంటుంది. వాటికి స్వేచ్ఛ కల్పించాలి.

-ఆర్ వెంకటేష్ చరన్, బెంగళూరు

### పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం

సామాన్య ప్రజానీకం జీవన పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం నానాటికీ పైపైకే ఎగబాకుతుండటం తీవ్ర ఆందోళనకరం. కేంద్రప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పెరుగుదల నమోదైంది.గడిచిన నాలుగు నెలలకాలంలో ఈస్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదు కావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. మార్కెట్‌లో రోజుకో తీరున మారుతున్న ధరలతో ఇప్పుడు సామాన్యులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఆహార ద్రవ్యోల్బణం యేడాదివ్యవధిలో ఐదుశాతానికిపైగా ఎగిసి గత నెలలో 8.70శాతాన్ని చేరింది.అంగట్లో అన్ని నిత్యావసర సరుకుల ధరలు మండిపోతుండడంతో పేద, మధ్యతరగతి వర్గాల వంటింటిబడ్జెట్ తలకిందులైపోయింది.మరొకపక్కకరవు భత్యాలు, జీతభత్యాలు పెరగక ప్రజల బతుకులు ఛిద్రమైపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కొత్త టెక్నాలజీతో యుద్ధవిమానాలు

భారత్ఇటీవల ప్రపంచ కీలకగమ్యస్థానంగా నిలిచేందుకు ప్రయత్నం చేస్తోంది. దానిలో భారతశక్తి ఒక గొప్ప మూలమలుపు కానుంది. అందులో మనం ఉపయోగిస్తున్న మిరాజ్ 2000, రఫెల్ యుద్ధ విమానాలు ఫ్రాన్స్ నుండి రాగా మిగ్ 21, సుకోయ్ 30లాంటివి రష్యానుండి వచ్చాయి. అంత మాత్రమే కాదు నాటో సంయుక్తంగా స్టెడ్‌ఫాస్ట్ ఎక్రీస్ కూడా పేర్కొనదగిందే. మరోవైపు దోస్తీ 16కూడా మాలదీవులు, శ్రీలంకతో కలిసి చేయడం గమనించవచ్చు. అయితే భారత్ చేసిన భారత శక్తి ప్రాజెక్టులో బహుపాక్షికమైన స్వతంత్రమైన లక్ష్యాలను చేధించగల టెక్నాలజీని ఉపయోగించారు.

-భారత అవినాష్, జనగామా

### పాడి రైతులను ఆదుకోవాలి

పాడి రైతులకు దాణా ఖర్చులు పెరుగుతున్నప్పటికీ పాల ధరలు మాత్రం పెరగడం లేదు. ప్రోత్సాహకంగా లీటరుకు నాలుగు రూపాయలు ఇస్తామన్న గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయింది. ప్రస్తుత ప్రభుత్వం లీటరుకు నాలుగు రూపాయల ప్రోత్సాహన్ని కొంత పెంచి త్వరగా అందించాలి. పాడి రంగంలోకి వచ్చే యువకులకు వడ్డీలేని రుణాలు అందించాలి. కృత్రిమ పాల తయారీదారులపై చర్యలు తీసుకోవాలి. కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

# అతి విశ్వాసమా? ఆత్మ విశ్వాసమా?

**కైలసాని శివప్రసాద్**

మే 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల కూటమిలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎవరికి వారే తాము అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నారు. కానీ తటస్థ ఓటర్లకు మాత్రం ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో అంతుచిక్కడం లేదు. 2019 ఎన్నికలను మించి ఈ ఎన్నికల్లో 2.09 శాతం అధికంగా ఓటింగ్ జరగడం విశేషం. గత ఎన్నికలను మించి ఈ ఎన్నికల్లో ఒక్క శాతం అధికంగా ఓటింగ్ జరిగినా ప్రభుత్వ వ్యతిరేకత పనిచేసినట్లుగా భావించాల్సి ఉంటుందని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలలో విశ్వసనీయత కలిగిన ప్రముఖ సర్వే సంస్థల అధిపతులు కొందరు ఎన్నికల అనంతరం తెలియచేశారు.ఈ పరిణామంతో కూటమి అధికారంలోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోట్లాది రూపాయలు బెట్టింగ్ జరిగినట్లు బలంగా వార్తలు వస్తున్నాయి.అనూహ్యంగా కొద్దిరోజుల క్రితం వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి విజయవాడలోని ఐ.ప్యాక్ సంస్థ ఆఫీసును సందర్శించిన సమయంలో ఈ ఎన్నికలలో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఖరాఖండిగా చెప్పారు. తమ పార్టీకి 2019 ఎన్నికల్లో వచ్చిన 151 శాసనసభా స్థానాలు, 22 పార్లమెంటు స్థానాలకు మించి అధికంగా సీట్లు ఈ ఎన్నికల్లో లభిస్తాయని జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా ఈ ఎన్నికల్లో తమ పార్టీకి వచ్చే ఫలితాలు చూసి దేశం యావత్తు షాక్‌కు గురి అవుతుందని జగన్ చాలా గొప్పగా చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ప్రత్యర్థి పార్టీలు పైకి ఖండిస్తున్నాయి. కానీ లోలోపల మాత్రం కూటమి పార్టీల అధినేతలలో జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలతో తీవ్రఅలజడి రేకెత్తినట్లు ఆ పార్టీల ముఖ్యనేతలే తెలియచేస్తుండడం గమనార్హం. గత ఎన్నికలకు మించి స్థానాలు తమ పార్టీకి లభిస్తాయని తెలియ చేసిన వ్యక్తి ప్రతినిత్యం నేను అబద్దాలు చెప్పను, మాట తప్పను, మడమతిప్పను అని చెపుతూ ఎల్లప్పుడూ విశ్వసనీయత గురించి ఉచ్చరించే జగన్మోహన్ రెడ్డి కావడంతో ఆ వ్యాఖ్యలకు సహజంగానే ప్రాధాన్యత ఏర్పడింది. జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల ఫలితాలపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో, అన్ని రాజకీయ పార్టీలలో తీవ్ర చర్చకు దారితీసాయి. అదే సమయంలో గతానికి భిన్నంగా ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కేంద్రంగా జరిగాయనేది నిర్వివాదాంశం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈపర్యాయం కులాలవారీగా, వర్గాల వారీగా చీలిపోయి ప్రజలు ఓట్లువేశారు. వారిలో జగన్ ప్రభుత్వం గతఐదు సంవత్సరాలలో తమకు చేసిన మేలుకు ప్రతిఫలంగా మళ్లీ



జగనే ముఖ్యమంత్రి కావాలి అని ఒకవర్గం వారు ఓట్లు వేశారు. ఇంకొక వర్గం మాత్రం జగన్‌మోహన్ రెడ్డిని ఓడించాలి అని ఓట్లు వేశారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశించి ఓటింగ్ జరిగింది అని చెప్పడం మాత్రం కచ్చితంగా తప్పు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎన్నడూ లేనంతగా ఇరువర్గాల ఓటర్లు అమెరికా, కువైట్ లాంటి దేశాలతో పాటూ హైదరాబాద్, బెంగళూరు, ముంబాయి, పూణె లాంటి సుదూర ప్రాంతాల నుంచి లక్షలాదిమంది వారి స్వగ్రామాలకు తరలివచ్చారు.వారు వచ్చేంతవరకు అవసరమైన బస్సులు, ఇతర ప్రయాణ సౌకర్యాలు ఆయా పార్టీల సానుభూతిపరులు సమకూర్చడంగమనార్హం. ఈ విధంగా బయట ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు ఓట్లు వేసేందుకు వచ్చిన వారిలో కూటమి సానుభూతిపరులైన ఓటరులే అధికంగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయినా తమ పార్టీ గత ఎన్నికల కంటే అధిక స్థానాలు సాధిస్తామని జగన్‌మోహన్ రెడ్డి చెపుతున్నారు. గతానికి భిన్నంగా ఈ ఎన్నికల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలు, స్త్రీలు, వృద్ధులు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు ఓటింగ్‌లో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వర్గాలలో తమ ప్రభుత్వం వలన నూరు శాతం కుటుంబాలు లబ్ధి పొందినందువలన వారంతా తమ పార్టీకే ఓట్లు వేశారని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియచేస్తున్నారు. అదే విధంగా యూత్ ఐకాన్ అయిన తమ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి యువకులు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ప్రయోజనం పొందిన రైతులు, రాష్ట్రంలో నెలకొల్పిన సచివాలయాల వాలంటీర్ల వలన ప్రయోజనం పొందుతున్న ఒక వర్గం ప్రజలు అధికంగా ఈ పర్యాయం తమ పార్టీకి ఓట్లు వేసినట్లు అదే వై.సి.పి నేతలు చెపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈపర్యాయం ఓటింగ్ గణనీయంగా పెరిగింది. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్న పట్టణ ప్రాంతాల్లో కొద్ది శాతం మాత్రం ఓటింగ్ పెరిగింది. పట్టణ ప్రాంతాలకన్నా గ్రామీణ ప్రాంతాలలోని 130కిపైగా నియోజకవర్గాలలో ఓటింగ్ శాతం అత్యధికంగా పెరగడం తమకు కలిసివచ్చే అంశంగా వైసిపి నేతలు భావిస్తున్నారు. ఈ గణాంకాల ప్రాతిపదికనే 2019 ఎన్నికలను మించి తమ పార్టీకి ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు లభిస్తాయని జగన్‌మోహన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తుంది. అదే సమయంలో ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డి ఓటమికి అనేక మంది అతిరథ మహారథ నాయకులు విశేషంగా కృషి చేశారు. అదే విధంగా ల్యాండ్ టైటిల్ యాక్టు లాంటి అనేక అంశాలు ఎన్నికల నాటికి జగన్‌మోహన్ రెడ్డికి ప్రతికూలంగా మారాయి. ఉద్యోగులలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రవ్యతిరేకత ఉందనే వార్తలు బలంగాఉన్నాయి. ఉద్యోగులు వేసేపోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ శాతం ఈ పర్యాయం పెరిగింది.అయినా తమ పార్టీ2019 ఎన్నికల నాటిఫలితాల కంటే మెరుగైన ఫలితాలతో తిరిగి అధికారంలోకి వస్తుందని జగన్ చెపుతుండడం గమనార్హం.జగన్ ఈ విధంగా అతి విశ్వాసంతో చెపుతున్నారా?లేక కచ్చితమైన సమాచార సేకరణ వలన కలిగిన ఆత్మవిశ్వాసంతో చెపుతున్నారా? అనేది రాజకీయ విశ్లేషకులకు సైతం అర్థంకావడంలేదు.ఏదిఏమైనా ఈ వ్యాఖ్యలవలన ప్రస్తుత ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలతో మళ్లీ వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే జగన్మోహన్‌రెడ్డి మాటలకు ప్రజలలో విలువ పెరుగుతుంది. పరాజయం అయితే విశ్వసనీయత కోల్పోతారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సిక్కిం సరిహద్దుల్లో చైనా

# అత్యాధునిక ఫైటర్‌జెట్స్ మొహరింపు



## దీటుగా 36 ఫ్రెంచి విమానాలు ప్రవేశపెడుతున్న భారత్

**న్యూఢిల్లీ, మే 30:** భారత సరిహద్దుల్లోకి చైనా తన శక్తివంతమైన జె20 యుద్ధవిమానాలను మొహరించింది. సిక్కింవద్ద ఉన్న సరిహద్దుకు కేవలం 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైమానిక స్థావరంలో చైనా తన ఫైటర్‌జెట్స్‌ను దించింది. మొత్తం ఆరు జె20 యుద్ధవిమానాలు బహుళ వినియోగ ఎయిర్‌పోర్టులో దించినట్లు తెలుస్తోంది. టిబెట్‌లోని రెండో అతిపెద్ద విమానాశ్రయం షిగాట్సే వద్ద ఈ ఎయిర్‌పోర్టు ఉంది. 12,408 అడుగుల ఎత్తులో ఈ విమానాశ్రయం ఏర్పాటుచేసారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో ఉన్న విమానాశ్రయంగా ఈ ఎయిర్‌పోర్టుకు పేరుంది. కెజె500 వైమానిక హెచ్చరికలు, నియంత్రణ విమానం కూడా ఈ స్థావరంలో ఉంచినట్లు భారత్‌కు శాటిలైట్ చిత్రాలు అందాయి. ఈ విమానాలను మొహరించినట్లు భారత్‌కు సమగ్ర సమాచారం అందింది. అయితే స్పందించేందుకు మాత్రం రక్షణరంగం భద్రతదృష్ట్యా తిరస్కరించింది. జె20 యుద్ధవిమానం అంటేనే చైనాలో అత్యాధునిక యుద్ధవిమానాల్లో మొదటిది. చైనాలోని తూర్పుప్రాదేశిక ప్రాంతాల్లోనే ఎక్కువ ఉండేవని, ఇపుడు సిక్కింకు సమీపంలో ఏర్పాటుచేసినట్లు జియోస్పేషియల్ విశ్లేషకులు సిమ్ టాక్ వివరించారు. షిగాట్సే టిబెట్ ప్రాంతంలో ఈ విమానాలు కనిపించాయని, భారత సరిహద్దుకు సమీపంలోనే ఉన్నందున ఆదేశానికి కలవరపరిచే అంశమేనని అన్నారు.

చైనా జె20 విమానాలకు ధీటుగా భారత్ 36 ఫ్రెంచ్ యుద్ధవిమానాలను ప్రవేశపెడుతోంది. ప్రస్తుతం యుద్ధకసరత్తులకోసం అలాస్కాకు వెళ్లాయి. యుఎస్ ఎయిర్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ కసరత్తులుచేస్తాయి. ఇపుడు చైనా జె20 విమానాలయితే పశ్చిమబెంగాల్‌లోని హసిమారా వద్ద 290 కిలోమీటర్ల సరిహద్దుకు దూరంలో ఉంది. ఈప్రాంతంలోనే భారత్‌కు 16 రాఫెల్ యుద్ధవిమానాల రెండో స్క్వాడ్రన్ ఉంది. జె20 విమానాలను ప్రవేశపెట్టడం చైనాకు ఇదేమీ మొదటిసారి కాదని, జింజియాగ్ ప్రాంతంలో 2020 నుంచి 2023 వరకూ కూడా వీటిని సరిహద్దులోప్రవేశపెట్టినట్లు రికార్డులున్నాయి. చెంగ్డు జె20 యుద్ధవిమానాన్ని మైటీడ్రాగన్‌గా పిలుస్తారు. రెండింజన్లయుద్ధవిమానం 2017లో రక్షణరంగంలోకి వచ్చింది. చైనాకు ఇప్పటివరకూ 250కిపైగా యుద్ధవిమానాలు ఉన్నట్లు తేలింది. కానీ ఇవేమీ కూడా రాడార్‌పరిధిలో కనిపించకుండా చైనా జాగ్రత్తలు తీసుకుంది. ఈ అత్యాధునిక విమానాల మొహరింపుతో చైనా ప్రపంచంలోనే ఫైటర్‌జెట్స్‌పరంగా మూడో దేశంగా నిలిచింది. ఎయిర్‌టుఎయిర్ క్షిపణులను ప్రయోగించే ఈ యుద్ధవిమానం పిఎల్ 15 దీర్ఘనిడివితో ఎయిర్‌టుఎయిర్ క్షిపణులను ప్రయోగించే సామర్థ్యంతో ఉంటుంది. 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదని రక్షణరంగ నిపుణుల అంచనా. వైమానిక శక్తి సామర్థ్యాన్ని టిబెట్ ఇతర ప్రాంతాల్లో గణనీయంగా పెంచుతోంది. గడచిన ఐదేళ్లలో మరింతగా పెంచింది.

జె20, హెచ్6 అణు సామర్థ్యం ఉన్న బాంబర్లను కూడా సరిహద్దుప్రాంతాలకు తీసుకువచ్చింది. తాత్కాలిక పద్ధతిమీదనే అని చెపుతున్నా చైనా విన్యాసాల వెనుకయుద్ధతంత్రం ఉందేమోనన్న అనుమానాలు పెరుగుతున్నాయి. భూమినుంచి గగనతలంలోకిప్రయోగించే క్షిపణులు, రష్యా నిర్మిత ఎస్400 సుదూర లక్ష్యాలుఛేదించే భూమి ఉపరితలంనుంచి ప్రయోగించే క్షిపణి వ్యవస్థలను తూర్పు భారత్‌వైపు మొహరించింది.



## మోడీవి విద్వేష ప్రసంగాలు..

### ప్రధానిపై మండిపడ్డ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

**న్యూఢిల్లీ, మే 30:** ప్రధాని నరేంద్ర మోడీపై మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రచారంలో విపక్షాలను లేదా ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని విద్వేషపూరిత, అనుచిత ప్రసంగాలతో ప్రధాని కార్యాలయం హుందాతనాన్ని తగ్గించారని ధ్వజమెత్తారు. లోక్‌సభ తుది దశ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పంజాబ్ ఓటర్లకు ఓ లేఖ రాసిన మాజీ ప్రధాని విభజనవాదాన్ని ప్రోత్సహించే ప్రసంగాలు చేశారని మండిపడ్డారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని గత పదేళ్లలో మోడీ విధానాల వల్ల రైతుల ఆదాయానికి గండి పడిందని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో రాజకీయ పరిణామాలను చూశా. మోడీజీ ప్రసంగాలన్నీ విభజన స్వభావం కలిగినవే. బహిరంగ ప్రసంగాల గౌరవాన్ని ప్రధానమంత్రి కార్యాలయం హుందాతనాన్ని తగ్గించారు. ఓ వర్గాన్ని, విపక్షాలను లక్ష్యంగా చేసుకుని గతంలో ఏ ప్రధాని కూడా ఇటువంటి ప్రసంగాలు చేయలేదు. నాపైనా కొన్ని తప్పుడు ప్రకటనలు ఆపాదించారు. నా జీవితంలో ఎన్నడూ ఓ వర్గాన్ని వేరుగాచూడలేదు. అది బిజెపికే చెల్లింది అని మాజీ ప్రధాని మన్మోహన్ పేర్కొన్నారు.




## ట్రంప్ గెలిస్తే వైట్‌హౌస్‌లోకి మస్క్!

**వాషింగ్టన్, మే 30:** రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే మస్క్ సలహాదారుడిగా నియమించుకునే యోచనలో ట్రంప్ ఉన్నట్లు సమాచారం. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందితే అడ్వైజర్ హోదాలో అతన్ని వైట్‌హౌస్‌కు ఆహ్వానించాలని నిర్ణయించారని విశ్వశనీయ వర్గాలను పేర్కొంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓ కథనంలో వెల్లడించింది. దీనిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ట్రంప్, మస్క్ మాత్రం ఇప్పటికే పలు అంశాలపై విస్తృతంగా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వారిద్దరి మధ్య తరచూ ఫోన్ సంభాషణలు జరుగుతు న్నట్లు ట్రంప్‌ప్రచారబృందంలోని కొంతమంది వెల్లడించారు. సరిహద్దు, ఆర్థిక, విద్యుత్తు వాహనాల వంటి విధానాల రూపకల్పనలో మస్క్ సలహాలు తీసుకోనున్నట్లు సమాచారం. అమెరికా విధానాలను ప్రభావితం చేయగలిగితే బడా వ్యాపారవేత్తగా మస్క్‌పై ఇప్పటికే ముద్ర పడింది. ఇప్పటి వరకు ఆయన ఎక్కడా ప్రత్యక్షంగా రాజకీయాల్లో జోక్యం చేసుకున్న సందర్భాలు లేవు. కొంతకాలంగా డెమోక్రాటిక్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూవస్తున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు బైడెన్ నిర్లక్షపూరిత వైఖరి వల్లే మెక్సికో నుంచి అమెరికా అక్రమ వలసలు పెరుగుతున్నాయని బహిరంగంగానే విమర్శించారు.

## అక్టోబరు 7న మీ కళ్లు ఎటుపోయాయి?

### సూటిగా ప్రశ్నించిన ఇజ్రాయెల్




**జెరూసలేం, మే 30:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్నపోరులో ఎన్నో అమాయక ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గాజాలోని ఒక శరణార్థి శిబిరంపై జరిగిన దాడిలో చిన్నారులు, మహిళలతో సహా 45 మంది ప్రాణాలు కోల్పోవడం అంతర్జాతీయ సమాజాన్ని కలిచివేసింది. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు.. 'ఆల్ ఐస్ ఆన్ రఫా' అనే ఇమేజ్‌ను షేర్ చేస్తూ కాల్పుల విరమణకు పిలుపునిస్తున్నారు. దీనిపై ఇజ్రాయెల్ నుంచి తీవ్రమైన స్పందన వచ్చింది. గత యేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడి గురించి ఎందుకు పోస్టు చేయలేదని, ఆ రోజు మీ దృష్టి ఎక్కడుందని ఎదురుప్రశ్నించింది. ఆనాటి నరమేధాన్ని ప్రతిబింబించే ఒక దృశ్యాన్ని షేర్ చేసింది. 'మేం అక్టోబరు 7 గురించి మాట్లాడటం ఎప్పటికీ ఆపం. బందీలు విడుదలయ్యే వరకు మా పోరాటాన్ని ఆపం' అని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. 'ఆల్ ఐస్ ఆన్ రఫా' నెట్టింట్లో విస్తృతంగా షేరు అవుతోంది. ఇప్పటికే ఇన్‌స్టాగ్రాంలో 45 మిలియన్ల మంది దానిని షేర్ చేశారు. వారిలో భారత సెలబ్రిటీలు కూడా ఉన్నారు.

దాదాపు ఏడు నెలల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో దాదాపు 1,160 మంది ప్రాణాలు కోల్పోగా.. 250 మంది బందీలుగా మారారు. మృతులు, బాధితుల్లో చాలామంది సామాన్య పౌరులే ఉన్నారు. మధ్యలో జరిగిన కాల్పులు విరమణ ఒప్పందం కారణంగా కొందరు బందీలు విడుదలైనప్పటికీ.. ఇంకా 99 మంది ఉగ్రవాదుల వద్దే ఉన్నారని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం భావిస్తోంది. హమాస్ మిలిటెంట్ల ఏరివేతే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తోన్న పోరులో 36 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని అక్కడి స్థానిక యంత్రాంగం చెప్తోంది.

దీనిపై అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వస్తోన్నప్పటికీ.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) దక్షిణ గాజాలోని రఫా నగరంతో పోరును ఉధృతం చేస్తోంది. తొలుత శివార్లకే పరిమితమైన ఐడిఎఫ్, ఇప్పుడు నగరం మధ్యలోకి చేరుకుంది.

## పాండ్యన్ నా రాజకీయ వారసుడు కానేకాదు!

### ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ స్పష్టీకరణ



**భువనేశ్వర్,మే 30:** మాజీ అధికారి రాజకీయాల్లోకి వచ్చిన వికె పాండియన్ తనకు రాజకీయ వారసుడు కాదని ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్పష్టంచేసారు. ఒడిశా భూమిపుత్రుడికే బిజెపి పట్టం కడుతుందని, నవీన్‌బాబు ఇక రాజకీయాలనుంచి విశ్రాంతి తీసుకుంటారని చెప్పిన బిజెపి ఆయనారోగ్యంపైనా సంచలనన రపకటనలుచేసింది. ఆయన ఆరోగ్యస్థితిని దాచిపెడుతున్నారని, ప్రస్తుతంప్రభుత్వం నడుపుతున్న ఆయన లాబీ ఎందుకు వెల్లడిం చడంలేదని కూడా బిజెపి ప్రధానిమోడీనుంచి ఇతర బిజెపినేతలు విమర్శనాస్త్రాలు సంధించారు. దీనిపై నవీన్‌పట్నాయక్ కూడా స్పందించారు. అంతగా శ్రద్ధ ఉన్న నాయకులు, ప్రధానిమోడీ తనను ఫోన్‌చేసి వాకబు చేయవచ్చని, ఇది కేవలం ఎన్నికల రాజకీయం మాత్రమేనని విమర్శించిన సంగతి తెలిసిందే. ఇపుడు పాండియన్‌ను ముఖ్యమంత్రిని చేయాలనిచూసున్నారని, ఒడిశా భూమిపుత్రులను కాదని తమిళనాడు వ్యక్తికి సిఎంపదవిని కట్టబడుతున్నారన్న ప్రచారం లేవదీసిన బిజెపికి ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ పాండ్యన్ తన వారసుడు కాదని ప్రకటించారు. తన తర్వాత ముఖ్యమంత్రి ఎవరన్నది ఒడిశాప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. మీతరపున పాండ్యన్ అన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారన్న విమర్శలపై స్పందిస్తూ ఇది చాలా పాత విమర్శ అని గతంలోకూడా తాను స్పష్టంచేసానని ఇపుడు కూడా అదే చెపుతున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రధానిమోడీ తనకు అత్యంత మిత్రుడు అని నన్నుప్రస్తావించారని, ఇపుడు ఆయనే ఈ తరహా విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందన్నారు. గడచిన 27 ఏళ్లుగా తాను రాష్ట్రరాజకీయాల్లో ఉన్నానని, పార్టీ అధ్యక్షుడుగా కూడా 27 ఏళ్లపాటు కొనసాగానన్నారు. ప్రజల సంక్షేమానికి ఎంతచేయాలో అంతా చేస్తానని నవీన్ స్పష్టంచేసారు.

## హోటల్‌యజమాని హత్యకేసులో ఛోటారాజన్‌కు యావజ్జీవ ఖైదు

**ముంబయి, మే 30:** హోటల్‌యజమాని హత్య కేసులో ముంబయి గ్యాంగ్‌స్టర్ ఛోటారాజన్‌కు ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవఖైదు శిక్ష విధించింది. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం (మోకా) పరిధిలో ఛోటారాజన్ మరికొందరిపై ఈ హత్యకేసు నమోదయింది. 2001లో హోటల్ యజమాని జయాశెట్టిని ఛోటారాజన్ అనుచరులు పథకం ప్రకారం హత్య చేసారు. ఐపిసికింద వివిధ హత్యాసెక్షన్లకింద ఛోటారాజన్‌పై నమోదయిన అభియోగాలు శిక్షార్హమైనవేనని న్యాయమూర్తి ఎఎం పాటిల్ అన్నారు. జయాశెట్టికి సెంట్రల్‌ముంబయిలోని గాందేవిలో గోల్డెన్‌క్రౌన్ హోటల్ ఉంది. ఛోటారాజన్ గ్యాంగ్‌లోని ఇద్దరుసభ్యులు 2001 మే నాల్గవ తేదీ హోటల్ మొదటి అంతస్తులోనే




యజమానిని తుపాకితో కాల్పులుజరిపి హత్య చేసారు. హోటల్‌మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసులునమోదుచేసి దర్యాప్తుచేసి కోర్టులో ఛార్జిషీటును దాఖలుచేసారు. గ్యాంగ్ సభ్యుడు హేమంత్ పూజారినుంచి డబ్బులు కావాలని పదేపదే ఫోన్‌కాల్స్ వచ్చాయని, ఆ సొమ్ములు ఇవ్వకపోవడంతో ఛోటారాజన్ గ్యాంగ్‌లోని అనుచరులే జయాశెట్టిని హత్యచేసినట్లు తేలింది. దోపిడీ, బెదిరించి సొమ్ములు వసూలు చేయడం వంటి కేసులు ఛోటారాజన్‌పై లెక్కలేనన్ని నమోదయ్యాయి. మహారాష్ట్రలో కఠిన చట్టంగా చెపుతున్న మోకా చట్టం కింద ఈకేసులనునమోదుచేసారు. ఐపిసితోపాటు మోకా చట్టం అభియోగాలు రుజువుకావడంతో ఛోటారాజన్‌కు యావజ్జీవఖైదు శిక్ష విధించారు. అంతకుముందు వేరువేరు విచారణల్లో మరో ముగ్గురికి హత్యకేసులో శిక్షపడింది. మరొకరు సాక్ష్యాలులేవని విడుదలయ్యాడు. రాజన్ ఇప్పటికే జర్నలిస్టు జేడేను 2011లో హత్యచేసిన నేరంకింద జీవితఖైదు అనుభవిస్తున్నారు. తీహార్‌జైలులో ప్రస్తుతం ఖైదీగా ఉన్నాడు.

## 11% పెరిగిన రిజర్వుబ్యాంకు ఆస్తి అప్పుల పట్టీ

**ముంబయి, మే 30:** భారతీయ రిజర్వుబ్యాంకు ఆస్తి అప్పులపట్టీ ఈ ఏడాది 11.08శాతం వృద్ధిలోకి వెళ్లింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 70.47 లక్షలకోట్లకు పెరిగింది. ఈఏడాది కేంద్ర ప్రభుత్వానికి బ్యాంకు 2.1 లక్షలకోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించిందికూడా. ఆస్తిఅప్పుల పట్టీ ఈ సంవత్సరంలో 7.03 లక్షలకోట్లు పెరిగింది. అంతకుముందు ఏడాది 63.45 లక్షలకోట్లనుంచి ఈ ఏడాది 7.03 లక్షకోట్లు పెరిగి70.47 లక్షల కోట్లకు పెరిగింది. అలాగే బ్యాంకు నికర ఆదాయం 2.11 లక్షలకోట్లుగా ఉంది. అంతకు ముందు ఏడాది చూపించిన కేటాయింపులు 1,30,875.75కోట్లనుంచి ఈఏడాది 42,819.91 కోట్లకు తగ్గించుకోవడంతో రాబడులు గణనీయంగాపెరిగాయి. కేటాయింపు లకు చూపించిన మొత్తాన్ని జాతీయ తక్షణ నిధులకు జోడించింది. కేంద్ర బ్యాంకు నికర ఆదాయం 87,420 కోట్లుగా ఉంది. గతవారంలోనే ఆర్‌బిఐ గతంలో ఎన్నడూలేనివిధంగా 2.1 లక్షల కోట్లు డివిడెండ్ అందచేసింది. మిగిలు నిధులు లేదా డివిడెండ్ గత ఏడాది 87,416 కోట్లు మాత్రమే అదే ఈ ఏడాది 2.1 లక్షలకోట్లుగా ప్రకటించింది. విదేశీపెట్టుబడులుపెరగడం, బంగారం, రుణాలు, అడ్వాన్సులువరుసగా 13. 90శాతం, 18.26శాతం, 30.05శాతం చొప్పునపెరిగాయి. ఇక అప్పులపరంగాచూస్తే కరెన్సీనోట్ల జారీ పెరగడం, డిపాజిట్లు, ఇతర అప్పులుకూడా 3.88శాతం, 28శాతం, 92.57 శాతం చొప్పునపెరిగాయని ఆర్‌బిఐ వివరించింది. దేశీయ ఆస్తులపరంగా 23.31శాతం పెరిగింది. బంగారంనిల్వలు కూడా ఈమొత్తంలో ఉన్నాయి. ఇక రుణాలు, అడ్వాన్సులు బయటి దేశాల సంస్థలకు ఇచ్చినవి 76.69శాతంగా ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వుబ్యాంకు వద్ద 822. 10టన్నుల బంగారంఉంది. ఈ మొత్తంలో 308.03 టన్నులు బ్యాంక్‌నోట్లు జారీకికేటాయించింది. బంగారం నిల్వల విలువలు 16.94 శాతంపెరిగి 1.41లక్షలకోట్లనుంచి 1.65 లక్షల కోట్లకుచేరిందనిఆర్బీఐ తనవార్షికనివేదికలో పొందుపరిచింది.

# 'పోల్' పదనిసలు



గురువారం పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## తుదివిడత ఎన్నికలకు ప్రచారం సమాప్తం

### మొత్తం 57 లోక్‌సభ నియోజకవర్గాలకు ఒకటవ తేదీ పోలింగ్



**న్యూఢిల్లీ, మే 30:** లోక్‌సభ ఎన్నికల్లో చిట్టచివరిదశ ఎన్నికలకు ప్రచార గడువు ముగిసింది. తుది దశ కావడంతో రాజకీయ పార్టీల నాయకులందరూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. మొత్తం ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో 57 లోక్‌సభ నియోజకవర్గాలు జూన్ ఒకటిన పోలింగ్ జరగనుంది. ఇప్పటివరకూ జరిగిన ఆరుదశల్లో 486 లోక్‌సభ సీట్లకు పోలింగ్‌ముగిసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో 13చొప్పున పశ్చిమబెంగాల్‌లో తొమ్మిది, బీహార్‌లో ఎనిమిది, ఒడిశాలో ఆరు, హిమాచల్‌లో నాలుగు, జార్ఖండ్‌లోమూడు, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ లోక్‌సభ స్థానానికి శనివారం పోలింగ్ జరుగుతోంది. వీటితోపాటు ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకు అదేరోజు ఓటింగ్ జరగనుంది. జూన్4న కౌంటింగ్ యథావిధిగా సాగుతుంది. గత ఎన్నికలతో పోలిస్తే ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈసారి భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటినుంచి సుమారు 200కిపైగా బహిరంగసభలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు. ప్రధానిమోడీ నియోజకవర్గం వారణాసి పోలింగ్ కూడా చివరి విడత ఎన్నికల్లోనే ఉంది. ఇక తుదివిడత పోలింగ్‌శనివారంతోముగియనుండటంతో అదేరోజు సాయంత్రం ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు వెలువడనున్నాయి. లోక్‌సభతోపాటునాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించి ప్రముఖ సంస్థలు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఈ అంచనాలను వెల్లడించనున్నాయి. తుదిఫలితాలు జూన్ 4వ తేదీ వెలువడతాయి. దేశంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందా అనేది ఈరోజు తేలుతుంది.

## 758 సార్లు సొంత పేరే తలచుకున్నారు..

### మోడీ ప్రచార తీరుపై ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ, మే 30:** ప్రధాని మోడీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4 ప్రత్యామ్నాయ సర్కార్ ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోడీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదు అని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోను వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. ఐక్యరాజ్యసమితి సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోడీకి గాంధీ గురించి తెలియకపోతే రాజ్యాంగం గురించికూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలి అని ఎద్దేవా చేశారు.

## రాహుల్‌గాంధీనే తదుపరి ప్రధాని

### బాలీవుడ్ హీరో షారుఖ్‌ఖాన్ ట్వీట్ వెనుక అసలు కథ ఇది!


**న్యూఢిల్లీ, మే 30:** సార్వత్రిక ఎన్నికలు తుదిదశకు చేరుకున్న తరుణంలో.. ఈసారి కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ప్రధాని అయ్యేది ఎవరు? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. కొందరేమో మూడోసారి కూడా నరేంద్రమోడీనే ప్రధాని అవుతారని అంటుంటే, మరికొందరేమో రాహుల్‌గాంధీ ఈసారి ప్రధాని పీఠం ఎక్కుతారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

**షారుఖ్‌ఖాన్ ట్వీట్..**

ఇలాంటి తరుణంలో.. సోషల్ మీడియాలో ఒక ట్వీట్ తెగ వైరల్ అవుతోంది. భారతదేశానికి కాబోయే తదుపరి ప్రధాని రాహుల్‌గాంధీనే అని.. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ ట్వీట్ చేసినట్లు ఒక పోస్టు తెగ చక్కర్లుకొడుతోంది. షారుఖ్ నిజంగానే ఆ ట్వీట్ చేశాడా? లేదా? అనేది ఏమాత్రం నిర్ధారించుకోకుండానే చాలామంది దాన్ని షేర్ చేస్తున్నారు. షారుఖ్‌ఖాన్ అధికారిక ఎక్స్ ఖాతా తరహాలోనే అందులో ప్రొఫైల్ ఫొటో.. బ్లూటిక్, బ్యానర్ ఉండటం చూసి.. అతను ఈ ట్వీట్ నిజంగానే చేసి ఉంటాడన్న నమ్మకంతోనే.. స్క్రీన్‌షాట్‌ను నెటిజన్లు షేర్ చేశారు. చివరికి షారుఖ్ కూడా నెక్స్ ప్రధాని రాహుల్‌గాంధీనే అవుతారని జోస్యం చెప్పేశారని పోస్టులు పెడుతున్నారు. అయితే ఆ ట్వీట్ నిజంగా షారుఖ్ ఖాన్ చేశారా అనే విషయమై పరిశీలించి నకిలీ ట్వీట్ అని తేల్చారు. సార్వత్రిక ఎన్నికల ఐదో దశ పోలింగ్ సమయంలో.. తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ ఈ నెల 18న షారుఖ్‌ఖాన్ ఓ ట్వీట్ చేశారు. అంతేతప్ప.. రాజకీయ నాయకులకు అనుకూలంగా ఎలాంటి ట్వీట్ చేయలేదని వెల్లడైంది.

## అనారోగ్యమైతే ప్రచారం ఎలా చేశారు?

### కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను వ్యతిరేకించిన ఇడి



**న్యూఢిల్లీ, మే 30:** మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం రెగ్యులర్ బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. అలాగే వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని మరో పిటిషన్ వేశారు. వీటిపై జరిగిన వాదనల్లో భాగంగా ఆయన అభ్యర్థనలను ఇడి వ్యతిరేకించింది. ఎన్నికల వేళ విస్తృత ప్రచారం నిర్వహించకుండా ఆయన ఆరోగ్యమేమీ అడ్డంకిగా మారలేదని వెల్లడించింది. మనీలాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు.

దీంతో సర్వోన్నత న్యాయస్థానం షరతులతో కూడి మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్యపరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే ఆ పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని, అందుకే ఈ పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని వెల్లడించింది. దాంతో తాజాగా ఆయన ఢిల్లీ కోర్టుకు వెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం బెయిల్ విషయంలో ఈ శనివారంకల్లా స్పందన తెలియజేయాలని ఇడిని ఆదేశించింది.

31-5p6exHMNWJQE.qxd:31-5p6exHMNWJQE.qxd 1/1/02 6:18 AM Page 1



# ఇంద్రకీలాద్రిలో హనుమత్‌జయంతి వేడుకలు



దాతలకు మెమొంటో అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 30, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అనుబంధ ఆలయమైన సీతానగరంలోని శ్రీ మద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండ రామస్వామివార్ల దేవాలయం నందు గురువారం హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీ స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకారం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

**- నేడు చూత ఫలసహస్ర నామార్చన:**

జూన్ 1వ తేదీ హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం 1100 మామిడి పండ్లతో చూత ఫలసహస్ర నామార్చన, మన్యుసూక్తహోమం అనంతరం పూర్ణాహుతి, సాయంత్రం 7 గంటలకు శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయ స్వామివార్లకు శాంతికళ్యాణం నిర్వహిస్తారు.

జూన్ 2 వరకు హనుమత్‌జయంతి వేడుకలు ఈ ఆలయంలో జరగనున్నాయి.

**- భక్తిశ్రద్ధలతో దక్షిణామూర్తికి పూజలు :**

దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వరస్వామివారల ప్రాంగణంలో నెలవైవున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లాకు చెందిన నిడదవోలు శివప్రసాద్ రు.1,00,001 ల విరాళాన్ని గురువారం అందజేశారు. విజయవాడకు చెందిన బి సత్యనారాయణ దంపతులు రు,1,00,116ల విరాళాన్ని ఇఓ కెఎస్ రామారావుకు అందజేశారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# ఎన్నికల సంఘం 'సజ్జల'ను తక్షణమే అరెస్టు చేయాలి



గురువారం ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న దేవినేని ఉమా తదితరులు

**- ఓటమి భయంతో కౌంటింగ్ రోజున రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు వైఎస్సార్సీ కుట్రలు**

**- తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో 'దేవినేని' ఫిర్యాదు**

**అమరావతి, మే30, ప్రభాతవార్త ప్రతినిధి:** నిబంధనలు పాటించేవారు కౌంటింగ్ ఏజెంట్లుగా తమకు అవసరం లేదన్న ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎన్నికల సంఘం తక్షణమే క్రిమినల్ కేసు పెట్టి అరెస్టు చేయాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఎన్నికల కమిషన్ కార్యాలయం, తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, జగన్‌మోహన్‌రెడ్డి, సిఎస్ జవహర్‌రెడ్డి డైరెక్షన్‌లోనే 'సజ్జల' రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. జవహర్‌రెడ్డి సహకారంతో వీరి ఆటలు సాగుతున్నాయని ధ్వజమెత్తారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని దేవినేని దుయ్యబట్టారు. సిఎస్ పదవికి మచ్చతెచ్చిన జవహర్‌రెడ్డిని తక్షణమే పదవి నుంచి తప్పించాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సలహాదారుగా ప్రజల సొమ్ము అనుభవిస్తున్న 'సజ్జల'కు బుద్ధి ఉందా? అంటూ నిలదీశారు.. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇపుడు ఓటమి భయంతో కౌంటింగ్ రోజున విధ్వంసం సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు పాటించేవారు తమకు అవసరం లేదని, టిడిపి-జనసేన ఏజెంట్లకు అడుగడుగునా అడ్డు పడాలని 'సజ్జల' హితబోధ చేయటం సిగ్గుచేటని అన్నారు. ఈవిఎంను ధ్వంసం చేసిన 'పిన్నెల్లి'పై చర్యలు తీసుకోమనకుండా, ఆ వీడియో ఎలా బయటకు వచ్చిందని 'సజ్జల' అంటున్నారని, రాష్ట్రానికి మీరు చేసిన నష్టం చాలదా? అని ప్రశ్నించారు. తప్పులు చేసినా కాపాడతామని భరోసా ఇస్తారా? అంటూ ప్రశ్నించారు. 'సజ్జల' మాటలను బట్టి చూస్తుంటే, వైఎస్సార్సీకి చట్టం, ఎన్నికల సంఘం పట్ల ఉన్న గౌరవం ఏపాటిదో అర్థమవుతోందని అన్నారు. ఇలా చట్టాలను అతిక్రమించే వారిని ఉపేక్షించకూడదని దేవినేని పేర్కొన్నారు. సజ్జల నోరుఅదుపులో పెట్టుకోవాలని, ఓటమి భయంతో కుట్రలు, కుతంత్రాలుకు తెరలేపారని దుయ్యబట్టారు. పైగా వైఎస్సార్సీ చీఫ్ ఏజెంట్లకు ఆయన చేసిన హితబోధనలను బ్లూమీడియా పదేపదే ప్రసారం చేసిందన్నారు. ఆయా యాజమాన్యాలపైనా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెంట్లను రెచ్చగొట్టేలా మాట్లాడటం ద్వారా 1951, ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం,. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని 'సజ్జల' ఉల్లంఘించారని పేర్కొన్నారు. తాడేపల్లి వేదికగా వైఎస్సార్సీ నేతలు పలువురు రిటర్నింగ్ అధికారులను బెదిస్తున్నారని టిడిపి నేతలు దుయ్యబట్టారు. యర్రగొండపాలెం రిటర్నింగ్ అధికారిణి శ్రీలేఖను చెవిరెడ్డి భాస్కరరెడ్డి చేయి చూపిస్తూ బెదిరించారని తెలిపారు. మాకు రూల్స్ చెప్పకూడదు.. అడ్డుపడకూడదని హెచ్చరించారని అన్నారు. ఆర్వోను విదుల నుంచి తప్పించటాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. అత్యంత పారదర్శకంగా జరగాల్సిన కౌంటింగ్ ప్రక్రియను రసాభాసగా జరగబోతోందని మాజీ మంత్రి పేర్ని నాని సచివాలయం వేదికగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. మరోవైపు ఓడిపోతామని అంచనాలకు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి లండన్‌లో టివిలు బద్ధలు కొడుతున్నారని అన్నారు. కౌంటింగ్ రోజున అల్లర్లు చేయమని కేడర్‌నురెచ్చ గొడుతున్నారని అన్నారు.

నిబంధనలు పాటించని, వైఎస్సార్సీ నేతలపై క్రిమినేల్ కేసులు నమోదు చేయాలని , కౌంటింగ్ కేంద్రాల వద్ద పగడ్బందీ

చర్యలు చేపట్టాలని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామని అన్నారు. భవిష్యత్‌లో ఎవరూ ఇలా హింసాత్మక ధోరణిలో సందేశాలు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని దేవినేని ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పోస్టల్ బ్యాలట్‌పై రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్

**- మెమోను వెనక్కి తీసుకున్న సిఇఒ**

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్‌పై ఏపీ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు(మెమో)పై రాష్ట్ర హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలైంది.సీఈవో నిబంధనలు కేంద్ర ఎన్నికల సంఘం విధి విధానాలకు భిన్నంగా ఉన్నాయని ఈ పిటిషన్ విచారణకు స్వీకరించింది.వైకాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ జరిపేందుకు హైకోర్టు నిర్ణయం తీసుకుంది.పోస్టల్ బ్యాలెట్ దృవీకరణపై డిక్లరేషన్ గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి.సీల్,హోదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని సీఈవో మెమోలో పేర్కొన్నారని పిటిషనర్లు ఆరోపించారు.గతంలో ఇసి ఇచ్చిన మార్గదర్శకాలకు సీఈవో భిన్నంగా మార్గదర్శకాలు ఇచ్చారని వివరించింది.ఈ క్రమంలో హైకోర్టు విచారణ చేపట్టింది.కేసు న్యాయస్థానం విచారణలో ఉండగానే ఏపీ సీఈవో న్యాయవాది తాము ఇచ్చిన మెమోను వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించినట్లు సమాచారం!.ఈ అంశంపై హైకోర్టు విచారణ చేస్తోంది.దీనిపై హైకోర్టు నిర్ణయం ఏ విధంగా ఉంటుందనే అంశంపై చర్చ జరుగుతుంది.తాజా ఈ విషయంలో మరో పరిణామం చోటు చేసుకుంది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి, సీల్,ఆ అధికారి హోదా లేకపోయిన ఆ ఓటు చెల్లుతుందని భారత ఎన్నికల సంఘం ప్రధాన అధికారి స్పష్టం చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.ఈ ఆదేశాలు సీఈవో హైకోర్టులో దాఖలు చేసే అవకాశం ఉందంటున్నారు.

## మాతాశిశు ఆరోగ్యపరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ : కృష్ణబాబు



**విజయవాడ, మే 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో శిశు ఆరోగ్య పరిరక్షణలో, ప్రసూతి శిశు మరణాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మొవ్వ తిరుమలకృష్ణబాబు తెలిపారు. గురువారం విజయవాడలోని ఓహోటల్‌లో జరిగిన యంపిసిడిఎస్ఆర్ సమీక్షా సమావేశం, కన్సల్టేషన్ వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రసూతి శిశుమరణాల రేటును 2030నాటికి గణనీయంగా తగ్గించాలన్న లక్ష్యంతో బహుముఖ విధానాన్ని రూపొందించినట్లు చెప్పారు. తాజా అంచనాల ప్రకారం ఐదేళ్ళలోపు శిశుమరణాల రేటు 2019లో వెయ్యికి 31 ఉండగా, 2020నాటికి వెయ్యికి 27కు తగ్గిందన్నారు. ప్రసూతి సంరక్షణ ఇంట్రానటల్ కేర్, తక్షణ ప్రసవానంతర సంరక్షణను బలోపేతం చేయటం, నవజాత శిశువు ఆరోగ్యసౌకర్యాలను మెరుగుపరచటం ద్వారా రాష్ట్రంలో శిశుమరణాల రేటును తగ్గించగలిగామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరచటంతోపాటు, అవసరమైన అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనూ అత్యదికంగా శిశుమరణాలు నమోదయ్యే ప్రాంతాల్లో 23ఐదు పడకల, 5పదిపడకల ఎస్.ఎన్. సియులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈకార్యక్రమం లో ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ కమీషనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ప్రజారోగ్యకుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిఎంఇ ఎకడమిక్ డీన్ డాక్టర్ జి.రఘునందన్, యూనిసెఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీధర్ అన్ని జిల్లాల డిఎంహెచ్ఓలు, డిసిహెచ్ఎస్‌లు, రాష్ట్రనోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో సిఎం జగన్, జాతి కోసం ఆయనకు అందరూ మద్దతుగా నిలవాలి

**- విదేశీ పర్యటనలో 'పొన్నవోలు' కంటతడి ప్రసంగం వీడియో వైరల్**

**అమరావతి, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాదంలో ఉన్నారంటూ ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన అక్కడి వైఎస్సార్సీ నేతలతో మాట్లాడిన వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. లండన్‌లో వైఎస్సార్సీ అభిమానులతో జరిగిన సమావేశంలో పొన్నవోలు మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి కోసం కాదు. జాతి కోసం అర్థం చేసుకోవాలని, అందరూ జగన్‌కు



మద్దతుగా నిలవాలని కంటతడిపెట్టారు. జగన్ కోసం పనిచేయాలని పార్టీ నేతలను ఒకింత వేడుకున్నారు.

## కౌంటింగ్ రోజున పోలీసు విధులకు ఆటంకం కల్గిస్తే తాటతీస్తాం

**- ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు-పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ హెచ్చరిక**



**అమరావతి, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసు విధులకు ఆటంకం కల్గించినా, కౌంటింగ్ రోజున గొడవలు చేసినా తాటతీస్తామని పల్నాడు పల్నాడుజిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ హెచ్చరించారు.గురువారం రాత్రి వినుకొండ రూరల్ పోలీసుస్టేషన్‌లో ఆమె మాట్లాడారు. జూన్ ఒకటో తేదీ నుంచి 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. కౌంటింగ్ సమయంలో ఎవరైనా గొడవలు సృష్టించాలని చూసినా వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపటం

జరుగుతుందని తెలిపారు. నిందితులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఇప్పటికే నరసరావుపేట సబ్‌జైలు నిండిపోయిందని, 1200 మందిపై రౌడీషీట్స్ఓపెన్ చేయటం జరిగిందని తెలిపారు.

## పోస్టర్ బ్యాలట్ విషయంలో వైఎస్సార్సీ అర్థంలేని ఆరోపణలు

**- ఓటమికి కారణాలు వెతుక్కునే పనిలో ఉంది: టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు**

**అమరావతి, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పోస్టల్ బ్యాలట్ విషయంలో వైఎస్సార్సీ అర్థం లేని ఆరోపణలు చేస్తోందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు పేర్కొన్నారు. పోస్టర్ బ్యాలట్‌పై గెజిటెడ్ అధికారి సంతకంతోపాటు స్టాంప్ ఉండాలన్న నిబంధన లేదన్నారు. ఈసీ ఏదో సడలిపంపులు ఇచ్చిందని దీని వల్ల అక్రమాలు జరుగుతాయనే వాదన అసంబద్ధమన్నారు. ఈసీ సడలింపు ఇవ్వలేదని, నిబంధనలపై క్లారిటీ మాత్రమే ఇచ్చిందన్నారు. గతానికి భిన్ననంగా గెజిటెడ్ అధికారులను ఈసీ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిందని తెలిపారు.. ఈసీ నియమించిన అధికారులే పోస్టల్ బ్యాలట్‌ను నిర్ధారిస్తూ సంతకం పెట్టారని తెలిపారు.. ఈ కారణంగానే సదరు అధికారి సంతకం చాలు అని ఈసీ స్పష్టత ఇచ్చిందని అశోక్ బాబు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే నిబంధన అమలులో ఉందని గుర్తుచేశారు. వైఎస్సార్సీ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిలో ఇవన్నీ భావించవచ్చని అశోక్‌బాబు వ్యాఖ్యానించారు.

## న్యాయవాదుల సంక్షేమ బీమాకు రూ.7 కోట్లు మంజూరు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ న్యాయవాదుల ఆరోగ్య సంక్షేమానికి గానూ రూ.7 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి (సెక్రెటరీ) ఆర్.తిరుపతి గురువారం జీవో విడుదల చేశారు. 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాద నలో భాగంగా న్యాయవాదుల ఆరోగ్య, ప్రమాద భీమాలకు గాను ఈ మొత్తాన్ని కేటాయిస్తున్నట్లు ఉత్తరువులో పేర్కొన్నారు. ఈ నగదు మొత్తాన్ని రాష్ట్ర అడ్వొకేట్ సంక్షేమ ట్రస్ట్ ఎస్‌బీఐ బ్యాంకు ఖాతాకు జమ చేయవలసినదిగా ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. న్యాయవాదుల సంక్షేమ భీమా మంజూరవ్వడంతో హర్షం వ్యక్తం చేసారు.

## కోమాలో ఉన్న భర్త ఆస్తిని అమ్మడానికి భార్యకు అనుమతి

**మద్రాసు హైకోర్టు ఉత్తర్వు**

**చెన్నై, మే 30:** కోమాలో ఉన్న భర్త ఆస్తి విక్రయించేందుకు భార్యకు హక్కు ఉందని మద్రాసు హైకోర్టు ఉత్తర్వు ఇచ్చింది.



అనారోగ్యంతో బాధపడుతూ కోమాలోకి వెళ్లిన భర్త ఆస్తులకు తనను గార్డియన్‌గా నియమించాలని కోరుతూ చెన్నైకి చెందిన శశికళ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని పరిశీలించిన సింగిల్‌బెంచ్ జడ్జి అందుకు చట్టంలో స్థానం లేదని, పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించి సివిల్ కోర్టును ఆశ్రయించాలని ఉత్తర్వు ఇచ్చారు. దీనిపై శశికళ అప్పీల్‌కు వెళ్లగా జస్టిస్ స్వామినాథన్, జస్టిస్ బాలాజీల ధర్మాసనం విచారిం చింది. చట్టంలో ఏమార్గం లేకపోయినా సంరక్షకురాలు అనేలా కోర్టు ఉత్తర్వులు ఇవ్వవచ్చు అని గతంలో కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ధర్మాసనం ఈ సందర్భంగా గుర్తు చేసింది. భర్త ఆస్తుల నిర్వహణకు భార్యకు అనుమ తిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సింగిల్‌జడ్జి ఉత్తర్వులను కొట్టి వేసింది. శశికళను తన భర్త శివకుమార్‌కు గార్డియన్‌గా నియమించి, రూ. కోటి విలువైన ఆస్తిని విక్రయించేందుకు అనుమతించింది.

# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే సర్కారు ధ్యేయం

**త్వరలో మహిళా శక్తి పాలసీ.. నాణ్యతే కొలమానం**

**రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా**



**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కటుబడి ఉందని ఆ దిశగా మహిళా సంఘా లను మెరుగైన శిక్షణ కల్పిస్తున్నామని రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తా నియా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలంలో మహిళా స్వశక్తి కుటు ్టకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలను అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని, సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కోక్క మహిళా రోజుకు ఏడు జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలలో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళా పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళలకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడిమెడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు కుడుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసేందుకు మహిళలను, జిల్లా యాంత్రాంగాన్ని అభినందించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు 62 ప్రాంతాలలో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దస్తులు సిద్ధం చేశామన్నారు. మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయం లోపు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పున: ప్రారంభం నుంచి నూతన దుస్తులు ధరించి వచ్చే విధంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, సిఈఓ అప్పారావు, డిఈఓ అశోక్, ఏపిడి సురేషన్ కుమార్, ఎంపిడిఓ, ఎంపిఓ సంజీవ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పూరీజగన్నాథ వేడుకల్లో అపశ్రుతి

**బాణాసంచా పేలి ముగ్గురు మృతి, 33 మందికి గాయాలు**

**పూరి (ఒడిశా), మే 30:** పూరి జగన్నాథుడి చందన్ జాత్ర వేడుకల సందర్భంగా మందుగుండు సామగ్రి పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో 33 మందికి తీవ్ర గాయాల య్యాయి. మృతుల్లో ఒకమైనర్ కూడా ఉన్నారు. ఈ పేలుడులో తీవ్రంగా గాయపడిన ఒక బాలుడు ఎస్‌సిబి మెడికల్‌కళాశాలలో చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో ఇద్దరు కూడా భువనేశ్వర్ లోని ప్రైవేటు ఆసుపత్రుల్లో మృతిచెందారు. జగన్నాథుడి చందన్‌జాత్రను వీక్షించేందుకుగాను వందలాదిమంది నరేంద్ర పుష్కరిణి వద్ద గుమికూడారు. ఈ వేడుకల్లో బాణాసంచా కాల్చడం సాంప్రదాయంగా వస్తోంది. హటాత్తుగా పేలుతున్న మందుగుండు సామగ్రినుంచి ఒక నిప్పురవ్వ పేలుడు సామగ్రి నిల్వలపై పడి భారీ పేలుడుకు దారితీసిందని పూణె ఎస్‌పి పినాక్ మిశ్రా వెల్లడించారు. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరా మర్శించారు. వారికి అందుబాటులో ఉన్న అత్యుత్తమ చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. గాయాలపాలయిన వారు సత్వరమే కోలుకోవాలని నవీన్ ఆకాక్షించారు. ఒడిశా ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌జెనా, ఖుర్ధాకలెక్టర్ చంచల్ రాణా, ఆరోగ్యశాఖ కార్య దర్శి శాలిని పండిట్‌లు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితు లను పరామర్శిం చారు. మొత్తం 36 మంది రోగులను వివిధ ఆసుపత్రుల్లోచేర్పించారు. వీరిలో ఆరుగురిని చికిత్స అనంతరం డిశ్చార్జి చేసారు. ముగ్గురు చనిపోగా మరో 27 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు జెనా చెప్పారు. పూరిలోని తొమ్మిదిప్రైవేటు ఆసుపత్రుల్లో వీరిని చేర్పించారు.

ప్రభుత్వమే వీరికి అయ్యే చికిత్స ఖర్చు మొత్తం భరిస్తుందని ప్రధాన కార్యదర్శి చెప్పారు. బాణాసంచాను ఎలాంటి అనుమతులు లేకుండా పేల్చారని ఇందుకు సంబంధించి కఠినచర్యలు తప్పవని ప్రధాన కార్యదర్శి అన్నారు.

# ఆ భవనాలు మరికొన్నాళ్లు కొనసాగించండి

**తెలంగాణకు ఎపి సర్కార్ లేఖ**

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** విభజన చట్టం-2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసా గుతున్న హైదరాబాద్ జూన్ 2వ తేదీతో అది పూర్తవుతోంది. ఈ నేపధ్యంలో హైదరా బాద్‌లోని ఎపికి చెందిన భవనాలను స్వాధీనం చేసుకోవాలని టిజి ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఎపి సర్కార్ మాత్రం ఆ భవనాలను మరి కొన్నాళ్ల పాటు తమకే కొనసాగించాలని కోరుతోంది. ఈ మేరకు ఎపి నుండి ఇప్పటికే టిజికి లిచత పూర్వకంగా లేఖ వచ్చింది. అయితే దానిపై తెలంగాణ ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కాగా 2014 జూన్ 2వ తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేసింది. తదుపరి మిగిలిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాలన పూర్తిగా అక్కడకు తరలిన తర్వాత హైదరా బాద్‌లో ఆ రాష్ట్ర అవసరాల కోసం 10 భవనాలను విభజన కమిటీ కేటాయించింది. ప్రధానంగా లక్డీకపూల్‌లో పోలీసు విభాగానికి చెందిన సిఐడి కార్యాలయ భవనంతో పాటు, రాజ్‌భవన్ రోడ్‌లో ఉన్న లేక్ వ్యూ అతిధి గృహం, ఆదర్శ నగర్‌లోని హెర్మిటేజ్ కాంప్లెక్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అవసరాల కోసం కేటాయింపులు జరిపింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 31 మే, 2024








# వైభవంగా అప్పన్న స్వర్ణ పుష్పార్చన

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

అప్పన్న సన్నిధిలో గురువారం ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా స్వామి వారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన జరిపించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. గురువారం ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పానలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన అత్యతం వైభవంగా, సింహాచలం పుణ్య క్షేత్రంలో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళవాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జాము స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాత:కాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కళ్యాణ మండలంలో వేదికపై అధిష్టింప జేసే వేద మంత్రాలు నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# కరెంట్ పోతే..అంధకారమే

- రాజవొమ్మంగి మండలంలో సుమారు 60 గ్రామాలకు సరిగ్గా సరఫరా కాని విద్యుత్ - ఇప్పటికే ఒకటే ఫీడర్ గతి - లోవోల్టేజీతో పనిచేయని రక్షిత నీటి పథకాలు - పట్టించుకోని అధికారులు - టోల్‌ఫ్రీ 1912 ప్రచారంలో ఉదాసీనత - ఉక్కపోతతో సతమతమవుతున్న గిరిజనం



రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త

మండలంలో తరుచుగా విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగటంతో ఎండ తీవ్రత ఉక్కపోతతో గిరిజనం నానా ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రులు సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో చిన్నారులు, వృద్ధులు ప్రతి ఒక్కరూ నిద్ర లేకుండా రాత్రంగా గడుపుతున్నారు. రంపచోడవరం డివిజన్ కేంద్రం నుంచి రాజవొమ్మంగి మండలకేంద్రానికి 33/ 11 కె.వి.ద్వారా విద్యుత్ సరపరా రాజవొమ్మంగి సబ్‌స్టేషన్‌కు చేరుకుంటుంది. రాజవొమ్మంగి నుండి మూడు ఫీడర్‌ల్లో విద్యుత్ సరఫరా జరుగుతుంది. రాజవొమ్మంగి మండల కేంద్రం ఒక ఫీడర్, బడదనాంపల్లి పీడర్, జెడ్డంగి మూడో ఫీడర్‌ల్లో వినియోగదారులు విద్యుత్ సేవలు అందాలి. మండలంలో 10,834 మంది గృహ వినియోగదారులకు విద్యుత్ సేవలు అందాలి. రంపచోడవరం నుంచి విద్యుత్ వచ్చే 33/11 కె.వి.తో బాటు మండలంలో అన్ని విద్యుత్ - మిగతా 8లో

## పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి
- కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు శిక్షణ తరగతులు
- ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కిస్తాం



10లో

## అనకాపల్లి జిల్లాలో 101 వాహనాలు సీజ్

10లో

- ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు..
- పలు ప్రాంతాల్లో కార్డెన్ అండ్ సెర్చ్‌ల నిర్వహణ

## ఎస్కార్ట్‌ల సాయంతో పోస్టల్ బ్యాలెట్లు తరలించాలి

- స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున్



8లో

## మద్దిగరువు సంతలో ... మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

- మా జిల్లాకు రావద్దంటూ నినాదాలు.... పెద్దసంఖ్యలో పాల్గొన్న గిరిజనులు






10లో

## స్ట్రాంగ్ రూమ్‌ల చుట్టు పక్కల రెండు కి.మీ వరకు రెడ్ జోన్



- ఈ నిబంధన అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- అనకాపల్లి ఎస్పీ కెవి మురళీకృష్ణ
- డిజిపి ఉత్తర్వులు మేరకు ఈ నిర్ణయం

10లో

## కలెక్టర్ కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన



10లో

## పోలీసులను తప్పించుకోవాలనే ప్రయత్నంలో..

- బైకును ఢీకొన్న కారు ... వ్యక్తికి తీవ్ర గాయాలు



8లో

## కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు



విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

నైరుతి రుతు పవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఒక రోజు ముందుగా అంటే గురువారానికే అవి కేరళను తాకినట్టు ఐఎండి వెల్లడించింది. మరో రెండు, మూడు రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు వ్యాపించే అవకాశం ఉంది. ఈ నెల 31 లేదా వచ్చే నెల ఒకటో తేదీకల్లా రుతుపవనాలు రాయలసీమలోకి ప్రవేశించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని ఎక్కువ ప్రాంతాలు, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతాల్లో విస్తరించాయి. వీటి పురోగమనం ఆశాజనకంగా ఉండడంతో గురువారం లక్షద్వీప్‌లోని కొన్ని ప్రాంతాలు, కేరళ, మరికొన్ని భాగాలు నైరుతి, మధ్య బంగాళాఖాతం, ఈశాన్య బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లోకి విస్తరించే అవకాశం ఉంది. ఈ ఏడాది... వారం ముందుగానే రుతుపవనాలు పురోగమిస్తుండడంతో ఈ సీజన్‌లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. రుతుపవనాల పురోగమనం, రెమల్ తుపాన్ కారణంగా ప్రస్తుతం రోహిణి కార్తె ఉన్నా దాని ప్రభావం పెద్దగా తెలుగు రాష్ట్రాలపై పడలేదు. అయితే ఉష్ణోగ్రతలు పెరిగాయి. బుధవారం పలు చోట్ల 42 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం జిల్లా పోయిమలలో అత్యధికంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పల్నాడు జిల్లా చిరుమామిళ్లలో 42.5, గరికపాడులో 42 డిగ్రీలు, విజయవాడలో 39.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వచ్చే రెండు రోజులు కూడా వాతావరణం ఈ మాదిరిగానే ఉండవచ్చని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంధ్యాల, వైఎస్సార్, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోను అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థతెలిపింది. అదే సమయంలో 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని చోట్ల పిడుగులు కూడా సంభవిస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## జూన్ 12 లోగా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేసుకోవాలి

- డిటిసి రాజారత్నం - స్కూల్ బస్సుల యజమానులతో సమావేశం

10లో

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

- ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఒకరు ... కాలు జారిపడి ఓ యువతి .. గుర్తు తెలియని వాహనం ఢీ కొని మరొకరు..






8,10లో

# కరెంట్ పోతే... అంధకారమే

7వ పేజీ తరువాయి..

లైన్లపై చెట్టు కొమ్ములు వ్రేలాడకుండా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ప్రతీ ఏడాది జంగిల్ క్లియిరెన్స్ పనులు చేయడం జరుగుతుంది. వేలాడే విద్యుత్ వైర్లు, ఒరిగిన విద్యుత్ స్థంబాలు, స్థంబంతో బాటువైర్లపై ఉండే పిచ్చిపాదులు అన్నీ తొలగించి సరిచేయడానికి వినియోగదారులకు ముందుగా తెలిపి ఈపనులను చేసారు. కాని విద్యుత్ సరఫరాఎప్పుడు ఆగిపోతుందో తెలియడం లేదు. రాజవొమ్మంగి సబ్‌స్టేషన్ పరిధిలో రాజవొమ్మంగి పంచాయతీ మాత్రమే ఉంది. బడదనాంపల్లి పీడర్‌పైబడదనాంపల్లి, కొండపల్లి, శరబవరం పంచాయతీలకు విద్యుత్ సరఫరా అవుతుంది. జెడ్డంగి ఫీడర్‌పై 15 పంచాయతీలు పరిధిలో6వేలు మంది వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందాల్సి ఉంది. రాజవొమ్మంగి సబ్‌స్టేషన్ నుండి 150 కిలోమీటర్లు విస్తీర్ణంలో ఈజెడ్డంగి పీడర్ విస్తరించి ఉంది. తరుచుగా లోఓల్టేజీ సమస్య ఈపీడర్‌పై వస్తుంది. వేరొక సబ్‌స్టేషన్ అవసరమని ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే కొండప్రాంతంలో ఉండే గ్రామాలవారు బయపడుతూ జీవిస్తున్నారు. గతంలో కిరోసిన్ జిసిసి డిపోలు ద్వారా ఇవ్వడం జరిగేది. ఇప్పుడు ఆసౌకర్యం లేదు. జెడ్డంగి పీడర్‌పై విద్యుత్ సేవలకు అందుబాటులో ఉండే విద్యుత్ సిబ్బంది స్థానికంగా నివాసాలు ఉండటం లేదని తెలిసినా ఉన్నతస్థాయి అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమా నాలకు తావిస్తోంది. రాజవొమ్మంగి మండలంలో ఒకరోజుకు 120 యాంప్‌ల విద్యుత్ వినియోగం జరుగుతుందని ఏఇ చిన్నబాబు తెలిపారు. రాజవొమ్మంగి ఫీడర్‌లో 30 యాంప్‌లు, బడదనాంపల్లి పీడర్‌లో 10 యాంప్‌లు, జెడ్డంగి ఫీడర్‌లో 80 యాంప్‌లు వినియోగిస్తున్నట్లు వివరించారు. విద్యుత్ సమస్య ఏర్పడితే ఏఇ 9440812683కు తెలుపవచ్చునని అన్నారు. వేసవిలో కూడా ఎక్కువగా విద్యుత్ వాడకం ఎక్కువగా లేదని, విద్యుత్ లైన్లపై వచ్చే సమస్యలు అని అంతరాయానికి కారణమని ఏఇ అన్నారు. విద్యుత్ వినియోగదారులు తరుచుగా విద్యుత్ సమస్య ఏర్పడితే 1912 అనే టోల్ ప్రీ నెంబరుకి తెలియజేసే అవకాశం ఉంది. పిర్యాదుదారులు తమ విద్యుత్ మీటరు నెంబరు, ఆధార్‌కార్డు, గ్రామం, మండలం తెలిపితే సమస్యకు పరిష్కారం అయ్యే వెసులబాటు ఉంది.

# ఎస్కార్ట్‌ల సాయంతో పోస్టల్ బ్యాలెట్లు తరలించాలి

విశాఖపట్నం,మే 30 ప్రభాతవార్త:

పార్లమెంటు నియోజకవర్గ స్థానంలో పోలైన పోస్టల్ బ్యాలెట్లను జున్ 2 వ తేదీన పటిష్ట భద్రత నడుమ ఎస్కార్ట్‌ల సాయంతో మెయిన్ స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించాలని రెవెన్యూ, పోలీసు విభాగాల అది కారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఆదేశించారు. కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బిల్డింగ్‌లో భద్రపరిచిన బ్యాలెట్లను ఈ.ఈ.ఈ బ్లాక్ పరిధిలో ఏర్పాటు చేసిన పార్లమెంటు కౌంటింగ్ కేంద్రం సమీపంలోని మెయిన్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాల్సి ఉంటుందని ఆమేరకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎం,పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లను జాయింగ్ పోలీసు కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి గురువారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. అక్కడ భద్రతా పరిస్థితులను గమనించారు. స్ట్రాంగ్‌రూమ్లకు వేసిన సీళ్లను, అమర్చిన సీసీ టీవీలను పరిశీలించారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని ఆయా ఆర్వోలకు, ఏఆర్వోలకు సూచించారు.

**కౌంటింగ్ కేంద్రాల పరిశీలన ..**

జున్ 4 వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఏయూ పరిధిలో కౌంటింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు. లెక్కింపు ప్రక్రియకు అనుగుణంగా వేసిన టేబుళ్లను, కుర్చీలను, కేంద్రం చుట్టూరా వేసినమెస్‌లను పరిశీలించారు. ప్రక్రియ సజావు గా జరిగేలా తగిన ఏర్పాట్లు ప్రణాళికాయుతంగా చేసుకోవాలని ఆయానియోజకవర్గాల ఆర్వోలకు సూచించారు.

**మీడియా సెంటర్లో ఏర్పాట్ల పరిశీలన ...**

సార్వత్రిక ఎన్నికల ఫలితాల వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు అందించేందుకు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని నానో టెక్నాలజీ బిల్డింగ్లో ఏర్పాటు చేసిన మీడియా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లును గమనించిన ఆయన ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,పక్కా ఏర్పాట్లు చేయాలని డీఐపీఆర్వో ఎస్.వి.రమణకు సూచించారు. ఆర్వోల నుంచి సమాచారాన్ని డిస్‌ప్లే చేసేలా టీవీలను ,మానిటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మీడియా ప్రతినిధులను ఆయా కౌంటింగ్ కేంద్రాలకు బ్యాచ్‌ల వారీగా పోలీసుల సాయంతో తీసుకెళ్లాలని చెప్పారు. జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, ఆయా నియోజవర్గాల ఆర్వోలు, పోలీసు అధికారులున్నారు.

# పోలీసులను తప్పించుకోవాలనే ప్రయత్నంలో..

ఆరిలోవ, మే 30, ప్రభాతవార్త

ట్రాఫిక్ పోలీసులను తప్పించుకోవాలనే ఆలోచనతో ఓ వ్యక్తి అతివేగంతో రాంగ్ రూట్‌లో కారు నడుపుతూ బైకును ఢీకొన్న ఘటన గురువారం రాత్రి విశాఖ వేలీ రోడ్డులో చోటుచేసుకుంది. ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు పోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యార్ ఆదేశాలు మేరకు విశాఖ వేలీ స్కూల్ రోడ్డులో డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించిన కారు డ్రైవర్ క్రాంత్‌కుమార్ తప్పించుకోవాలనే ఉద్దేశంతో రాంగ్ రూట్‌లో అతి వేగంతో వెళ్తుండగా ఎదురుగా బైక్‌పై వస్తున్న బిగ్ బాస్కట్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్న గణపతి అనే వ్యక్తిని ఢీకొనడంతో అతని తలకి బలమైన గాయమైంది. దీంతో ఆ కారు డ్రైవరు క్రాంతికుమార్ కారును ఆపకుండా తప్పించుకోవాలనే ప్రయత్నం చేశాడు. పోలీసులు అతన్ని గాలించి చివరికి సాగర్‌నగర్ ప్రాంతంలో పట్టుకొని అదుపులో తీసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన గణపతిని దగ్గరలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తలకి బలమైన గాయం అవ్వడంతో చావు బతుకులతో ఆసుపత్రిలో గణపతి చికిత్స పొందుతున్నాడు. ప్రమాదానికి కారణమైన క్రాంతికుమార్‌ను పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

# గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు



యలమంచిలి, మే 30, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో లైబ్రరీ ఆనంద్ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ బండారు బంగారు శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగారు శెట్టి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి గ్రంథాలయానికి వచ్చి చదువుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సుమారు 40 మంది విద్యార్థులకు (రైటింగ్ పాడ్స్, పెన్స్ ప్యాకెట్స్) అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ ఆదారి పూరి జగన్నాథ్ ఉపాధ్యాయులు కే.దుర్గారావు, ఫిజికల్ డైరెక్టర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వై.అప్పారావు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెనూ తయారు చేయుటలో శిక్షణా కార్యక్రమం..



యలమంచిలి, మే 30, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో పనిచేయుచున్న ఎండిఎం భోజన నిర్వాహకులకు మెనూ తయారు చేయుటలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి వై.మీనాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూన్ నెల 12 నుండి నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు ఎండిఎం తయారు చేయుచున్న నిర్వాహకులకు కొత్త మెనూ ప్రకారం శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా కార్యాలయ సిబ్బంది ప్రసాద్ శేష్ కుమార్ ట్రైనింగ్ మాస్టర్ కే.శ్రీదేవి మండల కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నదొడ్డిగల్లు గ్రంథాలయంలో పాటల పోటీలు



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయం గురువారం గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు దేశభక్తి గేయాలు, భక్తి గీతాలు పాటల పోటీలు నిర్వహించారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించిందని జనార్ధన్ తెలిపారు. ఆటల పోటీలు చదరంగం, వ్యాస రచన, క్విజ్ చిత్రలేఖనం తదితర పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ముగింపు కార్యక్రమం జూన్ 7న బహుమతులు అందజేస్తామని జనార్ధన్ తెలిపారు. ఈ పాటల పోటీల్లో ప్రథమ స్థానం కట్టా హేమ, ద్వితీయ స్థానం, పండగట్ల లహరి, తృతీయ స్థానం గట్టెంపూజిత, గాలి రేష్మాంబిక గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఎ.రమణమ్మ, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి వైద్యం అందించాలంటే అనుమతులు తప్పనిసరి

## వైద్య అధికారి హరి ప్రవీణ్

గొలుగొండ, మే 30, ప్రభాతవార్త

ఆర్ఎంపీ వైద్యులు తమ వైద్య సేవలను కొనసాగించాలంటే జిల్లా డిఎం అండ్ హెచ్ఓ అధికారిని కలిసి అనుమతులు పొందాలని కృష్ణా దేవి పేట వైద్యాధికారి హరి ప్రవీణ్ అన్నారు. గత వారంలో అల్లూరి క్లినిక్‌ను సీజ్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే ఎప్పటికీ రెండు రోజుల క్రితం నుండి అనుమతి లేకుండా క్లినిక్ తెరవడంపై డాక్టర్ చర్యలు తీసుకున్నారు. ప్రతి ఆర్ఎంపీ వైద్యులు తమ అర్హతను జిల్లా అధికారులు ఎదుట చూపించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకే క్లినిక్ నిర్వహణకు తగిన అనుమతులు పొంది అనంతరం నిబంధనలు మేరకే వైద్యం అందించాలని డాక్టర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పరిధిలో ఉన్న ఏఆర్ఎంపి వైద్యుడైన అతిక్రమిస్తే తగుచర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు. అల్లూరి క్లినిక్‌ను మరల మూసేస్తునట్లు తెలిపారు. డిఎం అండ్ హెచ్ఓ వద్ద తప్పనిసరిగా తమ పొంది ఉన్న అర్హత ధృపత్రాలను సమర్పించి తదుపరి ఉత్తర్వులు క్లినికల్ నిర్వహణ ప్రాథమిక వైద్యంగా ఉండాలన్నారు.

# సీఐటీయూ 54వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం, మే 30, ప్రభాతవార్త

సీఐటీయూ 54వ ఆవిర్భవ వేడుకలు నర్సీపట్నంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణాబజారు సెంటర్లో ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటీయూ కన్వీనర్ టి.ఈశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ 1970లో కలకత్తాలో సిఐటియ అవిర్భవం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికల పక్షాన సిఐటియ పోరాడుతుందని చెప్పారు. ప్రభుత్వ రంగం పరిశ్రమలు మెదలు రోజువారీ దినసరి కార్మికల దైనందిన సమస్యలపై పని చేస్తుందని అన్నారు. కార్మికలను ఐక్యపరిచి సంఘాలు పెట్టించి వారి సమస్యలు పరిష్కారం కొరకు, హక్కుల సాధించడంలో అనునిత్యం సిఐటియూ పనిచేస్తుందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది కార్మిక నాయకులు అమరులయ్యారన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలను, రాజ్యాంగ హక్కుల పైన జరుగుతున్న దాడులను ఎదుర్కోవటానికి సీఐటీయ కారికులను ఐక్యపరిచి పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం సంఘం నాయకులు ఎం.రమణ, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# పల్సర్ బైక్ రమణతో పాటు కళాకారులకు సత్కారం



గాజువాక, మే 30, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం గ్రామ దేవతలు శ్రీశ్రీ పైడిమాంబ, శ్రీశ్రీ దుర్గమాంబ పండుగ మహోత్సవం మంగళవారం నుంచి గురువారం వరకు గ్రామ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాలు రైడర్స్ ఆధ్వర్యంలో జరిగిన డాన్స్ బేబీ డాన్స్ అందరినీ ఆకట్టుకుంది. శ్రీనగర్ చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్ రమేశ్ మాస్టర్, ప్రఖ్యాంత గాంచిన పల్సర్ బైక్ పాట గాయకుడు పల్సర్ బైక్ రమణ, డాన్స్ మాస్టర్ బాలు తదితరులను కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు కుటుంబ సభ్యులు ఇంటికి ఆహ్వానించి సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జ్యోతి సాహితి చిరు తదితరులు పాల్గొన్నారు.

# సిసిహెచ్‌లకు మెనుపై అవగాహన సదస్సు



అరకులోయ, మే 30, ప్రభాతవార్త

మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కుక్ కం హెల్పర్స్ (సిసిహెచ్) అరకులోయ సిఏహెచ్ స్కూల్లో మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను గురువారం నిర్వహించారు. పీఎం పోషణ్ పథకంలో భాగంగా జిల్లా మిడ్ డే మీల్స్ ఏడి అప్పలనాయుడు, కో-ఆర్డినేటర్ వెంకటరమణల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా మండలంలోని 160 మంది మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు అవగాహన పరుస్తూ వారికి కుకింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారి వంటకాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల విద్యాశాఖ అధికారులు భారతి రత్నం, మోహన్ రావు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి విరాళం



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని బండారు పేటలో నిర్మిస్తున్న శ్రీరాముని ఆలయ నిర్మాణానికి కాకినాడకు చెందిన మీసాల జోగారావు ఇరువురు కుమార్తెలు కలసి రూ.46 వేల ఆలయ నిర్మాణ కమిటీకి గురువారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన వారిని కుటుంబ సభ్యులను నిర్మాణ కమిటీ అభినందించారు.

# ఆర్టీసి బస్సు ఢీ కొట్టి వ్యక్తి మృతి

ఎస్.రాయవరం, మే 30, ప్రభాతవార్త

విశాఖ నుండి కాకినాడ వెళుతున్న సూపర్ లగ్జరీ ఆర్టీసి బస్ ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందినట్లు హైవే ట్రాఫిక్ ఎస్ఐ కూడ దేవన్న తెలిపారు. గురువారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో యలమంచిలి నుండి అడ్డురోడ్డు వైపు వస్తున్న టివిఎస్ ఛాంఫ్ వాహనదారుడ్ని, అదేమార్గంలో వస్తున్న కాకినాడ నాన్ స్టాప్ బస్సు ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన జుమాల రాంబాబు(45)తల రోడ్డుకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. సమాచారం తెలుసుకున్న తాము ఘటనాస్థలికి చేరుకుని, మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బంధువులిచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



నక్కపల్లి, మే 30,ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా తుని మండలం కొలిమేరు గ్రామానికి చెందిన పాలెపు మారేష్ బుధవారం రాత్రి మండలంలోని డిఎల్ పురంలో గ్రామ దేవత పండగ సందర్భంగా కుటుంబంతో కలిసి వచ్చాడు. పండుగ అనంతరం గురువారం మధ్యాహ్నం తిరిగి కొలిమేరు వెళ్లేందుకు బైక్‌పై ప్రయాణం చేస్తుండగా నక్కపల్లి నుంచి తుని వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సోదరుడు పాలెపు పద్మారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతీ ఒక్కరు సంయమనం పాటించాలి

## ఎటువంటి కార్యక్రమాలకు అనుమతి లేదు -144 సెక్షన్ అమలులో ఉంది : సీఐ అంబటి విజయకుమార్

నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త



మండలంలో ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదని నక్కపల్లి సిఐ అంబటి విజయకుమార్ సూచించారు. గురువారం సాయంత్రం మండలంలోని రమణయ్యపేట రేబాక గ్రామస్తులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా జూన్ 04న ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున జనం గూమిగూడి ఉండటం గ్రామాల్లో కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించడం నిషిద్ధమని పార్టీల పేర్లు చెప్పి ఏమైనా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికి జూన్ 6వ తేదీ వరకు 144సెక్షన్ అమలులో ఉంటుంది కాబట్టి ప్రతీ ఒక్కరు సంయమనం పాటించాలని ఎవరైనా మితిమీరి ప్రవర్తిస్తే అరెస్ట్ చేసి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రమేష్ తోపాటు గ్రామస్తులు ఉన్నారు.

# సీఎం రమేష్‌ను కలిసిన తోట నగేష్

నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త



అనకాపల్లి బీజేపీ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన సీఎం రమేష్‌ను హైదరాబాదులోని తన నివాసంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ మర్యాద పూర్వ కంగా గురువారం కలిశారు. సీఎం రమేష్‌ను కలిసిన సంద ర్భంగా పలు విషయాలు అన కాపల్లి పార్లమెంటుకు సంబం ధించిన అనకాపల్లి పార్లమెం టుకు సంబంధించిన రాజ కీయ విశ్లేషణ తదితర అం శాలపై చర్చించారు. ముందు గా సీఎం రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కూనవరం ఎస్ఎన్‌సియులో ఆరు నెలలకే బిడ్డ జననం..!

## జన్మించిన బిడ్డకు రెండు నెలలపాటు అరుదైన వైద్యం - క్షేమంగా తల్లి ఒడికి చేరిన బిడ్డ - ఆసుపత్రి వైద్యులను అభినందించిన ఉన్నతాధికారులు

కూనవరం, మే 30, ప్రభాతవార్త



పుట్టిన బిడ్డ ప్రాణాపాయ స్థితిలో ఉండగా రెండు నెలల పాటు ఆ బిడ్డకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం చేసి తల్లి ఒడికి చేర్చిన ఘటన ఇది. అల్లూరి జిల్లా కూనవరం ఎస్ఎన్‌సియు వైద్యుల పనితీరు వల్ల ఇది సాధ్యపడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.. మండలంలోని కోతులగుట్ట వద్ద నున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నవజాత శిశు కేంద్రంలో గత నెల 9వ తేదీన విఆర్‌పురం మండలం బూరుగువాడ గ్రామానికి చెందిన కనుముల రాములమ్మ 6 నెలల గర్భిణి . పురిటి నొప్పులతో భాదపడుతూ ఆసుపత్రికి రావడం జరిగింది. వచ్చిన అనంతరం మగబిడ్డను ప్రసవించింది. 9 నెలల పాటు తల్లి కడుపులో ఉండాల్సిన శిశువు 6 నెలలకే జన్మించడంతో బిడ్డ బరువు కేవలం 1 కిలో మాత్రమే ఉంది. వెంటనే సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు మరియు ఎస్ఎన్‌సియు వైద్య సిబ్బంది ఆ బిడ్డ ప్రాణాపాయ స్థితిలో ఉండటం గమనించడం జరిగింది. తల్లి గర్భంలో పూర్తి అవయవాలు, ఎదుగుదల పూర్తిగా లేదని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లాంటి పట్టణానికి తరలించాలని తల్లిదండ్రులకు తెలపడం జరిగింది. తల్లిదండ్రులు రెక్కాడితే గాని డొక్కాడని దీనస్థితిలో ఉండటం వారు ఇతర పట్టణానికి తరలించే ఆర్థిక స్తోమత లేదని తెలపడం జరిగింది. అయితే ఇక్కడి వైద్యం అందించేందుకు ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణ సుమారు 50 రోజుల వరకు శిశువుకు వైద్యాన్ని అందించారు. 50 రోజులు అనంతరం శిశువు బరువు కిలో నుండి రెండు కిలోల వరకు బరువు పెరిగేలా వైద్య సేవలను అందజేశారు. బిడ్డ పరిస్థితి పూర్తిగా మెరుగుపడటంతో గురువారం రోజున వైద్యుల పర్యవేక్షణలో బిడ్డను తల్లికి అప్పగించి ఇంటికి డిశ్చార్జి చేయడం జరిగింది. గత 50 రోజులుగా బిడ్డకు ఎన్ఎస్‌సియు ద్వారా అందుతున్న సేవలను పర్యవేక్షించడానికి ఐటిడిఏ నోడల్ అధికారి డాక్టర్ రమేష్‌బాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్ల య్యను సందర్శించడం జరిగింది. ఎస్ఎన్‌సియు ద్వారా అందించిన సేవలను అధికారులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ పి.శ్వేత, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ శేషారెడ్డి, పిడియాట్రిషన్ డాక్టర్ కార్తీక్, డాక్టర్ సుభాష్, డాక్టర్ వివేక్ నాయక్, డాక్టర్ తేజ, ఎస్ఎన్‌సియు హెడ్‌నర్సు బి.బొజ్జి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కుట్రలుచేసినా..కుతంత్రాలుపన్నినా..వైసిపిదేగెలుపు

## పాడేరు జెసిఎస్ బిసి ఇన్‌ఛార్జి పొట్టికపోతురాజు



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త

కూటమిపేరుతో ప్రతిపక్షాలన్నీ కలిసి ఎన్నికుట్రలుచేసినా, ఎన్నికుతంత్రాలు పన్నినా ప్రజలు మాత్రం సంక్షేమం,అభివృద్ధి అందిస్తున్న జగన్‌వైపే నిలిచారని, జరిగిన ఎన్నికల పోలింగ్‌సరళినిబట్టి వ్యక్తమవుతోందని, రాష్ట్రంలోనూ, పాడేరులోనూ వైసిపిగెలుపు తథ్యమని జెసిఎస్ బిసి ఇన్‌ఛార్జి పొట్టికపోతు రాజు ధీమావ్యక్త ంచేసారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-రాష్ట్రాన్ని 14ఏళ్లపాటు పాలించిన చంద్రబాబు చేయలేని అభివృద్ధిని, ఇవ్వని సంక్షేమాన్ని కేవలం అయిదేళ్లలో సిఎంజగన్ చేసి చూపించారన్నారు. అందరూ కలిసి ఎదురొచ్చిన సిఎంజగన్ మాత్రం తనకున్న ప్రజాబలంతో ఎన్నికల్లో ఒంటరిగా పోరాడాడన్నారు. సౌమ్యుడుగానూ, స్నేహశీలిగానూ పేరొందిన విశ్వేశ్వర్రాజు పాడేరులో గెలవడం తథ్యమన్నారు. కేవలం ప్రతిపక్షాలు మేకపోతుగాంభీర్యాన్ని ప్రదర్శించినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. జూన్4న ప్రతిపక్షాల బండారం బయటపడుతుందని ఆయన ఎద్దేవా చేసారు.

# బహుళవైకల్య పిల్లల వివరాలను అందించాలి

## కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త

బహుళవైకల్యంగల పిల్లల వివరాలను స్థానిక అంగన్వాడికార్యకర్తలు సంభంధిత ఐసిడిఎస్ సూపర్‌వైజర్లకు తెలియజేయాలని కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి గురువారం ఒకప్రకటనలో కోరారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, అంకవైకల్యం, బుద్ధిమాంద్యం, చెవిటి, అంధత్వం, ప్రసంగం, మరియు భాషావైకల్యం, కుష్టువ్యాధి, తక్కువదృష్టి, దృష్టిలోపం, బేధోవైకల్యం తదితర బహుళవైకల్యం పిల్లలు ఏఏ అంగన్వాడికేంద్రాల పరిధిలో, ఎంతమంది ఉన్నారనే వివరాలను సూపవైజర్లకు అందజేస్తే, వారు ఆన్‌లైన్‌లో నమోదుచేయడం జరుగుతుందన్నారు. దీనితో వారికి ప్రత్యేకబడ్జెట్‌లేదా ప్రత్యేకసహాయం అందుతుందని సిడిపిఓ విజయకుమారి వివరించారు.

# జూన్ 18న అడవివరం గ్రామదేవత పైడితల్లి అమ్మవారు పండుగ

సింహాచలం మే29 ప్రభాతవార్త



98వార్డు అడవివరం గ్రామ దేవతలు వార్షిక పండుగ తేదిలు ఖరారు అయ్యాయి. ఎవరాహ్ లక్ష్మినృసింహస్వామివారి సోదరి ఏడుగ్రామాల ఆరాధ్య దేవత శ్రీపైడితల్లి అమ్మవారు వార్షిక పండుగను జూన్ 18న చేయటకు గురువారం దేవస్థానం నిర్వహించిన గ్రామసభ అమోదం మేరకు అమ్మవార్ల పూజరు లు వంశీయులు లండ.వెంకటరమణ ,ప్రకటించారు. జూన్ 8న గ్రామ పోలిమేర దేవత శ్రీ మరి డమ్మ పండుగ చాటింపు ,9వ తేది ఆదివారము పండుగ జరిపించునున్నారు. అమ్మవారి పండుగ అనంతరం ఆ రోజు సాయంత్రం పైడితల్లిమ్మవారి పండుగ చాటింపు వేయాలని నిర్ణయించారు.10న పైడితల్లిమ్మ దేవర తెచ్చుట జూన్11 ముత్యాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం ,17న తోలిఏల్లు ఉత్సవం, 18న పైడితల్లి అమ్మవారు పండుగ మహోత్సవము జూన్25న మారువారము పండుగ జరిపిస్తారు.

**లండ వంశీయులనే ఆలయ పూజారులుగా నియమించాలి -విశ్వహిందూపరిషత్‌వినతి పత్రం**

గ్రామ దేవతల ఆలయంలో నిత్యపూజలు చేసేందుకు పూజారులు వంశీయులనే నియమించాలి అని విశ్వహిందూపరిషత్ ప్రతినిధులు పూడిపెద్ద.శర్మ, రవీంద్ర వినతి పత్రం అందజేశారు. గ్రామదేవతల ఆలయాలో బ్రహ్మణులు పూజలు చేసే సంప్రదాయం లేదని చెబుతూ ఇందుకు రాష్ట్రంలో పలు గ్రామదేవతలు ఆలయాల్లో కోనసాగుతున్న ఆచారాన్ని సభదృష్టికి తీసుకోని వెళ్ళారు. ఔటసోర్సింగ్ విధానంలోనైనా పూజారలను నియామకం చేయాలని పెద్దలు కోరారు.పూరటాలమ్మ విగ్రహం ధ్వంసం చేయడం వెంటనేఆ విగ్రహంకి మరమ్మత్తులు చేసిన విషయాన్ని గ్రామస్థులుకి తెలియకుండా దేవస్థానం దాచిపెట్టడాన్ని పెద్దలు నిలదీశారు. గ్రామపెద్దలు లెవదీసిన అంశాలకు, అభ్యంతరాలకు ఏ.ఈ.,ఓ పాలూరి నర్సింగరావు, సమాధానం ఇచ్చారు. పూరటాలమ్మ విగ్రహం సంప్రదాయ ప్రకారంసంప్రోక్షణ చేసి ,పూజ కార్యక్రమాలు నిర్వహించాలి అని స్పష్టం చేశారు. ఆలయాల్లో పూజారులు వంశీయులనే నియమించాలి అని తమకు ఎటువంటి వినతలు రాలేదని చెప్పారు. ఈ విషయం పై ఈఓ దృష్టికి తీసుకోని వెళ్ళతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్ర.వరహానరసింహం, కర్రి.అప్పలస్వామి, కోలుసు.ఈశ్వరరావు, లంక.సత్తిబాబు, సతివాడ.శంకరరావు, లండ.శ్రీను, పూజారుల లండ వెంకటరమణ, లండ.శ్రీనువాసురావు తదితరులు పాల్గోన్నారు.

# మలేరియా డెంగ్యూ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలి

## యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త



మలేరియా డెంగ్యూ టైపాయిడ్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆదేశాలు తో అత్యవసర వైద్య సమావేశాన్ని మండలపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా పిహెచ్‌సి డా.సుష్మ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే ఎంపిక చేసిన గ్రామాల్లో దోమల మందు పిచికారి పూర్తి అయ్యిందన్నారు. ప్రతీ ఇంటి పరిసరాల్లో దోమలు పెరుగుటకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టేలా ప్రజలకు అవగాహన మరింత కల్పిద్దామన్నారు. క్షయ వ్యాధి బారిన పడకుండా ముందస్తుగా వేస్తున్న వ్యాక్సిన్ కార్యక్రమం పై లాగరాయి పిహెచ్‌సి డా.కె.ఉషశ్రీ వివరించారు. ప్రతీ ఒక్కరూ కాచిచల్చిన నీరు త్రాగాలని, దోమతెరలు వినియోగించాలని అప్పుడే వ్యాధులు దరిచేరవని జెడ్డంగి డా.యామిని ప్రియ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వర రావు, పిహెచ్‌సిల డా.సుష్మ, డా.కె.ఉషశ్రీ, డా.యామినిప్రియ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బీపీల్లి ప్రసాద్, టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి, సిహెచ్ఓలు దైవకృపారావులు, పద్మావతి, హెల్త్‌సూపర్‌వైజర్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమాచారశాఖకే ఆణిముత్యం సాయిబాబా

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త:



ప్రజా సంబందాలు నిర్వహణలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వితీయమైన పాత్ర పోషిస్తుండగా ఆ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సాయిబాబా ఆ శాఖకు ఆణిముత్యంగా వెలుగొందారు. ప్రజా, పత్రిక సంబంధాలు నిర్వహణలో అసమాన ప్రతిభా పాటవాలు కనబరిచారు వృత్తిని దైవంగా నమ్ముకొని ఉన్నతాదికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ సమాచార పౌర సంభాందాల శాఖకు వన్నె తెచ్చారు. విశాఖ జిల్లాలో సుదీర్ఘకాలం పనిచేసిన దశమం తరావు సాయిబాబా ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో డివిజినల్ పీఆర్ఓగా పనిచేస్తున్నారు. నిత్యం మీడియాతో తలెత్తే సమస్యలను సునాయాసంగా పరిష్కరించడంలో దిట్టగా పేరొ ందారు. సమాచార శాఖ ఉన్నతాధికారులకే సాధ్యం కానిది సాయిబాబా చూసి చూపేవారు మంచికి మానవత్వానికి మారు పేరుగా నిలిచారు. ఏ మాత్రం భేషజాలకు ఉత్తమమైన సలహాలు అందిస్తూ వారి అభిమానాన్ని విశేషంగా చూరగొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో సాయిబాబాకు ఉన్న పేరు సమాచార శాఖలో మరొకరికి లేదనే చెప్పాలి అంతటి సుగుణ గుణాలు కలిగిన సాయిబాబా మీడియాలో ఒకరిగా మంచి పేరు తుచ్చుకున్నారు. అసాద్యాలను సుసాధ్యాలు చేస్తూ ప్రభుత్వం ఉన్నా ఆయా కార్యక్రమాలకు ఎనలేని ప్రచారం తెచ్చేవారు అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఆయా కార్యక్రమాలు జనబాహుల్యంలోకి తీసుకెళ్లేలా కృషిచేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందారు అంతటి ప్రతిభాశాలి సాయిబాబా ఈనెల 31వ తేదీన పదవీవిరమణ చేస్తున్నారు. దశమంతరావు సాయిబాబా అనకాపల్లి జిల్లాలో డివిజన్ల్ పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్నారు. 1962మే మే 20న రాజమండ్రిలో జన్మించారు తల్లిదండ్రులు ఆదినారాయణ కామేశ్వరిలు స్వ ఉరగామం మాడుగుల 7వ తరగతివరకు ఆర్‌సిఎం యూపీ స్కూల్ మాడుగుల 10వ తరగతి వరక జడ్పీ హైస్కూల్ మాడుగల ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ చోడవరం డిగ్రీ ఏఎంఏఎల్ కళాశాల అనకాపల్లిలో చదివారు 1986లొ డివిజనల్ పౌర సంబంధాల అధికారి పాడేరు కార్యాలయ ంలో టైపిస్టుగా సర్వీసులో జాయిన్ ఆయ్యారు. 2007లో డివిజనల్ పౌర సంబందాల అధికారిగా నర్సీపట్నంలో చేరారు. 2009 డివిజినల్ పౌర సంబందాల అధికారిగా నర్సీపట్నంలో 2013డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా, 2019లో డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా విశాఖలో 2022 డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో చేరారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందులకు గాను వివిధ హోదాలలో మంత్రులు జిల్లా కలెక్టర్లచే ప్రశంసా పత్రాలు పొందారు. కృష్ణ గోదావరి పుష్కరాల సమయంలో విశేష సేవలు అందించినందుకు గాను ఏపీ ప్రభుత్వం వారి నుంచి ప్రశంసా పత్రములు అందుకున్నారు. 2021 లో వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ నుంచి ప్రతిభ పురస్కారం అందుకున్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉత్తమ పౌరసంబంధాల అధికారిగా ఆవార్డు పొందారు.

# విశాఖ జిల్లా అఖిల గాండ్ల తెలికల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త




విశాఖ జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నగరంలో డాబాగార్డెన్స్ ని ఒకఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ దాడి సత్యనారాయణ ఆధ్వ ర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి హాజరైన సుమారు800మంది కుల సంఘాల నేతలు హాజరయ్యారు హాజరైన సభ్యుల సమక్షంలో జిల్లా సంఘం నూతన కార్యవర్గం, ట్రస్ట్ బోర్డు కమిటీ ఎన్నిక జరిగినది ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ దాడి సత్యనారాయణని ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా డా. పెబ్బిలి రవికుమార్‌ని ఎన్నికయ్యారు. సంఘం కన్వీనర్‌గా కన్వీనర్‌గా జిల్లా సంఘం వ్యవస్థాపకులు ఎన్నేటి తాతారావుని ప్రధాన కార్యదర్శిలుగా చిత్రాడ అప్పారావు పేరూరు గణేష్‌లను కోశాధికారిగా ఎన్నేటి సన్యాసిరావుని లీగల్ సెల్ అధ్యక్షులుగా తెలుకల శ్రీనివాసరావుని ఎన్నికయ్యారు మహిళా కమిటీని జిల్లా సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎన్నేటి వెంకటరమణ ప్రకటించగా హాజరైన సభ్యుల హర్షద్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులుగా డా. దాడి సత్యనారాయణని ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా డా.పెబ్బిలి రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంఘం పురోభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఎటువంటి సమస్యల పరిష్కారానికి కుల బందువుల సంక్షేమానికి శక్తివంచనే లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా సభ్యులకు హామీ ఇచ్చారు.

# తూర్పులో మళ్లీ వెలగపూడిదే గెలుపు

## ఫలించనున్న నిర్మాత కంచర్ల కృషి

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త



రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక మైన తూర్పు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు ముచ్చటగా మూడు సార్లు గెలవడం తెలి సిందే ఆయన గెలుపు నల్లేరు మీద నడక చందంగా వుందంటే అతిశయోక్తి కాదు. ఆయన మరోసారి విజయం సాధించి తూర్పు నియోజకవర్గం టీడీపీ కంచుకోట అని మరోసారి నిరూపించ బోతున్నారు. ముఖ్యంగా ప్రముఖ నిర్మాత ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్చుతరావు వంటి కీలక నేతలు వున్న కారణంగా వెలగపూడి మరోసారి ఇక్కడ విజయకేతనం ఎగురవేస్తారు. వైసీపీ తూర్పులో అక్కరమాని విజయనిర్మల స్థానంలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ నియోజకవర్గం సమన్వయకర్తగా నియామకం చేసినప్పుడు వెలగపూడి కొంత కంగారుపడిన మాట వాస్తవమే కాని ఇటు ఎంవివి అటు వైసీపీ అధిస్థాన వర్గం వైఖరితో విసిగిపోయారు. ఎన్నికల సమయంలో తూర్పు నియోజక వర్గంలో కంచర్ల అచ్యుతరావు ఎక్కడికి వెళ్లినా జై కంచర్ల జై జై కంచర్ల అంటూ యమువత పెద్ద ఎత్తున నినాదాలు చేయడం టీడీపీ మెజార్టీ మెజార్టీ బాగా పెరిగేలా చేసిందని జూన్ 4ఫలితాలు చాటి బెబుతాయి అని అన్నారు. ఫలితం కంచర్ల వంటి నేతలను వదులుకోవడం వల్ల వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది అని పశ్చాతాపం పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని పలువురు గుర్తు చేస్తున్నారు.హీరో బాలకృష్ణ ఎన్నికల ప్రచారం కోసం వచ్చినప్పుడు టీడీపీ నేత కంచర్ల అచ్యుతరావు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొనడం తెలిసిందే.

# మాఫియా మెడలువంచే డర్టీ ఫెలో

## హీరో శాంతి చంద్ర - విశాఖలో చిత్ర యూనిట్ సందడి

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త



డర్టీ ఫెలో సినిమా యూనిట్ గురువారం విశాఖలో సందడి చేసింది. జీ భద్రకాళి సమర్పణలో రాజ్ ఇండి యా ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదల అయ్యి విజయవంతంగా ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో శాంతి చంద్ర ఇతర నటులు సిమిరిధి బటీజ, నితేష్ రంగ్వాలా దీపికా సింగ్ పొట్టిమూర్తి, గురువారం మద్దిలపాలెం సిఎంఆర్ సెంట్రల్‌లో జరిగిన మీట్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా హీరో మాట్లాడుతూ చిత్ర ప్రమోషన్ కోసం విశాఖ వచ్చాం డర్టీ ఫెలో బ్రాండ్ చేశాను అని చిత్ర డైలాగ్ చెప్పారు. విశాఖ నుంచి ఒక యాక్షన్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ సినిమా తీశాం అన్నారు. తరువాత టోర్ అన్న సినిమా చేస్తున్నాను అన్నారు. దర్శకుడు ఆడారీ మూర్తి సాయి మాట్లాడుతూ చిత్రం టైటిల్‌కి హీరో పూర్తి న్యాయం చేసారు. హీరోయిన్ సిమ్రిత మాట్లాడుతూ శాంతి చంద్రరియల్ లైఫ్ హీరో అని కొనియాడారు. హీరోయిన్ దీపికా సింగ్ మాట్లాడుతూ ఈ సినిమాలో నటించడం మంచి అనుభూతి కలిగింది అన్నారు. చిత్ర నటుడు కుమరం మాట్లాడుతూ నా హీరో పెద్ద లోడు అని చమత్కరించారు. గత 15ఏళ్లుగా హీరోతో అనుబంధం వుంది అన్నారు. టాలివుడ్ దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ శాంతి చంద్ర పర్సనాలిటికి ఈ సినిమా సరిగ్గా సరిపోయింది అని ప్రశ్నించారు. వ్యాపారవేత్త పడాల శేఖర్ మాట్లాడుతూ డర్టీ ఫెలో సినిమా చాలా బాగుంది అని పేర్కొన్నారు. బీ, సి సెంటర్స్‌లో సినిమా బాగా ఆడుతుందన్నారు. నటి పూజా విశ్వేశ్వర్ మాట్లాడుతూ ఈ సినిమాలో దుర్గ పాత్రలో నటించాను అన్నారు.

# నేడు జోన్ 2, 3 లోని పలుప్రాంతాల్లో తాగునీటికి అంతరాయం

## జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్ రవి

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ తాగునీటి విభాగం నగర పరిధిలోని టీఎస్సార్ ప్రాంగణంలోని కొమ్మాది పంపుహౌస్‌కు సంబంధించి పంపుసెటుట మరమ్మత్తులు కారణంగా జోన్ 2, 3లలో పలు ప్రాంతాలకు మే 30న తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షఖ ఇంజనీరు కె వి ఎన్ రవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రెండవ జోన్ పరిధిలోని చినగదిలి పెదగదిలి సూర్యతేజ నగర్, గాంధీనగర్ బాలాజీ నగర్ ఆదర్శనగర్, హనుమంతవాక, 10వ వార్డు సంబందించి అన్ని ప్రాంతాలకు అలాగే 3వ జోన్ పరిధిలో చిన్న వాల్తేరు ఆదర్శనగర్ ఎంవిపి సెక్టర్ 8, 11మొదలగు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని పర్యవేక్షఖ ఇంజనీరు తెలియజేశారు. కావున ప్రజలకు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ తరపున కోరుచున్నామని అత్యవసరం అయిన ప్రదేశాలలో నీటిట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## డిసిపి-1 లక్ష్మీనారాయణ హెచ్చరిక

ఆనందపురం, మే 30, ప్రభాతవార్త



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ-1 లక్ష్మీనారాయణ చెప్పారు. మండలంలోని 26పంచాయితీల ప్రజా ప్రతినిధులు నాయకులతో గురువారం గంభీరం ఐఐఎం హాలులో శాంతి భద్రతల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఇంకా అమలులో ఉందని 144సెక్షన్ అమలులో ఉందని ప్రజలు గమనించాలన్నారు. ఫలితాలు వెలువదిన సందర్భంగా ర్యాలీలు తీయడం బాణాసంచా కాల్చడం వంటి వాటిని నిషేధించమన్నారు. అల్లర్లకు పాల్పడినా ఒకరిపై ఒకరు కించపరుచుకున్నట్లు కార్యక్రమాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా చెప్పారు. గ్రామాలలో శాంతియుత వాతావరణ నెలకొనడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ లా అండ్ అర్డర్ ఏసీపీ బి సునీల్, ఆనందపురం సిఐ టి వి తిరుపతిరావు, ఎస్ఐలు సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నటశేఖర కృష్ణ గీతాలు

జగదాంబ, మే30,ప్రభాతవార్త



సూపర్‌స్టార్ కృషజయంతి సందర్భంగా పల్లవి మ్యూజిక్ సినీ సాంస్కృతిక సినీ సంగీత సంస్థ గురువారం సాయంత్రం సీతంపేట విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన కృష్ణ సినీ సంగీత విభావరి శ్రోతల్ని ఎంతగానో ఆకట్టుకుంది. బి.ఫణిభూషణ్ పాడిన తెలుగువీర లేవరా, పల్లాబాబ్జి, పావని పాడిన దోరవయసు చిన్నది, ఆంజనేయ రెడ్డి, అంబికా పాడిన ఈ గాలిలో ఎక్కడో అలికిడి, వెంకటేష్ మాస్టారు, స్వరూప పాడిన ఎక్కడో చూసిన జ్ఞాపకం, వీరేంద్ర, భాగ్యలక్ష్మి పాడిన నమస్తే సుస్వాగతం తదితరులు హుషారైన గీతాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు.

# ఈవీ చార్జింగ్ నెటవర్క్ మెరుగునకు కృషి

ఆరిలోవ, మే 30, ప్రభాతవార్త

ఈవీ చార్జింగ్ చార్జింగ్ నెట్‌వర్క్‌ను మెరుగుపరచడానికి ఎంజీ ఇండియా, హెచ్పీసీఎల్ భాగస్వామ్యం అయిందని ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిక్ సంచారానికి విజయవంతంగా వపరివర్తన చెందడానికి కీలకం దృడమైన ఈవీ పర్యావరణ వ్యవస్థ ఉండాలని ఈ వీ రంగంలో మందస్తు చర్యగా ఎంజీ శక్తివంతమైన ఈవీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో మందుందన బ్యాటరీ రీసైక్లింగ్ అండ్ ఎలక్ట్రిక్ వాహనాల పూర్తి సుస్థిరత కోసం బ్యాటరీ రెండవ జీవిత కాల పరిష్కారాలను అధనంగా మా పర్యావరణ వంయవస్థభాగాస్వాములతో పాటు ఈవీ ఛార్జింగ్ స్పేషన్స్ విస్రృతమైన నెట్‌వర్క్‌ను తయారు చేయడానికి పనిచేస్తున్నామన్నారు.

# ఐఎన్ఎస్‌ను సందర్శించిన వైస్‌అడ్మిరల్

విశాఖపట్నం,మే 29 ప్రభాతవార్త



వైస్ అడ్మ సంజయ్ జె.సింగ్ ఫ్లాగ్ అధికారి కమాండింగ్ -ఇన్-చీఫ్, వెస్టర్న్ నేవల్ కమాండ్ జరిన్‌సింగ్ ప్రెసిడెంట్ నేవల్ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ అసోసియేషన్ (వెస్టర్న్ రీజియన్)తో కలిసి ఈనెల 28 నుండి 30 వరకు తూర్పు నౌకాదళ కమాండ్‌ను సందర్శించారు. ఆయన పర్యటనలో, ఫ్లాగ్ అధికారి ఈస్టర్న్ నావిల్ కమాండ్, ఫ్లాగ్ అధికారి కమాండింగ్ ఇన్-చీఫ్-వైస్, అడ్మ రాజేష్ పెంధార్క ర్‌తో సంభాషించారు. కమాండ్ పురోగతిలో ఉన్న వివిధ కార్యాచరణ కార్యకలాపాలు కొనసాగుతున్న ప్రాజెక్టులపై సమగ్ర వివరణను అందించారు. విశాఖ నావల్ డాక్‌యార్ మెటీరియల్ ఆర్గనైజేషన్ ,ఐఎన్ఎస్ ఎక్సిలా, ఐఎన్ఎస్ విశ్వకర్మ వద్ద ఉన్న సబ్‌మెరైన్ డ్యామేజ్‌కంట్రోల్ ఫైర్ ఫైటింగ్ ఫెసిలిటీ (రక్షన్) వంటి అనేక ప్రదేశాలను కూడా సందర్శించారు.

# నేడు మరెంత ఎండ ప్రభావం

## విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్

విశాఖపట్నం,మే 30 ప్రభాతవార్త



రాష్ట్రంలో శుక్రవారం ఎండ ప్రభావం చూప నున్నట్లు విపత్తుల సంస్థ ఎండి.రోణంకి కూర్మనాథ్ తెలిపారు. పలు మండలంలో తీవ్రవగాల్పులు, 145 మండలాల్లో వడగా ల్పులు వీచే అవకాశం ఉందని, ఎల్లుండి 31 మండలాల్లో వీచే అవకాశం ఉంద న్నారు.

**వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు(145)..**

విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి 3, ఏలూరు 2,కృష్ణా 4, ఎన్టీఆర్ 13, గుంటూరు 17, బాపట్ల 14, పల్నాడు 28, ప్రకాశం27, నెల్లూరు, 18,నంద్యాల 1, అనంతపురం 5, సత్యసాయి2, వైఎస్ఆర్ 4, అన్నమయ్య ఒక మండలంలో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి, వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా4 జాగ్రత్త పడాలి. గుండె జబ్బులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

# మొదటి నిర్వహణ లాభాలను ప్రకటించిన జేఎస్ డబ్ల్యూ పెయింట్స్

విశాఖపట్నం,మే 30 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌లో భాగమైన జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ తమ మొదటి పూర్తి ఏడాది నిర్వహణ లాభాలను మార్చి31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 3శాతం ఎక్కువ (సుమారు.67కోట్లు) ఎబిట్డా మార్జిన్‌తో నమోదు చేసింది. తద్వారా జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ తన వ్యాపారాన్ని ప్రారంభించిన 5 సంవత్సరాల అతి తక్కువ వ్యవధిలో నిర్వహణ లాభాలను అర్జించిన మొదటి, అతితక్కువ వయస్సు కలిగిన భారతీయ పెయింట్స్ కంపెనీగా నిలిచింది. కంపెనీ స్థూలరాబడులు లక్షిత రూ.2000 కోట్ల మైలురాయిని అధిగమించి 10రెట్ల పరిశ్రమ వృద్ధి రేటును నమోదు చేశాయి. డెకరేటివ్ పెయింట్స్ ఇండస్ట్రీయల్ కోటింగ్స్ వ్యాపారాలు రెండింటిలోనూ గణనీయమైన వృద్ధి ద్వారా స్థూల రాబడిలో వృద్ధికి మద్దతునిచ్చింది. ప్రస్తుత వృద్ధి రేటు జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్‌ను రాబోయే రెండేళ్లలో (అంటేఎఫ్‌వై 26నాటికి) రూ5000కోట్లును సాధించే లక్ష్యాన్ని చేరుకోవడానికి గట్టిగా ట్రాక్‌లో ఉంచుతుంది.

# యువ పారిశ్రామికవేత్తలకు అవకాశాలు

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ శాలినిమీనన్

జగదాంబ, మే 30, ప్రభాతవార్త



స్వశక్తితో ఎదగాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు అనేక అవకాశాలు ముందున్నాయని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ శాలిని మీనన్ పేర్కొన్నారు. గురువారం ఎంవిపి కాలనీ గాయత్రీ విద్యా పరిషత్ కళాశాలలో రోటరీ క్లబ్ విశాఖపట్నం 3020, ఎపిచాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో యువ పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిఆ హాజరై రోటరీక్లబ్ విశాఖపట్నం అధ్యక్షులు ఆర్‌టిఎన్‌డి మధుసూదన్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలోయువత జీవితంలో ఎదగాలంటే అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపార రంగాల్లో రాణించాలనుకునే వారికి అనేక వేదికలు సిద్దంగా ఉన్నాయన్నారు. ఎవరైతే సొంతంగా జీవితంలో నిలబడాలని అనుకుంటారు. అటువటి వారందరికి తక్షణమే ఎంఇఎంఎస్ ద్వారా లోన్ సైతం ఇచ్చేందుకకార్యక్రమానికి అధ్యక్షతవహించిన రోటరీక్లబ్ విశాఖపట్నం అధ్యక్షులు డి.మధుసూ ధన్‌రావు మాట్లాడుతూ ప్రస్తుత ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా తాము అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ వైస్ రపెసిడెంట్ ఎ.లీఆరాణి, ఎంఎస్ఎంఇ అసిస్టెంట్ డెరెక్టర్ ఎం.చంద్రమౌళి, ఎన్‌ఆర్డిసి రీజినల్ మేనేజర్ బికె సాహు, క్యాటం ఎండి ఉపేంద్ర శ్రీనివాస్, రోటరీ క్లబ్ విశాఖపట్నం సెక్రటరీ పివి రఘుపతి అధిక సంఖ్యలో ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. తామముందున్నామన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు తగవు

## వంశీ మీరు ఎక్కడ నుంచి వెళ్లారో తెలుసుకోండి... - వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 5ఏళ్ల పాలనను ప్రజలు చూశారు. ఈ పార్టీ నుంచి వదిలి వెళ్లిన దక్షిణ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తన నోటికి వచ్చే విధంగా మాట్లాడటం సరైనది కాదు అని వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అన్నారు. గురువారం వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పై వంశీకృష్ణ అనుచిత వాఖ్యాలు చేయడం సరైనపద్దతి కాదు అని ఆక్షేపించారు. ఈ పార్టీ నుంచి వదిలి వెళ్లిన వంశీకృష్ణ శ్రీనివాస్ మీరు ఎక్కడ నుంచి వెళ్లారో తెలుసుకోండి ఆయనకు అనేక రకాల పదవులు ఇచ్చి జగన్మోహన్‌రెడ్డి గౌరవించారు. ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా ఇస్తే ఎలా అవసుపాలు అయ్యారో అందరికి తెలుసు అని ఎద్దేవా చేశారు. వైసీపీలో ఆయనకు నప్పక ఆయన కోరికలు తీర్చాలంటే అవి కలగానే మిగిలిపోతాయి అని వివరించారు. ఆయన సౌత్ లో గెలుస్తారని పగటికలలు కంటున్నారని ఆక్షేపించారు. జూన్ 4వ తారీఖు ఇంకా ఎన్నిరోజులు లేవు అని జగన్మోహన్‌రెడ్డిని సింగిల్‌గా వచ్చి సోనియాను ఢీ కొట్టి 2019లో ఆయన విజయం సాధించారు.మూగు పార్టీలు కలిపి వచ్చారు. మళ్ళీ అధికారంలోకి వస్తాం అని అనుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్ వైపు బయట దేశాలు చూసే విధంగా పాలన సాగించారు జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తిని పట్టుకుని అనేకరకాల ఆరోపణలు చేయడం సరైనది కాదు అని హితవు పలికారు. వైసీపీ పార్టీ నీకు ఏం అన్యాయం చేసిందో చెప్పాలి అని సూటిగా ప్రశ్నించారు. మీ పార్టీ 21సీట్లకు పరిమితం అయింది విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ గెలవడం ఖాయం అని జోశ్యం చెప్పారు. ఇప్పటికైనా వైసీపీ పై ఆరోపణలు చేయడం తగ్గించుకోవడం మంచిది అని హితవు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకుని వల్గర్ మాటలు మాట్లాడటం బయట వల్ల దగ్గర చులకన అయిపోతున్నావ్ అని అన్నారు. ఈరోజు జనసేనలో ఉన్నావ్ రానున్న రోజుల్లో ఇంకో పార్టీ లోకి వెళ్తావు అని అన్నారు. 2024లో జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం ...విశాఖ నుంచి జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం అని అన్నారు. ఆంధ్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డి వైపు ఉన్నారు అని వివరించారు. అతి తక్కువ రోజుల్లోనే ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ అనుబంధ విభాగాల అద్యక్షులు బోణి శివరామకృష్ణ వంకాయల మారుతిప్రసాద్ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు ప్రారంభం

## ముత్యాలకవచంతో దర్శనమిచ్చిన సిద్ధాంజనేయస్వామి

జగదాంబ, మే 30, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్2లో గల శ్రీయోగసిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకుల సారథ్యంలో శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రాల నడుమ హనుమత్ జయంతి ఉత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్స వాల్లో భాగంగా శ్రీయోగ సిద్ధాంజ నేయస్వామివారు ముత్యాల కవచాన్ని ధరించి రాజమారుతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భ ంగా ఆలయసన్నిధిలో విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవచనం, రుత్విక్వరుణ, మృత్స ంగ్రహణం, అంకు రార్పణ, అగ్నిప్రతిష్ట, హోమాలు, అష్టోత్తర శతకలశారాధన సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. శ్రీరామనామ స్వరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# నేడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రిటైల్ ఎక్స్‌పో

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం 31వ తారీఖున రిటైల్ ఎక్స్ పో జరుగుతుందని బ్యాంకు ఈ ఎక్స్ పో నగరంలోని రామాటాకీస్ నుంచి లంకపల్లి బుల్లయ్య కళాశాల రోడ్డులో గల డా. బిఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ప్రముఖ బిల్లర్స్ ప్రముఖ వాహన డీలర్లు, ఇతర వాణిజ్య సంస్థలు పాల్గొంటారని కావున నగర ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని బ్యాంకు నిబంధనల కులోబడి తమయొక్క తక్షణ ఋణం అవసరాలను తీర్చుకోవలసిందిగా బ్యాంక్ యాజమాన్యం ఒక ప్రకటనలో కోరడమైంది.

# దోనెలపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త



గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టరు కార్య క్రమం జరిగింది. లాగరాయి పిహెచ్‌సి డా.నాగార్జున 45 మందిరోగులకు వైద్యపరీక్ష లను చేసి మందులను ఇచ్చారు. ఎండతీవ్రత ఎక్కువగా రీత్యా అత్యవసరమైతేనే ఇంటి నుం డి బయటకు రావాలనిడా.నాగార్జున స్థానికులకు సూచించారు. ఈకార్యక్రమంలో డా.నాగా ర్జున, యం.యల్.హెచ్.పి. సుష్మ, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివక నకరాజు, హెల్త్అసిస్టెంట్ చదల రామిరెడ్డి, ఆశవర్కర్లు కుంజం వెంకటలక్ష్మి, చలుమర్తి రాఘవ, కుంజం దేవి పాల్గొన్నారు. ఇదే గ్రామంలోక్షయ వ్యాధి బారినపడకుండా ముందస్తుగా 30 మందికి బిసిజి వ్యాక్సిన్లను ఎఎన్ఎమ్ కృష్ణవేణి, ఆశవర్కరు కె.దేవి వేయడం జరిగింది.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GANTADA BHULAKSHMI W/O PALIVELA RAMUDU, R/O 39-33-121/4, MADHAVADHARA VUDA COLONY, VIZAG, changing my name from GANTADA BHULAKSHMI to PALIVELA BHULAKSHMI W/O PALIVELA RAMUDU, henceforth being called as PALIVELA BHULAKSHMI for all purposes.

(Ro.No.8942)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ల లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

పెందుర్తి, ఎస్.రాయవరం, కోటవురట్ల, నాతవరం, గొలుగొండ, రావికమతం, అచ్యుతాపురం, చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, ఎన్ఏడీ, ఆరిలోవ, విశాఖపట్నం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 03-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016

# శాఖ గ్రంథంలో యోగ పోటీలు

డుంబ్రిగుడ రూరల్, మే 30, ప్రభాతవార్త




మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు గురువారం శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత ఆధ్వర్యంలో యోగ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిని శెట్టి సునీత మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల పురస్కరించుకొని విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ సమాజం నిర్మాణమే సిఐటియు లక్ష్యం

## సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు

అరకులోయ, మే 30, ప్రభాతవార్త



సమ సమాజం నిర్మించాలని, కార్మిక రాజ్యం రావాలని సిఐటియు 1970లో కోల్‌కత్తాలో ఏర్పడిందని సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు తెలిపారు. గురువారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం స్థానిక ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మావతి గార్డెన్‌లో జండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచీకరణని వ్యతిరేకంగా, నూతన ఆర్థిక విధానాలు వలన కార్మిక వర్గంకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి సిఐటియు పోరాటాలు నిర్వహించిందని అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యతను కాపాడుతూ సిఐటియు అండగా ఉందని తెలిపారు. రైతాంగ పోరాటాలకు మద్దతుగా సిఐటియు నిలిచిందని తెలిపారు. రాబోయే రోజుల్లో పాలకులు కార్మిక వర్గాన్ని ఐక్యతను దెబ్బతీసే విధంగా కుట్రలు చేస్తాయని కార్మిక వర్గ వ్యతిరేక విధానాలు అవలంభిస్తానని, అందుకు ఐక్య పోరాటాలు శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, గురుమూర్తి, సీతారం, శ్రీరామ్, గుండురావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్లు పరిశీలించిన సిబ్బంది

మునగపాక, మే 30, ప్రభాతవార్త

వార్త ప్రభావం



మండలంలోని గణపర్తి గ్రామంలో విద్యుత్ లైన్లు ను గురువారం సిబ్బంది పరిశీలించారు. బుధవారం వార్త దిన పత్రికలో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ అధికారులు శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ వార్తపై అసిస్టెంట్ ప్రాజెక్టు ఇంజనీర్ ఎస్.గోపి స్పందించి గ్రామానికి సిబ్బందిని పంపించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలో రైతులు తమపై నిరాధారమైన ఆరోపణలు చేసారని అన్నారు. తమ సిబ్బంది విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ మీటరు వరకూ ఇన్సు లేషన్‌తో ఏర్పాటు వైర్లు వ్రేలాడుతూ కనిపించలేదని అన్నారు. విద్యుత్ మీటర్ నుంచి మోటార్ వరకూ వైర్లు వ్రేలాడుతూ కనిపించాయని అన్నారు. విద్యుత్ మీటర్లు నుంచి మోటార్ వరకూ ఇన్సులేషన్ వైర్లు ఎత్తులో అమర్చు కోవాలని, అపుడు ప్రమాదాలు సంభవించవని ఆరోపణలు చేసిన రైతులకు సూచించామన్నారు. ఇందుకు అవసరమైన ఇన్సులేషన్ వైర్లు సమకూర్చుకున్న తర్వాత తమ కు సమాచారం అందిస్తే తమ సిబ్బంది వచ్చి పాత వైర్లను తొలగించగలమని తెలిపారు. ఈ విషయమై రైతులకు అవగాహన కూడా కల్పించడం జరిగిందని అన్నారు.

# 101వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు


అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త



కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా పోలీసులు 101 వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్, కసింకోట ఇన్స్‌పెక్టర్ వినోద్‌బాబు ఆధ్వర్యంలో ఎస్సైలు అలీ షరీఫ్, రమేష్‌బాబు, అనకాపల్లి సర్కిల్ పోలీస్ సిబ్బందితో కలిసి కసింకోట గ్రామంలోని సత్యమ్మ కాలనీ, హౌసింగ్ కాలనీ, బజార్ వీధి, గుర్రం జాషువా కాలనీ, రెల్లివీధి ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు, 1 కారు, 1 ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం టౌన్ ఇన్స్‌పెక్టర్ క్రాంతి కుమార్, రూరల్ సీఐ హరి, ఎస్సైలు సుధాకర్, ఉమామహేశ్వరరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో కలిసి నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 13వ వార్డు అయిన పెదబొడ్డేపల్లి యాతపేటలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో, 3 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. రాంబిల్లి ఇన్స్‌పెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎస్సై రాంబాబు, సర్కిల్ సిబ్బందితో రాంబిల్లి మండలం, వాడనరసాపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో అనకాపల్లి, నర్సీపట్నం, పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములు చుట్టుపక్కల 2 కి.మీ వరకు రెడ్ జోన్‌గా ప్రకటించబడింది : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త



ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల చుట్టుపక్కల 2 కిలోమీటర్ల వరకు రెడ్ జోన్‌గా ప్రకటించడం జరిగిందని జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, కల్లెక్టరేట్ వద్దగల ఫ్యూచర్ వరల్డ్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ చుట్టుపక్కల 2 కిలోమీటర్ల మేర రెడ్ జోన్‌గా ప్రకటించబడిందని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ప్రకటన ద్వారా స్ట్రాంగ్ రూమ్‌ల చుట్టూ ఆకాశ గగనతలంలో అనధికార డ్రోన్ కార్యకలా పాలను 2 కిలోమీటర్ల మేర నిషేధించడం జరిగింది. ఈ రెడ్ జోన్ నిబంధనలు వెంటనే అమలులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ రెడ్ జోన్ నిబంధనలు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అమలులో ఉంటాయని అన్నారు. ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమించిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సమైక్యతా భావాలకు ప్రతిబింబాలు క్రీడలు!

## అయోధ్యలో అంతర్జాతీయ పోటీల్లోనూ విశాఖ అథ్లెట్స్ సత్తాచాటండి!

## -ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రెటరీ జనరల్ మంగా వరప్రసాద్

మాధవధార, మే 30, ప్రభాతవార్త



కుల మత, జాతి వర్గ భేదాలు ఎరుగని క్రీడలు జాతీయ సమైక్యతా భావాలకు ప్రతిబింబాలని, అయోధ్యలో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన విశాఖ అథ్లెట్స్ తమ సత్తా చాటి విజేతలుగా తిరిగి రావాలని ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రెటరీ జనరల్ మంగ వరప్రసాద్ విశాఖ అథ్లెట్స్‌కు పిలుపునిచ్చారు. ఇటీవల ముంబైలో నిర్వహించిన 43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2024లో ఆంధ్రప్రదేశ్ తరఫున విశాఖ నుండి వెళ్లి స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించిన విశాఖ అథ్లెట్స్ మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైశాఖి స్పోర్ట్స్ పార్క్ కార్యదర్శి పి.ఎస్.ఎన్.రాజు, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి.హెచ్.శ్రీనివాసరాజు, విశాఖ వెటరన్ అథ్లెట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్.వి. సుధాకర్, కోశాధికారి ఎం.రామారావు పాల్గొని అయోధ్యలో జరగనున్న అంతర్జాతీయ పోటీలలో తలపడనున్న విశాఖ అథ్లెట్స్ దువ్వూరి సరోజిని, డి.సుధాకర్, అమిత్ లక్ష్మణరావు పాటిల్, కె.బి.వై.ఎం. కృష్ణప్రసాద్, టి.డి.శశికుమార్, శ్రీరామకృష్ణ, జితేంద్ర కుమార్‌లకు టీ షర్ట్‌లను అందజేశారు.

# పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ : జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూన్ 4వ తేదీ ఉదయం 8గం.లకు ఓట్ల లెక్కింపు ప్రారంభమౌతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందన్నారు. జల్లాలో గల 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు స్థానానికి శంకరంలో గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్‌లో జరుగుతుందన్నారు. ప్రశాంత చిత్తంతో, ధృడ సంకల్పంతో ఓట్ల లెక్కింపుకు సిద్ధమవ్వాలన్నారు. ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా మానసిక సంతులనం పాటిస్తూ పూర్తిగా ప్రక్రియపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికీ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు, పార్లమెంట్ హాల్ కు 14 టేబుల్లు లెక్కింపునకు వుంటాయన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్లను తీసుకు వస్తారని వారికి డ్రెస్ కోడ్ ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూములను పోటీ అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో తెరవాలని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలట్‌కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టేంట్లు, ఒక మైక్రో అబ్బర్వర్ వుంటారని చెప్పారు. ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లెకింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సితో నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్‌ను రిటర్నింగ్ అధికారికి అప్పగించాలన్నారు. కంట్రోల్ యూనిట్లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కంట్రోల్ యూనిట్లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నారు. కంట్రోల్ యూనిట్లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సీలో నమోదైన ఓట్లను ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్స్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ లెకింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దన్నారు. అధికారులు కౌంటింగ్ ప్రక్రియలో ఓటు నమోదు వివరాలకు సంబంధించి గోప్యత పాటించాలని ఆదేశించారు. వీవీ ప్యాట్ స్లిప్పుల లెకింపు అప్రమత్తంగా చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్లిప్పులను బ్లాక్ కవర్లలో భద్రపర్చి సీల్ చేయాలని, ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని మొత్తం వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. ఆర్వో అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బయటికి వెళ్లకూడదని పేర్కొన్నారు. ఏజెంట్లు వారికి కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే ఉండాలని, చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించి మాత్రమే లోనికి అనుమతి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ జి.ఎం. కె.జయంతి, డిఎల్.డివో నాగలక్ష్మి, డిఎల్.పి.వో. కుమార్ కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12లోగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ పరీక్షలు చేసుకోవాలి

మాధవధార, మే 30, ప్రభాతవార్త



జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నందున స్కూల్ బస్సులను ఫ్రిట్నెస్ పరీక్షలను ఈ లోగా పూర్తి చేసుకోవాలని స్కూలు, కళాశాల యాజమాన్యాలకు తెలిపారు. ఉప రవాణా కమీషనర్ విశాఖ పట్నం కార్యాలయంలో స్కూలు బస్సుల యాజమాన్యంతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డి.టి.సి రాజ రత్నం మాట్లాడతూ జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నందున స్కూల్ బస్సులను ఫిట్నెస్ పరీక్షలను ఈ లోగా పూర్తీ చేసుకోవాలని స్కూలు, కళాశాల యాజమాన్యాలకు తెలిపారు. స్కూలు, కళాశాల బస్సులలో డ్రైవర్లుకు కనీసం 5సం.లు సంబంధిత కాలానికి అనుభవంతో పాటు 50సం.ల మించకుండా ఉండాలని డ్రైవర్లకు విధిగా కంటి, ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని తెలిపారు. స్కూలు బస్సుల త్రైమాసిక పన్నులు బస్సుల సిటింగ్ పరిమితిని బట్టి పన్నులను కట్టవల్సియుం టుంది. స్కూలు బస్సులో తప్పనిసరిగా ఒక సహాయకుడు ఉండాలని స్కూలు పిల్లలను వారి గృహంల వద్ద విడిచేటప్పుడు వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించాలి. స్కూలు యాజమాన్యం ఒక రహదారి భద్రతకు సంబంధించిన కమిటిని ఏర్పాటు చేయాలని, ఆ కమిటి సలకొకసారి సమాపేశమును నిర్వహించాలని తెలిపారు. అలాగే స్కూలు ఆటోలలో 6 విద్యార్థులు ఉండేలా చూడాల్సిన బాధ్యత స్కూలు యాజమన్యానిదేనని, దానికి సంబంధించిన రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిని కొనసాగించాలని తెలిపారు. బస్సు డ్రైవర్ బస్సు ఎక్కక్క ముందే బ్రీట్ ఎనైలేజర్‌తో పరీక్ష చేసిన తర్వాతే బస్సునడపనివ్వాలి. బస్సులను తరచూ తనిఖీ చేసి బ్రేకులు, టైర్లలో గాలిని చూసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా మెమో, నెంబర్ 10236/ఆర్2/2003, తేదీ 03.09.2003లోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వాహనాలకు గడువులోగా పిట్నెస్ సర్టిఫికేట్ పొందాలని ఈ సందర్భంగా తెలిపారు.

### జూన్ 12 నుండి స్పెషల్ డైవ్...

స్కూల్లో, పాఠశాలలో బస్సులపై జూన్ 12 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫిట్నెస్ చేయని బస్సులను సీజు చేయడంతో పాటుగా పాఠశాల, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకో బడునని తెలిపారు. కాబట్టి యాజమాన్యులు ఎత్తి పరిస్థితులలో వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందిన తర్వాతనే వాహనాన్ని నడపాలని తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన బీజేపీ అరకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక

పాడేరు, మే30, ప్రభాతవార్త



జాతీయ ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పాడేరు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ని బీజేపీ కొత్తపల్లి గీత రిప్రజెంట్టేవ్ రవికుమార్ పెనుమాక గురువారం పరిశీలించారు, కట్టుదిట్టమైన భద్రతా బలగాలతో మూడేంచెల భద్రత మధ్య ఈవిఏమ్ మిషన్లు భద్ర పరిచారని బీజేపీ కొత్తపల్లి గీత రిప్రజెంట్టేవ్ రవికుమార్ పెనుమాక సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జూన్ 4 జరగబోయే కౌంటింగ్‌కి 14 టేబుల్స్‌తో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి అని కౌంటింగ్ సజావుగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో ఎన్నికల లెక్కింపు సిబ్బందికి సహకారాన్ని అందించాలని ఆయన సూచించారు. బీజేపీ, టీడీపి, జనసేన కూటమికి అనుకూలంగా తీర్పు ప్రజలు ఇవ్వనున్నారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరకు పార్లమెంట్‌లో కొత్తపల్లి గీత విజయం సాధిస్తారని కూటమి గెలుపు ఖాయమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైసిపి కౌంటింగ్ రోజున అల్లర్లు సృష్టించే అవకాశం లేకపోలేదు అని రాష్ట్రంలో అన్ని కౌంటింగ్ సెంటర్ల వద్ద భద్రత మరింత పెంచాలని కోరారు.

# మద్దిగరువు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ చేసిన గిరిజనులు



పాడేరు,మే30,ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం మద్దిగరువు వారపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా కిల్లంకోట, బోయితిలి, ఇంజరి, గిన్నెలకోట, జామిగూడ, కుంతర్ల పంచాయతీ ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపుగా 500 మంది పాల్గొన్నారు. మావోయిస్టులారా మా అల్లూరి జిల్లాకు రావద్దు అని నినాదాలు చేశారు. ఇంతకుముందు మావోయిస్టులు సంచరిస్తున్న సమయం లో లేని అభివృద్ధిని, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులను చూపిస్తూ ఈ ర్యాలీని నిర్వహించినారు. గత సంవత్సరం నుంచి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న టవర్ నిర్మాణాలు రోడ్ల నిర్మాణాలు గురించి చెబుతూ, ప్రభుత్వం నుంచి ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా జరగాలని కోరారు. మావోయిస్టు సంచరిస్తున్న సమయంలో సంతకు వెళ్లేందుకు కూడా భయపడే వాళ్ళమని చెప్పి ఇప్పుడు ఎటువంటి భయం లేకుండా పాడేరు -విశాఖపట్నం తిరగడానికి వీలవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కావున మావోయిస్టు లేకపోతేనే అభివృద్ధి జరుగుతుంది అని తెలుసుకుని ఈ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. ఈ ర్యాలీలో మావోయిస్టుల చేతిలో బలి అయిన వ్యక్తుల బాధిత కుటుంబాలు కూడా పాల్గొన్నారు.

# టీబీ నివారణకు బీసీజి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోండి

## దారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, మే 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్ మండలం, దారేల గ్రామా పంచాయతి వ్యాప్తంగా జరుగుతున్న బీసీజి వాక్సిన్ గురువారం చీకుచింతాలో జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతు బీసీజీ వాక్సిన్ ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దీనివల్ల టీబీ రాకుండా నివారణ చేసుకోవచ్చని రక రకాల చెడు వ్యసనాల వాళ్ళ టీబీ కానీ నోటి క్యాన్సర్ కానీ వస్తున్నాయని మన ఆరోగ్యం మనదే భాధ్యత అని వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల టీబీ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ ఉపయోగ పడుతుందని, ఇమ్యూనిటీ సామర్థ్యం పెంచుకోవడానికి ఉపయోగ పడుతుందని సర్పంచ్ పాండు రంగ స్వామి అన్నారు. ఏంఎల్ హెచ్పి తులసి, సెక్రటరీ అర్జయ్య, ఇంజినీరింగు ఆశిస్టాంట్ గిరీష్ దొర, ఏఎన్మ్ రాజేశ్వరి, కాంత, ఆశ వర్కర్ల పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత

రంపచోడవరం, మే 30, ప్రభాతవార్త



వచ్చేనెల 4న జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లు దాదాపు పూర్తికావచ్చినయని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత పేర్కొన్నారు. గురువారం గిరిజన సంక్షేమ శాఖ గురుకుల బాలికల జూనియర్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరుగా ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్‌తోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్.హెచ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత మాట్లాడుతూ వచ్చే నెల 4న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపుకు సంబంధించిన పార్లమెంటుకు, అసెంబ్లీ వేరువేరుగా కౌంటింగ్ కేంద్రాలలో ఎక్కడికి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాలలో కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికి అక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆమె ఆదేశించడం జరిగింది. ఈ కౌంటింగ్ కేంద్రాలలో ఎక్కడికక్కడ భారీ గేట్లు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ఈ కౌంటింగ్ కేంద్రాలలో కరెంట్‌కి ఇబ్బంది లేకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాలలో ఎక్కడికి అక్కడ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహాశీల్దారులు ఎ.కృష్ణ జ్యోతి, ఏవి.రమణ, సత్య సులో చన, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్‌పెక్టర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టపులి రాజ్ పడల్ మాస్టారు కుటుంబానికి

# టీడీపీ డివిజన్ నాయకుడు సర్పంచ్ పాండు రంగ స్వామి పరామర్శ

ముంచంగిపుట్టు, మే 30, ప్రభాతవార్త



ముంచింగిపుట్ మండలం, మురలిపుట్ గ్రామానికి చెందిన చిట్టపులి రాజ్ పడల్ మాస్టారు, అమ్మ ఇటీవలే మృత్తి చెందడంతో ఈ విషయం తెలుసుకొన్న దారేలా సర్పంచ్, టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగస్వామి గురు వారం మురాలిపుట్ గ్రామానికి చేరుకుని రాజ్‌పాదల్ మాస్టర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాళ్ళ అమ్మ చనిపోవడం మాట్లాడడం చాల బాధ కారణమని, రాజ్ పడల్ మాస్టారు కుటుంబానికి తీరనిలోటని ఏ సమస్య వచ్చిన తను తొడుంటనని సర్పంచ్ పాండు రంగ స్వామి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మండి కిషోర్, వార్డ్ మెంబర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# కాలుజారి కిందపడి తలకు గాయమై బాలిక మృతి

## చిన్నమట్టపల్లి గ్రామంలో తీవ్ర విషాదం

వి.ఆర్.పురం, మే 30, ప్రభాతవార్త

ఇంట్లో ఆడుకుంటు కాలుజారి కిందపడి, తలకు తీవ్ర గాయమై, చికిత్స పొందుతు మోసం బేవికా రాజ్, ఎలియాస్ రీతు(16) ఇంటర్ చదివే బాలిక మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని చిన్నమట్ట పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నమట్టపల్లి గ్రామానికి చెందిన మోసం రాజారావు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం నగరంలో టి.ఎస్ ట్రాన్స్‌కో లో ఎ.డి.ఎగా పనిచేస్తున్నారు. భార్య మీనా, పాప బేవిక రాజ్ రీతు, కుమారుడు నవనీత్ రాజ్ తో ఖమ్మం నగరంలోని తమ ఇంట్లో ఉంటున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్ చదవాల్సి ఉన్న రీతు ఇంట్లో ఆడుకుంటు కాలుజారి క్రింద పడింది. దాంతో చిన్న మెదడుకు గాయమై ఖమ్మం పట్టణంలోని ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృత్యువాత పడింది. గురువారం వారి స్వగ్రామం మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామానికి రీతు పార్థివ దేహాన్ని తరలించి, అంత్యక్రియలు నిర్వహించారు. రీతు అకాల మరణంతో చిన్న మట్టపల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 3వ అంతస్తు నుండి కిందపడి మృతి చెందిన నీలాపు శ్రీను

భీమునపట్నం, మే 30, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తగరపువలసలో బాలాజీ నగర్ బాసర కాలేజ్ వెనుక అపార్ట్మెంట్‌లో మృతి చెందారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం తగరపువలసలో బాలాజీ నగర్‌లో ఎస్ఆర్ హైట్స్ అపార్ట్‌మెంట్స్ లో నివసిస్తున్నారు. మృతుడు పేరు నీలాపు శ్రీను(37) కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. భార్య భర్తలు ఇద్దరు బుధవారం సాయంత్రం చిప్పాడ పండక్కి వెళ్లి అదే రాత్రి 9.30 ప్రాంతంలో నీలాపు శ్రీను తను భార్యతో ఇంటికి వెళ్ళిపోతున్నాను చాలా వేడిగా ఉంది అని చెప్పి బాలాజీ నగర్ వద్ద ఇంటికి వెళ్ళిపోయారు. రాత్రి 12.30గం. ప్రాంతంలో ఫోను వచ్చింది. అపార్ట్‌మెంట్ వాచ్ మెన్ పేరు వై.సూరిబాబు అనే వ్యక్తి ఫోన్ చేసి పైనుండి పడిపోయి ఉన్నారు అని చెప్పగానే ఇంటికి వచ్చారు. నీలాపు శ్రీను స్పృహ తప్పి ఉన్నారని 108కి ఫోన్ చేస్తే వచ్చి చెక్ చేస్తే మృతి చెందారని చెప్పారు. మూడవ అంతస్తు పిట్టగోడ మీద నుంచి పడి మృతి చెందారు అని వాచమేన్ పోలీసులకి తెలిపారు. ఈ కేసును భీమునిపట్నం ఎస్.ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు భరోసా కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి కే.అప్పలస్వామి



భీమునిపట్నం, మే 30, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామపంచాయితీలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి సందర్శించారు రెడ్డిపల్లిలో ఎరువులు దుకాణమును పరిశీలించి స్టాక్ రికార్డులను పరిశీలించారు. మండలంలోని ఉన్న రైతు భరోసా కేంద్రాలలో పచ్చరొట్టి విత్తనాల సరఫరా అమ్మకాల గురించి అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. నీటి సదుపాయం ఉన్న అందరి రైతులతో పచ్చి రొట్టి విత్తనాలు వేయించాలని తద్వారా నత్రజని శాతం పెరిగి భూమి సారవంతం అవుతుందని రైతులను ఉద్దేశించి సూచించారు. వరి విత్తనాలు జూన్ మొదటి వారంలో వచ్చేటట్లు చేస్తామని యూరియా ఎరువును అన్ని రైతు భరోసా కేంద్రాలలో పెట్టాలని సూచించారు. ఎంత ఎరువు కావాలో చెబితే వచ్చేటట్లు చేస్తానని తెలిపారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్ పద్మనాభం మండల వ్యవసాయ అధికారి ఎంబిఎస్ చలం ఉన్నారు.

# తెలంగాణకు చెందిన వ్యక్తి పల్లావురు వద్ద పొలంలో ప్రమాదవశాత్తు మృతి

## బంధువుల ఫిర్యాదు కేసు నమోదు చేసిన కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర

గొలుగొండ, మే 30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లావురు వద్ద తెలంగాణకు చెందిన ఒక వ్యక్తి ప్రమాదవశాస్తూ మృతి చెందినట్లు కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఎస్సై అందించిన వివరాలు తెలంగాణ రాష్ట్రం, నారాయణ పేట జిల్లా, పాత చేడు గ్రామానికి చెందిన జోగు జోగు ఆంజనేయులు 37సం.లు వ్యక్తి పల్లా ఊరు పొలాల్లో ప్రమాదూశాస్తూ మృతి చెందిపడి ఉండటంపై ఫిర్యాదు అందిందన్నారు. గ్రామానికి చెందిన తెలుగు అనంతమ్మ అందించిన ఫిర్యాదుతో మృతుడు పంట పొలాల్లో కాలు జారిపడి తీవ్రమైన దెబ్బ తగలడంతో ఘటన స్థలంలోనే మృతి చెందారని పేర్కొన్నారన్నారు. అందించిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించి అనంతరం కుటుంబ అందజేయడం అందజేశామని ఎస్ఐ తెలిపారు. అయితే మృతుడు ఇక్కడ దగ్గర్లో నిర్మాణంలో ఉన్న హైవే పనుల్లో చేరేందుకు వచ్చాడని మంగళవారం ఉదయం వెళ్లి కలవగా బుధవారం నుండి పనిలోకి రావాలని తెలపడంతో పల్లావురు వచ్చారని అన్నారు. మృతుడికి ఇంకా పెళ్లి కాలేదు అన్నారు.

# లక్ష్యం స్పష్టంగా ఉండాలి

గాజువాక, మే 30, ప్రభాతవార్త




లక్ష్యం స్పష్టంగా ఉండాలని, దానిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు పల్లా వెంకట మురళి యాదవ్ అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం ఆయన వ్యక్తిత్వ వికాసంపై మాట్లాడుతూ విజయాన్ని సాధించాలంటే విజయం సాధించాలనే తపన, అవకాశాలను ఉపయోగించుకునే నైపుణ్యాలు, సమయపాలన, ఇతరులతో చక్కటి స్నేహ సంబంధాలు మరియు సానుకూల దృక్పథం అవసరం అని అన్నారు. సమయ పాలనపై, సమస్యలను పరిష్కరించడంపై, భావవ్యక్తీకరణ నైపుణ్యాలపై ఆయన ప్రసంగించారు. అనంతరం ఆయనను గ్రంథాలయాధికారి వి.అజేయ్ కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, రచయిత కె.సత్తిరాజు ఘనంగా సన్మానించారు. అంతకుముందు ప్రముఖ కార్మిక నాయకులు బి. సత్యానందం నీతి కథలను తెలియజేశారు. వృద్ధులను ఆదరంతో చూడాలని ఆయన చెప్పిన కథ చిన్నారులను ఎంతగానో ఆకట్టుకుంది. తదుపరి చిన్నారులకు చిత్రలేఖనంలో పోటీలను నిర్వహించడం జరిగింది. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి సమన్వయం చేశారు.

## ఆధునిక విద్యకు శ్రీనిధి ప్రధాన మెట్టు



బొబ్బిలి, మే 30, ప్రభాతవార్త

ఆధునిక విద్యకు శ్రీనిధి పాఠశాల ప్రధాన మెట్టుగా నిలవాలని ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంతి ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ చంద్ర మౌళి అన్నారు. గురువారం స్థానిక పూల్‌భాగ్ కాలనీలో వాసూ విద్యా సంస్థలా ద్వర్యంలో వ్యవస్థాపకుడు రౌతురామమూర్తి నాయుడు, కరస్పాండెంట్ రౌతువాసు దేవరావు ఆద్వర్యంలో అత్యాధునిక వసతలులతో నిర్మించిన పాఠశాల భవనం ప్రారంబించారు. అనంతరం ఆధునికవిద్య అభ్యాసంకు అన్నివసతులు సమకూర్చిఇక్కడ చదివిన విద్యార్దులకు ఉన్నతాశయాలు నేర్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు తల్లింద్రులు పాల్గొన్నారు.

## ఓట్లు లెక్కింపుపై ప్రతిదశలో అప్రమత్తత వహించాలి

బొబ్బిలి, మే 30, ప్రభాతవార్త



ఓట్లు లెక్కింపులో ప్రతీ ఆంశం కీలకంగా పరిగనించాలని రిటర్నింగ్ అధికారిణి సాయిశ్రీ అన్నారు. లెక్కింపులో పాల్గొన్నా సిబ్బంది విధివిధానాలు తప్పక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అన్నారు. తన కార్యాలయంలో ఓట్ల లెకిం్కపు కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్లు, సహా యకులు, తదితర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఎన్నికల నియమ నిభందలను తూచా తప్పకుండా పాల్గొన్నాలి అన్నారు. బొబ్బిలి నియోజకవర్గం అసెంబ్లీ, పార్లమెంట్ లెక్కింపు జెఎన్‌టియూ విజయనగరంలో జరుగుతుందని అన్నారు. ముందుగా 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌ఓ త్రినాధరావు, రాజారావు, సులోచనరాణి, రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమీనర్ రామలక్ష్మి, హెచ్‌డిటి రెడ్డి, సాయికృష్ణ పాల్గొన్నారు.

## ఇఫా కౌన్సిలర్‌గా యజ్జిపురపు



గరివిడి, మే 30, ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ అనుబంద సంస్థ అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య కౌన్సిలర్‌గా గరివిడి మండలం దుమ్మెదకు చెందిన యజ్జపురపు సత్యం మాస్టారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగిన సత్యం ఇఫా జాతీయ కార్యవర్గంలో సభ్యులుగా నియామకమయ్యారు. ఈ నెల 28,29 తేదీల్లో కృష్ణా జిల్లా వెలమ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన ఎపిటిఎఫ్ రాష్ట్ర సమావేశంలో సత్యంకి జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పించారు. సత్యం ఎన్నిక పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## ఘనంగా సీటు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గరివిడి, మే 30, ప్రభాతవార్త



సిఐటియు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గురువారం గరివిడి సీటు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎ.గౌరినాయుడు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 మే 30న కోల్‌కటాలో పురుడుపోసుకున్న సీటు గత 54 ఏళ్లుగా శ్రామిక వర్గం హక్కుల కోసం పోరాడుతుందన్నారు. శ్రమజీవులు కోసం ఉద్యమిస్తూ కార్మికులు పక్షాన నిలిచిన సీటు పోరాటాల్లో అగ్ర భాగాన నిలిచిందన్నారు. కార్మికులకు సీటు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గౌరినాయుడు అన్నారు. కార్యక్రమంలో సిఐటియు ప్రతినిధులు సన్యాసినాయుడు, పాపినాయుడు, ఉత్తరావల్లి ప్రకాష్, అప్పలనాయుడు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## దోమలపై దండయాత్ర చేద్దాం



సాలూరు, మే 30, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎఅండ్‌హెచ్‌ఒ శివకుమార్ ఆధ్వర్యంలో మలేరియా యూనిట్ ఈశ్వరరావు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీరామ్‌మూర్తి దోమల నివారణ కోసం పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం ఉదయం పారిశుధ్య కార్మికులతో పలు వార్డులలో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో కాలువల్లో పూడికతీత, దోమల లార్వా నివారణ పిచికారి స్వయంగా అధికారులు పరిశీలించారు. నీరు నిల్వ ఉండకుండా కాలువలలో పూడికలు తీయించడం జరిగిందని, తద్వారా దోమలు ప్రబలకుండా సీజనల్ జ్వరాలు అదుపులో ఉండేందుకు నియంత్రణ చర్యలు చేపడుతున్నమని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ శివకుమార్ తెలిపారు. అలాగే దోమలపై దండయాత్ర చేసి వ్యాప్తి నివారణ చేస్తామని మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు అవకాశం లేకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. శానటరీ ఇన్‌స్పెక్టర్ పకీర్‌రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం

సాలూరు, మే 30, ప్రభాతవార్త



దేశంలో కార్మికహక్కులు కాపాడటంలో సిఐటియు ముందు వరుసలో ఉంటుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై. నాయుడు అన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు సీనియర్ సభ్యుడు తుపాకుల లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వరంగ సంస్థలు, పోర్టులు, విమానాశ్రయాలు, బిఎస్ఎన్ఎల్, అసంఘటి, సంఘటి రంగంలో ఉన్న లక్షల మంది ఉద్యోగులు కార్మిక హక్కులు కాపాడటంలో సిఐటియు ఎంతో పోరాడిందన్నారు. సా వ్రతంత్ర్యనంతరం ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల కోసం ప్రభుత్వ రంగాన్ని కాపాడేదాని కోసం రైల్వే పరిరక్షణ కోసం కృషి చేసిందని పలు విషయాలు తెలిపారు. సిఐటియు పట్టణ నాయకులు రాముడు, శంకరరావు, పుష్ప, ఇందు వెంకటరావు పాల్గొన్నారు.

## భూమికి సారవంతం దిగుబడులకు అనుకూలం



గరుగుబిల్లి, మే 30, ప్రభాతవార్త

మండలంలోని సంతోషపురం గ్రామంలో కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మ వలస మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, రైతులతో ఈ ఖరీఫ్ సీజన్లు చేయాల్సిన పనులు, విధి విధానాలు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మన్యం జల్లా డిపిఎం పి.షణ్ముఖరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా భూమిని సారవంతం చేసుకోవాలన్నారు. 20 నుంచి 30 రకాలతో కూడుకున్న అవసరమైన అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా లబిస్తాయన్నారు. అందుకు ప్రతి కార్యకర్త, రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు సలహాలు అందివ్వాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం దా వ్రారా చేస్తున్న రైతుల విస్తీర్ణం ఒక బ్లాక్‌గా గుర్తించాలన్నారు. ఇలా పండించిన పంటలను మార్కెట్ చేయడానికి పిజిఎస్ సర్టిఫికేట్ చేయడం జరుగుతుందన్నారు. ఇలా చేయడం వల్ల రైతులకు అదనపు ధరతో పాటు ఆదాయం ఆశించే మార్గం సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ జి అన్నపూర్ణ, శ్రీనివాసరావు, దేవిప్రసాద్, తిరుపతిరావు, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, బి.ధనుంజయరావు, ఎస్.ప్రసాద్ సిబ్బంది రైతులు కూడా పాల్గొన్నారు.

## క్రేసి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

పాచిపెంట, మే 30, ప్రభాతవార్త



నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రేసి కేంద్రాలను గురువారం మహిళా శిశు సంక్షమశాఖ, జాయింట్ డైరెక్టర్ ఎ.విజయ మండలంలో బీమన్‌దొరవలస, నీలంవలస, పనుకువలస కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో భాగంగా పాచిపెంట మండలం రాయిగుడ్డి వలస క్యారంగి పంచాయతీల్లో గల క్రేసి కేంద్రాలను పరిశీలించి గర్బిణీలు బాలింతలతో మాట్లాడి అందిస్తున్న సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈమె వెంట ఐసిడిఎస్ పిడి రాణి, పాచిపెంట ఐసిడిఎస్ పిఒ అనంతలక్ష్మి, నీడు డైరెక్టర్ వేణుగోపాలరావు, సూజర్‌వైజర్లు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## దోమల లార్వా నిరోధక రసాయనాల పిచికారి



పాచిపెంట, మే 30, ప్రభాతవార్త

పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌ను జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు, మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు. జగన్నాథపురంలో 29,30 వార్డులలో గురువారం చేపట్టిన కాలువల్లో పూడికతీత, దోమల లార్వా నివారణ పిచికారి (ఏఎల్ఒ) కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా, దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు లార్వా నిరోధక రసాయానాలను పిచికారి చేయించడం జరిగిందన్నారు. నీరు నిల్వ ఉండకుండా కాలువల్లో పూడికలు తీయించడం జరిగిందని, తద్వారా దోమలు ప్రబలకుండా సీజనల్ జ్వరాలు అదుపులో ఉండేందుకు నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఏఎంఒ సూర్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిందాల్ కార్మికులకు మద్దతు తెలిపిన జడ్పీ చెర్మన్

కొత్తవలస, మే 30, ప్రభాతవార్త

ఈ నెల 17 నుంచి మూతపడిన జిందాల్ పరిశ్రమను వెంటనే తెరపించి కార్మికులను ఆదుకోవాలని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని జిందాల్ కర్మాగారం లాకౌట్ 14వ రోజు చేరుకున్నా కార్మికులకు సంఘీభావంగా ఆయన టెంట్‌లో కూర్చొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామ కుటుంబాలు పరిశ్రమను నమ్ముకుని ఉన్నాయని అందులో రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన ్న కార్మికులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి అధ్యక్షుడు నెక్కల నాయుడుబాబు, డిజిఎం హెచ్‌ఆర్ జె.గోపాలకృష్ణ, జెఎసి కార్మికులు ప్రతినిధులు అప్పలరాజు, ఎస్.చినబాబు, ఎస్.బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాంచాలి గ్రామంలో పోలీసులు నిర్వహిస్తున్న కార్డెన్ సెర్చ్



పాచిపెంట, మే 30, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో కార్డెన్ సెర్చ్‌ను సాలూరు రూరల్ సర్కిల్ ఇనెస్పెక్టర్ బాలకృష్ణ, పాచిపెంట ఎస్.ఐ నారాయణరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలోకి అపరిచిత వ్యక్తులు కనిపించిన వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులతో ఆయన అన్నారు. అలాగే వచ్చే పోయే వాహనాలను తనిఖీలు నిర్వహించి వాహనాలు ఒరిజనల్ నకళ్లను పరిశీలించారు. ఈయన వెంట స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## కనీస వేతనంపై అవగాహన

రామభద్రపురం, మే 30, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకంలో కనీస వేతనం 300 రూపాయులుగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం 272రూపాయల నుంచి 300 రూపాయలు పొందాలంటే కొలతలు ఎలా ఉండాలో పని చేసే విధానంపై వేతన దారులకు అవగాహన కల్పించారు. గురువారం ఉదయం స్థానిక మండల పరిధిలో నాయుడులస గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులకు ఏపీవో త్రినాధరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు కనీస వేతనం మూడు వందల రూపాయలు వచ్చేటట్టు అవగాహన కల్పిస్తున్నామని, ఎస్.సి, ఎస్.టి వికలాంగులకు ఖచ్చితంగా వంద పనిదానాలు ఉండేటట్లు చూస్తునా న్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్షేత్ర సహయకుడు, మేట్లు వేతనదారులు పాల్గొన్నారు.

## సీసీహెచ్ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం



మక్కువ, మే 30, ప్రభాతవార్త

మండలంలో పాఠశాల్లో 2024-2025 విద్యా సంత్సరం ప్రారంభం నుంచి ప్రారంభం కానున్న మధ్యాహ్న పథకం నిర్వహణపై సిసిహెచ్ నిర్వాహకులకు గురువారం ఎమ్మార్పీలో శిక్షణ ఇచ్చారు. స్థానిక కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎండిఎం గురించి సిసిహెచ్ వారికి ట్రైనింగ్ అధికారి వై.శాంతకుమారి ఒక రోజు శిక్షణలో వివిధ అంశాలు బోదించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పెంట సత్యనారాయణ, ఎమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

లక్కవరపుకోట, మే 30, ప్రభాతవార్త



మండలంలోని రంగాపురం గ్రామంలో గురువారం ఎస్.కోట రూరల్ సి.ఐ హెచ్ ఉపేంరద ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీ తెలియనున్న కారణంగా ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా బయట వ్యక్తులు ఎవరైన వచ్చి ఉన్నారా మారణాుదాలు వంటివి గ్రామాల్లో ఎక్కడైనా దాచారా మందుగుండు వంటివి ఉన్నాయా అలాగే ఈ తనిఖీలో భాగంగా వాహనాలను తనిఖీ చేదం జరిగిందనానరు. ఫలితాలు రోజు 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు సంబరాలు చేయకూడదని తెలిపారు.

## పొరపాట్లకు తావివ్వకుండా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్

శ్రీకాకుళం, మే 30, ప్రభాతవార్త




పొరపాట్లుకు తావివ్వకుండా కేటాయించిన విధులు నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్‌ఓలు, ఎఆర్‌ఓలు, సూపర్‌వైజర్లుకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై ఆచరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణ స్ఫూర్తితో ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. జూన్ 4న ఉదయం 6 గంటలకు శివాని ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని అనంతరం 8 నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం కౌంటింగ్ హాలు వద్ద ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు ప్రారంభమవుతుందని, ఇందు కోసం పార్లమెంట్‌కి 30 టేబుళ్లు, అసెంబ్లీకి 3 లేక 4 టేబుళ్ల ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో టేబుల్‌కు 500 చొప్పున పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్‌కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఆయన వివరిస్తూ ఇందులో రెండు కవర్లు ఉంటాయని, బయటి కవర్‌ని ఫారం 13-సి గా పిలుస్తారని, దానిని తెరిచిన తర్వాత రెండు డాక్యుమెంట్లు ఉంటాయని, అందులో ఒకటి డిక్లరేషన్ 13-ఎ, ఇంకొకటి 13-బి కవరులో వాస్తవ పోస్టల్ బ్యాలెట్ ఉంటుందన్నారు. డిక్లరేషన్ 13-ఎ లో తప్పనిసరిగా ఓటరు సంతకం చేసి ఉండాలని, దానితో పాటు గెజిటెడ్ అధికారి ధృవీకరించి సంతకం చేసి స్టాంపు వేయడం లేదా హోదాని రాసి ఉండాలని, అలా ఉంటేనే అది చెల్లుబాటు బ్యాలెట్ ఓటుగా పరిగణించాలన్నారు. చెల్లుబాటు కాని ఓట్లు ఏవైనా ఉంటే 13-సి కవర్‌లో ఉంచి తిరస్కరిస్తూ వేరుగా పెట్టెలో ఉంచడం జరుగుతుందన్నారు. ఓట్లు లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్‌కు అనుమతి లేదన్నారు. లెక్కింపు ప్రక్రియలో సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన ఆయా విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఓట్లు లెక్కింపు కేంద్రంలోకి ఆర్‌ఓలు, ఎన్నికల పరిశీలకులు మాత్రమే సెల్‌ఫోన్స్ తీసుకెళ్లవచ్చని మిగిలిన అధికారులు, సిబ్బంది ఎవరు కూడా కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్స్ తీసుకెళ్లరాదని, అక్కడ సెల్‌ఫోన్స్ కోసం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులలో జాయింట్ కలెక్టర్ ఆముదాలవలస రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియకు అందరు సహనంతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఎటువంటి సొంత ఆలోచనలకు తావు లేదన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నరసన్నపేట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సుదర్శన్‌దొర, డాక్టర్ భరత్‌నాయక్, అప్పారావు, సిహెచ్.రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహనరావు, నోడల్ అధికారులు, జెడ్పీ సీఈఓ వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి ఎన్.బాలాజీ, మాస్టర్ ట్రైనర్లు శేషగిరి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, ఓట్లు లెక్కింపు సహాయ రిటర్నింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు హాజరయ్యారు.

శ్రీకాకుళం వార్త



## నేటి నుంచి హనుమాన్ జయంతి ఉత్సవాలు



ఆముదాలవలస, మే 30, ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన సంగమేశ్వర ఆలయం సమీపంలో ఉన్న రామిరెడ్డిపేట గ్రామంలో వెలసిన ప్రసన్న అభయాంజనేయస్వామి జయంతి ఉత్సవాలను శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కామిరెడ్డి నర్సింగరావు తెలిపారు. మొదటి రోజు శుక్రవారం స్వామివారికి తమలార్చన, కుంకుమపూజలు నిర్వహించి, రెండవ రోజు శనివారం నవమి సందర్భంగా రామలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం, హనుమాన్ జయంతి పూజలు నిర్వహించబడును. ఆలయ ప్రాం గణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

## ఏపీ ఈసెట్ ఫలితాల్లో 8వ ర్యాంకు సాధించిన జ్యోత్స్న

ఆముదాలవలస, మే 30, ప్రభాతవార్త



గురువారం విడుదలైన ఏపీ ఈసెట్ ఫలితాల్లో అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రంలో 8వ ర్యాంకు మండలం శ్రీహరిపురం గ్రామానికి చెందిన కూన జ్యోత్స్న సొంతం చేసుకున్నారు. 200 మార్కులకు గాను 105 మార్కులు సాధించారు. 10వ తరగతి వరకు శ్రీకాకుళంలో ప్రైవేటు పాఠశాలలో 600కి 600 మార్కులు సాధించారు. డిప్లొమా అనకాపల్లిలో పూర్తి చేశారు. ఆమె తల్లి అరుణకుమారి కాంట్రాక్ట్ ఉద్యోగి. తండ్రి వెంకట రమణ మూర్తి న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోత్స్న మాట్లాడుతూ బీటెక్ పూర్తి చేసి వ్యవసాయ శాస్త్రవేత్త కావాలని అనుకుంటున్నట్లు జ్యోత్స్న తెలిపారు.

## మొక్కుబడిగా సంతబొమ్మాళి మండల సమావేశం

### కోరం లేక రెండు గంటలు ఆలస్యం



ఇచ్ఛాపురం, మే 30, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావల్సిన ఈ సమావేశం కోరం సభ్యులు లేకపోవడంతో 12 గంటలకు ప్రారంభమైంది. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి తన భర్త ఎంపీపీ ప్రతినిధి అప్పారావు అస్వస్థతకు గురవ్వడంతో ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారు. దీంతో వైస్ ఎంపీపీ పొందల తులసమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాఖపరమైన చర్చ జరగలేదు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాసుందరి హాజరైన సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ 90 రోజుల్లో మండల సమావేశం నిర్వహించాల్సి ఉన్నందున అధికారులు అనుమతితో ఈ సమావేశం జరపాల్సి వచ్చిందన్నారు. అయితే ఈ సమావేశానికి పలువురు ముఖ్య శాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, ఎంఈఓలు చిన్నవాడు, అర్జునుడు, ఈఓపిఆర్‌డి గోపాలరావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## రుతు శుభ్రతపై అవగాహన ర్యాలీ

సంతబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త




ప్రపంచ రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం సంతబొమ్మాళిలో అంగన్వాడీ అధికారులు, కార్యకర్తలు, మహిళలు రుతు పరిశుభ్రతపై గురువారం ర్యాలీ నిర్వహిం చారు. టెక్కలి సిడిపిఓ రూపలత ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కిషోర బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, నెలసరి సమయంలో పాటించాల్సిన ఆహార సమతుల్యత, లోదుస్తులు విషయంలో చేపట్టాల్సిన ప్రత్యేక శ్రద్ధ తదితర విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు చామంతి, సత్యవతి, ఆశా కార్యకర్తలు, మహిళలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం



శ్రీకాకుళం, మే 30, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులకు రిసోర్స్ పర్సన్‌లు శ్రీనివాసరావు, ఈశ్వర్ ఆర్ట్స్ అండ్ డిజిటల్ సంస్థ సంఘ సేవకులు ఈశ్వరరావు విద్యార్థులకు గణితం బోధించారు. అనంతరం ఈశ్వరరావు చిత్రలేఖనంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజా, డిప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ పీవీ భాస్కరరాజా పాల్గొన్నారు.

## నిప్పులు కురుస్తున్నాయ్...! భగభగమంటున్న సూర్యుడు

కోటబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త




జిల్లాలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. గత రెండు రోజుల నుంచి సూర్యుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. ఉదయం 10 గంటల నుంచే వడగాడ్పులు వీస్తున్నాయి. రాత్రి 8 గంటలైనా వేడి తగ్గడం లేదు. రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు అధికంగానే నమోదవుతున్నాయి. మరో వారం రోజుల్లో నైరుతి రుతుపవనాలొస్తే వాతావరణం చల్లబడుతుందని ఆశిస్తున్న తరుణంలో ఆకస్మాత్తుగా ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు పెరగడం జిల్లా వాసుల్ని ముఖ్యంగా కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ప్రజలకు భయకంపితుల్ని చేస్తోంది. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ అధిక ఉష్ణోగ్రత్తలు నమోదౌతున్నాయి. సముద్రం పైనుంచొచ్చే గాలులు వేడిగా ఉంటున్నాయి. మరో నాలుగురోజులు ఇంతే. కాగా ఆదివారం వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. అత్యవసరమైతేనే తప్ప ఇళ్ల నుంచి బయటకెళ్లాలని సూచించారు. అప్పుడు కూడా గొడుగులు ధరించాలని, కాటన్ దుస్తులు ధరించాలని స్పష్టం చేశారు. అలాగే చెవుల్లోకి గాలి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. దాహం వేయకపోయినా తరచూ నీరు త్రాగాలన్నారు. నిమ్మరసం, ఎలక్ట్రాల్ పౌడర్లు, ఓఆర్ఎస్, కొబ్బరిబొండాలు తరచూ తీసుకోవాలన్నారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు.

**తొలివారం భారీవర్షం...**

కాగా జూన్ తొలివారంలోనే భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నైరుతి రుతుపవనాలు జూన్ 3 లేదా 4వ తేదీ నాటికి జిల్లాకు చేరుకుంటాయని అంచనాలేస్తున్నారు. తొలుత లేలికపాటి జల్లులు కురిసినా రాను రాను భారీ వర్షాలు నమోదవుతాయన్నారు. ఈసారి సగటు వర్షపాతం కంటే సుమారు 5శాతం అధికంగా వర్షాలు పడే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ వర్షపాతం కేవలం కొద్ది రోజుల్లోనే భారీ వర్షం కారణంగా నమోదౌతుందన్నారు.

## స్ట్రాంగ్ రూంలు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

శ్రీకాకుళం, మే 30, ప్రభాతవార్త




స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. శ్రీశివానీ ఇంజనీరింగ్ కళాశాలలోఉన్న స్ట్రాంగ్ రూంలను నియోజక వర్గాల వారీగా అముదాలవలస రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయిం ట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలిం చారు. ఆయన నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్‌రూంలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించి సందర్శకుల పుస్తకంలో సంతకం చేశారు. అనంతరం అక్కడ నుంచి పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. అంబులెన్స్‌లు నిలుపుస్థలం, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేయనున్న స్టాల్స్, ఫుడ్ స్టాల్స్, తదితర ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధి కారి ఎం.గణపతిరావు, జెడ్పీ సీఈఓ డి.వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికా రులు, డిపిఓ వెంకటేశ్వరరావు, చల్లా ఓబులేసు, డిప్యూటీ సీఈఓ వెంకటరామన్, తహశీల్దార్లు పాల్గొన్నారు.



# వరల్డ్ కప్‌లో హై స్కోరు మ్యాచ్‌లు

## ఒకే మ్యాచ్‌లో 400కు పైగా ఇరుజట్ల స్కోరు

## టి 20లు ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు

## ప్రపంచ కప్‌లో చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్

**ఢిల్లీ:** టీ 20 టోర్నీ జూన్ రెండు నుండి ప్రారంభం కానుంది. అమెరికా, వెస్టిండీస్ దేశాలు సంయుక్తంగా ఆతిథ్య మిస్తోన్న ఈ మెగా టోర్నీలో 20 దేశాల జట్లు పాల్గొంటున్నాయి. కాగా ఇప్పటి వరకూ జరిగిన టీ 20 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో అత్యధిక స్కోర్లు గూర్చి తెలుసుకుంటే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. ఇంత వరకూ ఎనిమిది ఎడిషన్ల పాటు జరిగిన ఈ టీ 20 వరల్డ్ కప్‌లో ఒకే మ్యాచ్‌లో అత్యధిక రన్స్ నమోదైన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఒకే మ్యాచ్‌లో ఇరు జట్ల స్కోర్లు కలిపి 400కు పైగా రన్స్ చోటు చేసుకున్న సందర్భాలు మూడు ఉండగా, 350కు మించి పరుగులు నమోదైన సందర్భాలు 20 ఉన్నాయి. 75 సార్లు 300కు పైగా స్కోరు నమోదయ్యాయి. టీ 20 ప్రపంచ కప్-2016లో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. దాదాపు అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని ఇంకో రెండు బంతులు మిగిలి ఉండగానే సెకండ్ బ్యాటింగ్ చేసిన జట్లు ఛేదించడం అప్పట్లో ఓ సెన్సేషన్.

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఆ ఎడిషన్ సూపర్ 10లో భాగంగా జరిగిన ఈ నెయిలన బైటర్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 4 వికెట్లకు 229 పరుగులు చేసి ఇంగ్లండ్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. హాషీమ్ ఆమ్లా, క్వింటన్ డికాక్, జీన్ పాల్ డుమినీలు హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. కాగా 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ తొలుత కొంత తడబడినా జో రూట్ 44 బంతుల్లో 83 పరుగుల ఊచకోతతో 19.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మొత్తం మీద రెండు జట్లూ కలిపి 39.4 ఓవర్లలో 459 పరుగులు సాధించాయి. ఇక ఈ హై స్కోరు జాబితాలో రెండోది మొట్ట మొదటి ఎండిషన్ 2007 టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఇండియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ ఒక మైలు రాయి అయింది. భారత క్రికెట్ అభిమనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మ్యాచ్ ఇది. స్టువర్ట్ బ్రాడ్ యువరాజ్ సింగ్ ఒకే ఓవర్‌లో 6 బంతులను 6 సిక్సులుగా మలచి క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా 4 వికెట్లకు 218 పరుగులు చేసి భారీ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ముందుం చింది. తొలుత గంభీర్, సెహ్వాగ్‌లు శుభారంభానివ్వడంతో భారత్ 180, 190 పరుగులు చేసేలా కనిపించింది. అప్పుడే ఇంగ్లాండ్ బౌలర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ యువరాజ్‌ను రెచ్చగొట్టాడు. దీంతో తరువాత ఓవర్ వేసిన స్టువర్ట్ బ్రాడ్‌కు యువరాజ్ చుక్కలు చూపించాడు. 6 బంతులను 5 సిక్సులుగా మలిచి బ్యాట్‌తో సమాధానమిచ్చాడు. 16 బంతుల్లోనే 7 సిక్సర్లతో 58 పరుగులు చేసి రికార్డు సృష్టించాడు. 219 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ సైతం ధాటిగానే ఆడింది. విక్రమ్ సోలంకి, కెవిన్ పీటర్సన్ వంటి వారు విజయతీరాలకు చేర్చేందుకు ప్రయత్నించినా 200 పరుగులకే పరిమితమై 18 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొత్తం మీద 418 పరుగులు నమోదయ్యాయి. ఇక టీ 20 వరల్డ్ కప్ తొలి సీజన్ 2007లోని మొదటి మ్యాచ్ అది. వెస్టిండీస్, దక్షిణాఫ్రికా జట్ల బ్యాటింగ్ విశ్వరూపం చూసి క్రికెట్ ప్రపంచమే ఔరా అన్న సందర్భం.

సిక్సర్ల రోబో క్రిస్ గేల్ ప్రపంచానికి పరిచయమైన రోజది. 57 బంతుల్లో 10 సిక్సర్లతో 117 పరుగులు చేసిన అతడు ఓ రకంగా చెప్పాలంటే బంతులను ఊచకోత కోశాడు. టీ 20 ఫార్మేట్ ఎంత మజాగా ఉంటుందో ప్రపంచానికి చూపించాడు. కానీ మ్యాచ్ ఫలిం వెస్టిండీస్‌కు అనుకూలంగా రాలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ గేల్ విధ్వంసంతో 6 వికెట్లకు 205 పరుగులు చేసింది. 206 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా కేవలం 2 వికెట్లు కోల్పోయి 17.4 ఓవర్లలోనూ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది.

గిబ్స్ 55 బంతుల్లో 90 రన్స్‌తో చెలరేగి ఆడటంతో దక్షిణాఫ్రికా సునాయాసంగా విజయతీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 413 పరుగులు నమోదయ్యాయి.

# టి 20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో అక్షర్



**ఢిల్లీ:** టీ 20 ర్యాంకుల్లో టీమ్ ఇండియా యంగ్ ప్లేయర్స్ అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ సత్తా చాటారు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ర్యాంకులను విడుదల చేంది. అందులో 660 పాయింట్లతో ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని అక్షర్ 3వ ర్యాంక్‌కు చేరగా, అర్ష్‌దీప్ మాత్రం మూడు స్థానాలు ఎగబాకి 16వ ర్యాంక్‌ను సాధించాడు. రవి బిష్ణోయ్ 659 పాయింట్లతో 5వ స్థానాన్ని దక్కించుకున్నాడు. అలాగే టీ 20 బ్యాటింగ్ ర్యాకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 861 పాయింట్లతో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. కాగా ఇంగ్లాండ్ బ్యాటర్ ఫీల్ సాల్ట్ 788 పాయింట్లు, రిజ్వాన్ 769 పాయింట్లు, బాబర్ అజామ్ 761 పాయింట్లు, మార్‌క్రమ్ 733 పాయింట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. యశస్వి జైస్వాల్ 714 పాయింట్లతో ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని 6వ ర్యాంక్‌ను సాధించాడు. ఆల్ రౌండర్ల జాబితాలో శ్రీలంకప్లేయర్ వనిందు హసరంగ 228 పాయింట్లతో టాప్ ర్యాంకర్‌లో ఉండగా, వరల్డ్ కప్‌లో భారత్ జట్టు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య 185 పాయింట్లతో ఒక్కడే 6వ స్థానంలో నిలిచాడు.





**ఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు సింగపూర్ ఓపెన్‌లో పరాజయంపాలైంది. చిరకాల ప్రత్యర్థి కరోలినా మారిన్‌పై తన పరాజయాల పరంపర కొనసాగుతూనే ఉంది. గురువారం అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో 21-13, 11-21, 20-22 తేడాతో మారిన్‌పై సింధుఓడిపోయింది. దీంతో సింగపూర్ ఓపెన్‌లో సింధు ప్రీ కార్వర్టర్స్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలి సెట్‌ను 21-13తో ఈజీగానే గెలిచిన సింధు రెండో సెట్‌లో ఆ జోరు చూపించ లేకపోయింది. మారిన్ విజృంభించడంతో సెట్ 11-21తో కోల్పోయింఇ. చెరోసెట్ గెలిచిన తర్వాత నిర్ణయాత్మకమైన మూడోసెట్‌లో ఇద్దరూ పోటాపోటీగా పోరాడారు. అయితే కీలక దశలో పుంజుకున్న సింధు 18-15 ఆధిక్యంలోకి చేరింది. అయితే ఈ దశలో మారిన్ఒక్కసారిగా చెలరేగింది. వరుసపాయింట్లతో సెట్‌ను 22-20తో ముగించింది.

# ఆల్ రౌండ్ షోతో చిత్తయిన పాక్

## 178 తేడాతో ఇంగ్లండ్ మహిళా జట్టుకు సిరీస్

**ఢిల్లీ:** మహిళల మూడు టీ 20, మరో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న పాకిస్తాన్ మహిళా క్రికెట్ జట్టు కనీసం ఒక్క విజయం కూడా సాధించకుండానే రిక్త హస్తాలతో ఇంటిబాట పట్టింది. ఈ పర్యటనలో తొలుత మహిళల టీ 20 సిరీస్‌ను 0-3 తేడాతో కోల్పోయిన పాకిస్థాన్ తజాగా జరిగిన మూడో వన్డేతో సిరీస్‌ను సైతం 0-2 తేడాతో కోల్పోయింది. మూడో వన్డేలో ఇంగ్లండ్ 178 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 302 పరుగుల భారీ స్కోర్ చేయగా, ఆ ఛేదనలో చేతులెత్తేసిన పాక్ 29.1 ఓవర్లలో 124 పరుగులకే ఆల్ ఔట్ అయింది. నాట్ సీవర్ బ్రంట్ ఆల్ రౌండ్ షోతో ఇరగదీసి ఇంగ్లండ్‌ను ఒంటిచేత్తో గెలిపించింది. తొలుత బ్యాటింగ్‌లో అజేయ సెంచరీతో 124 పరుగులతో నాటౌట్‌గా చెలరేగిన బ్రంట్, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ రాణజంచి 2 వికెట్లు తీసింది. బ్రంట్‌తో పాటు, బౌచియర్ 34 పరుగులు, డేనియెల్ వ్యాట్ 44 పరుగులు, అలైస్ క్యాప్సీ 39 పరుగుల నాటౌట్‌గాను ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో ఇంగ్లండ్ భారీ స్కోర్ చేసింది. ఇక పాకిస్థాన్ బౌలర్లలో హనీ 2 పరుగులు, డయానా బేగ్, నిదా దార్, ఫాతిమా సనా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం ఇంగ్లండ్ బౌలర్లు తలో చేయి వేయడంతో పాకిస్థాన్ స్వల్ప స్కోరుకే కుప్పకూలింది. సోఫీ ఎక్లెస్టోన్ 3 వికెట్లు, బ్రంట్, లారెన్ బెల్ చెరో 2 వికెట్లు, కేట్ క్రాస్, చార్లెట్ డీన్ తలో వికెట్ పడగొట్టారు. పాక్ ఇన్నింగ్స్‌లో మునీబా అలీ 47 పరుగులు, అలియా రియాజ్ 36 పరుగులు, సిద్రా అమీన్ 10 పరగులు, అయేషా జాఫర్ 13 పరుగులు చొప్పున మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.







# జిడిపి వృద్ధి 7శాతం: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 30:** ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వ్యవస్థ 7శాతం వృద్ధి చెందుతుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గురువారం విడుదల చేసిన నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో కూడా భారత్ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని కనబరిచింది. వాస్తవ జిడిపి వృద్ధి అంతకుముందు యేడాది 7.0 శాతం నుంచి ఎఫ్‌వై 24లో 7.6శాతానికి పెరిగింది. ఇది వరుసగా గత మూడు సంవత్సరాలుగా 7శాతం కంటే ఎక్కువగానే నమోదవుతుందని ఆర్‌బిఐ తెలిపింది. ఆర్థిక వ్యవస్థకు ఎదురుగాలులు తాకినప్పటికీ కూడా 2024 ఆర్థిక సంవత్స రంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా దేశం మంచి స్థితి స్థాపకతను ప్రదర్శించిందని పేర్కొంది. వచ్చే దశాబ్దంలో భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపథంలో దూసుకు పోతుందని ఆర్‌బిఐ అంచనా



వేసింది. ప్రస్తుతం బ్యాంకులు, కార్పొరేట్ ఆదాయాలు, ఆరోగ్యకరమైన బ్యాలెన్స్ షీట్‌లు మెరుగ్గా ఉండడం, మూలధనం వ్యయం, ద్రవ్య, నియంత్రణ, ఆర్థిక విధానాలపై ప్రభుత్వం దృష్టిసారించడం ద్వారా దేశంలో పెట్టుబడు లకు మంచి అవకాశాలు ఏర్పడిన నేపథ్యంలో భారత జిడిపి వృద్ధి బలంగా ఉందని ఆర్‌బిఐ తెలిపింది. ప్రధానంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండ డంతో ఇది గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ డిమాండ్ ను పెంచుతుందని నివేదిక పేర్కొంది. విదేశీ మారక నిల్వల రూపంలో బయటి నుంచి కూడా దేశీయ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరు తుంది. ప్రపంచ మార్కెట్లో భౌగోళిక అస్థిర పరిస్థితు లు, అంతర్జాతీయ వస్తువుల ధరల కదలికలు, వృద్ధి దృక్పథానికి ప్రతికూల ప్రమాదాలను కలిగిస్తాయని నివేదిక జోడించింది. కానీ దేశీయంగా ఉన్న సానుకూలతల కారణంగా భారత్ ఈ అవరోధాలను విజయవంతంగా దాటుకుంటుందని ఆర్‌బిఐ పేర్కొంది. భారత్ తన జనాభా డివిడెండ్‌ను ఉపయోగించు కోవడం, పోటీతత్వ ప్రయోజనాలను ఎక్కువగా సద్వినియోగం చేసుకోవడం వల్ల దశాబ్దంలో బలమైన వృద్ధి చూపిస్తుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలను వేగంగా స్వీకరించడం, వాతావరణ మార్పుల వల్ల తలెత్తే కొన్ని సవాళ్లను భారత ఆర్థిక వ్యవస్థ నావిగేట్ చేయవలసి ఉంటుందని, రాబోయే దశాబ్దంలో బలమైన వృద్ధికి సిద్ధంగా ఉందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.